ఆదివారం
గత వారంరోజులపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

23-10-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 265 పేజీలు: 12 వెల: 6.50

భారీ వర్షాలకు కూలిన నిర్మాణంలోని భవనం 9లో
గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ 10



మంగళవారం రష్యాలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న పుతిన్

## శాంతిబాటలోనే ఉద్రిక్తతలకు పరిష్కారం

### రష్యాలో పుతిన్‌తో భేటీలో ప్రధాని మోడీ

**కజన్(రష్యా), అక్టోబరు 22:** ఉద్రిక్తతలు, వివాదాలను శాంతియుత మార్గాల్లోనే పరిష్కరించుకోవాలన్నది భారత్ అభిమతమని రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు స్పష్టంచేసినట్లు భారత ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. రష్యా ఉక్రెయిన్ అంశాన్నేపరోక్షంగా ఆయన ప్రస్తావించారు.బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు రష్యా వెళ్లిన ప్రధాని మోడీకి పుతిన్ సాదర స్వాగతం పలికారు. ఇరువురునేతలు పరస్పర ఆలింగనం చేసుకున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా,చైనా, దక్షిణాఫ్రికా దేశాలుఉన్నాయి. రష్యాలోని కజన్‌నగరంలో ఈసారి రష్యా అధ్యక్షతన బ్రిక్స్ సమావేశం జరుగుతోంది. బ్రిక్స్ కూటమిలో ఇపుడు అనేక ఇతరదేశాలు కూడా చేరేందుకు ఎంతో ఉత్సా >>2


# డ్రోన్ రాజధాని ఏపి


మంగళవారం జ్యోతి ప్రజ్వలనతో డ్రోన్ సమ్మిట్‌ను ప్రారంభిస్తున్న సిఎం చంద్రబాబు

- భవిష్యత్తులో గేమ్‌ఛేంజర్ కానున్న డ్రోన్ టెక్నాలజీ
- 15రోజుల్లో డ్రోన్ పాలసీ వెల్లడి
- రౌడీ షీటర్లపై నిఘాకు కూడా డ్రోన్‌లే
- జాతీయ స్థాయి డ్రోన్ సమ్మిట్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు


సమ్మిట్ ప్రారంభం సందర్భంగా సిఎం చంద్రబాబు ఆవిష్కరించిన డ్రోన్

**విజయవాడ,అక్టోబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ డ్రోన్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. డ్రోస్ టెక్నాలాజీ భవిష్యత్తులో గేమ్‌చెంజర్ కానున్నదన్నారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024 ప్రారంభమైంది.రెండు రోజుల పాటు జాతీయ స్థాయిలో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు,50 స్టాళ్ళలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలున్నాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది.ఈ సదస్సును సీఎం చంద్రబాబు నాయుడు ,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో భారతీయులు చాలా సమర్థులన్నారు,హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసానన్నారు. ఆ రోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్ళి 15 రోజుల పాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు.విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారన్నారు. డ్రోన్ సమ్మిట్‌లో యువత,విద్యార్థులు ఎక్కువ మందిని భాగస్వాములను చేయాలన్నారు.ఈ డ్రోన్ సమ్మిట్‌లో ప్రతి ప్రదర్శన స్టాల్‌ను విద్యార్థులు ఈ రెండు రోజుల్లో ఎక్కువగా చూడాలన్నారు. సదస్సులో జరిగే చర్చలు, కీలకోపన్యాసాల సారాంశాన్ని క్రోడీకరించి రాష్ట్రాన్ని డ్రోన్ రాజధానిగా తీర్చిదిద్దేందుకు కృషి జరగాలన్నారు. ఎన్ని శాఖల్లో డ్రోన్ల వినియోగానికి అవకాశం ఉందో అంచనా సిద్ధం చేయాలన్నారు. డ్రోన్ల వినియోగించే శాఖల అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలించాలన్నారు.కర్నూలు ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కుల డ్రోన్ హబ్ కోసం 360 ఎకరాలు కేటాయిస్తామన్నారు. రాష్ట్రంలో 35వేల మంది డ్రోన్ పైలట్లకు శిక్షణ ఇవ్వాలన్నది లక్ష్యమన్నారు, 15 రోజుల్లో డ్రోన్ పాలసీ తేవాలన్నారు. వ్యవసాయ రంగంలో డ్రోన్లతో భూసార పరీక్షలు,పంట దిగుబడి అంచనాలు,తెగులు సోకిన ప్రాంతాన్ని గుర్తించి అక్కడే పురుగు మందులు >>2


మంగళవారం డ్రోన్ షోలో లేజర్ షో దృశ్యం

## డ్రోన్ షోకు 5 గిన్నెస్ రికార్డులు

### విజయవాడలో ఆకాశంలో అద్భుతం, 5,500 డ్రోన్ల ప్రదర్శన

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ పున్నమి ఘాట్ వద్ద మంగళవారం రాత్రి ఆకాశంలో అత్యంత అద్భుతంగా డ్రోన్ షోను నిర్వహించారు.సీఎం చంద్రబాబు ఈ షోను ప్రారంభించారు.జాతీయ స్థాయిలో నిర్వహించిన అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా ఈ షో జరిగింది.ఈ ప్రదర్శన ఐదు గిన్నిస్ బుక్ రికార్డులతో చరిత్ర సృష్టించింది.దేశంలోనే తొలిసారిగ 5,500ల డ్రోన్లుతో భారీ ప్రదర్శన ఆకాశానికి అరకిలో మీటర్ల ఎత్తున అద్భుతమైన రీతిలో జరిగింది.ఈ ప్రదర్శనను తిలకించేందుకు విజయవాడ నగరవాసులు భారీగానే పున్నమి ఘాట్ తరలివచ్చారు.దీంతో నగరంలోని అన్ని ప్రాంతాల వారు చూసే విధంగా ఏర్పాట్లు చేసారు.మొత్తం అయిదు ప్రాంతాల్లో డిస్ప్లేలు ఏర్పాటు చేసారు. డ్రోన్ షోతో పాటు లేజర్ షోలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు.నత్యవిద్యార్థినీలు సంప్రదాయక నర్తనాలతో ఆలరించారు.డ్రోన్లుతో ఆకాశంలో ఆయా సంస్థల వారు రకరకాల కళాకృత్తులను ప్రదర్శించారు.క్షణాల్లో డ్రోనులు చిత్ర విచిత్ర దృశ్యాలను సృష్టించాయి,ఇండియన్ పోస్టల డ్రోనులు,జాతీయ స్థాయిలో వివిధ కట్టాడలకు సంబంధించిన అంశాలను డ్రోన్ షోల్లో చూపించారు.హ్యాకథాన్‌లో విజేతలకు >>2



## అమరావతి దాకా మెట్రో అనుసంధానం

### మంత్రి నారాయణ

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌తో ఏపీ మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ మంగళవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సం >>2

## రాష్ట్రంలో 72 రైల్వే స్టేషన్లకు కొత్తరూపు

రూ.433 కోట్లతో విశాఖ, 24 కోట్లతో గుండల స్టేషన్ల అభివృద్ధి

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో చేపట్టిన అన్ని రైల్వే ప్రాజెక్టులను నిర్దేశిత లక్ష్యంతో త్వరతగతిన పూర్తి చేయాలని ఏపీ చంద్రబాబు నాయుడు అన్నారు.రాష్ట్రంలో మొత్తం రూ.72వేల కోట్లతో రైల్వే ప్రాజెక్టులు చేపట్టేందుకు తాముసిద్ధంగా ఉన్నామని కేంద్ర రైల్వేమంత్రి తెలిపారన్నారు. దానికి అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టి వేగవంతంగా పనులు పూర్తి చేయాలన్నారు. రైల్వేలైన్లు పనులు, భూసేకరణ,ఆర్థిక అవసరాలు వంటి అంశాలపై రైల్వే అధికారులు,రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు.ప్రతిప్రాజెక్టు పురోగతిపై ప్రత్యేకంగా చర్చించారు. >>2



AUTHORISED DEALERS: CENTRAL ANDHRA: MITHRA AUTO: CALL: 8297174444. SANTOSH: CALL: 9209094999. VARUN: CALL: 9885260333. BHARGAVI: (NELLORE) CALL: 9676667885. JAYALAKSHMI: (GUNTUR) CALL: 7093522444, (ONGOLE) CALL: 9618599433. REDDY & REDDY MOTORS: (ELURU) CALL: 9133377574. VISHNU CARS PVT. LTD.: (NELLORE) CALL: 9121179380. NOVELTY REDDY & REDDY: (BHIMAWARAM) CALL: 9948814222. E-OUTLETS: VARUN: (GUDIWADA) CALL: 9885260333, (JAGGIAHPET) CALL: 9885260333, (NUZVID) CALL: 9885260333. MITHRA AUTO: (MACHILIPATNAM) CALL: 8886063493. JAYALAKSHMI: (CHIRALA) CALL: 9100980063, (TENALI) CALL: 9100790152, (NARASARAOPET) CALL: 9959963538. BHARGAVI: (KAVALI) CALL: 7658923339, (GUDUR) CALL: 7658923339. REDDY & REDDY: (JANGAREDDY GUDAM) CALL: 9912911455, (TANUKU) CALL: 9553514455. VISHNU CARS : (TADA) CALL: 9121295081.

Creative visualisation. Accessories and features shown may not be part of standard fitment and may vary according to variant. Images used are for illustration purposes only. Black glass on the vehicle is due to lighting effect. Colours shown may vary from actual body colours due to printing on paper. ^Fuel efficiency as certified by test agency Rule 115 of CMVR 1989.#The claim 'Best-in-Segment Mileage' is supported by JATO Dynamics certificate dated 30th April 2024 for Petrol & 27th August 2024 for CNG. **Offers may vary subject to the model and variant purchased. All offers are applicable till 31st October'24 or till stocks last.

23-10pg2exHMNWJQE.qxd:23-10pg2exHMNWJQE.qxd 01/01/01 9:38 AM Page 1





మంగళవారం డ్రోన్ సమ్మిట్ స్టాల్స్‌ను పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు,కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



మంగళవారం విజయవాడలో గిన్నిస్ బుక్ అవార్డులు స్వీకరిస్తున్న సీఎం చంద్రబాబు తదితరులు



మంగళవారం విజయవాడలోని పున్నమి ఘాట్ వద్ద లేజర్‌షోను తిలకిస్తున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తదితరులు

# డ్రోన్ రాజధాని ఏపి

>> పిచికారీ చేసే తక్కువ ఖర్చులో పనిచేసు కోవచ్చున్నారు.దోమల నివారణ, విద్యుత్తు లైన్లు,రహదారుల పర్యవేక్షణతో పాటు పలు రంగాల్లో డ్రోన్ల వినియోగానికి వెసులుబాటు ఉంటుందన్నారు.ఈ సమ్మిట్లో భాగంగా కృష్ణా తీరంలో మంగళవారం సాయంత్రం 5500లు డ్రోన్లతో ప్రదర్శన జరగనుంది,ఇది దేశంలోనే అతి పెద్ద డ్రోన్ల ప్రదర్శన కానుంది. డ్రోన్లను సుమారు అర కిలో మీటరు ఎత్తుకు గాల్లో ఎగిరి ఏడు ఆకృతులను ఆవిష్కరిస్తాయన్నారు.కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లను వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తామన్నారు. శాంతి భద్రతలు పరిరక్షణకు వినియోగిస్తా మన్నారు. పోలీసు శాఖలో విస్తృతంగా ఉపయో గించేందుకు కృషి చేస్తామన్నారు. డ్రోన్లపై రౌడీ షీటర్లు కదలికలపై నిఘా ఉంచి వారికి చెక్ పెడతామన్నారు.ఏపీలో ఐటీ, నాలెడ్జ్ ఎకానమీని ఏపీలో 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదారాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేసానన్నారు,ఎవ్వరైనా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారు. దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకుని వచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని ఆక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామ న్నారు. ఆ తరువాత, ఒక దాని తరవాత మరొకటి ముందుకు తీసుకుని వెళ్ళామన్నారు. షంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెబుతున్నా హైదారాబాద్ ఇండియాలోనే చాలా బెస్ట్ సిటీ అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు.ఇండియా బ్రాండ్‌ను ప్రమోట్ చేసారన్నారు.డిజిటల్ కరెన్సీ విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సీ వాడుతున్న దేశం ఇండియా అన్నారు. ఆ రోజుల్లోనే హైటెక్ సిటీని నిర్మించామన్నారు.ఇప్పుడు నిజమైన సంపద డేటా అని పునరుద్ఘాటించారు.భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకమన్నారు. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. విజయవాడలో వరదల్లో డ్రోన్ల వినియోగించి ఆహారం, మంచినీరు అం దించామన్నారు. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చన్నారు.భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు కొత్త ఆలోచన చేస్తుంటారు. యువతతో పోటీ పడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుం టారు. దేశాభివృద్ధికి ఎప్పుడు ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.ప్రపంచంలోనే అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్‌పోర్టుల నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కుపైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయాణికుల సంఖ్య పెరుగుతుం దన్నారు. ఈజ్ ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు,పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాల న్నారు. విజయవాడ వరదల్లో డ్రోన్ల వినియో గించి ఆహారం, మంచినీరు అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా కన్వెన్షన్ సెంటర్ వద్ద ఒక డ్రోన్‌ను సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మంత్రులు నవీన, బీసీ జనార్దనరెడ్డి,అచ్చెన్నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .డ్రోన్ సమ్మిట్‌లో భాగంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి రామ్మోహననాయుడు కలిసి చూసారు.ఏ డ్రోన్‌ను ఏ పని చేస్తుందో అడిగి తెలుసు కున్నారు.

# డ్రోన్ షోకు 5 గిన్నెస్ రికార్డులు

>> సీఎం చంద్రబాబు బహుమతులను అందజేసారు.లార్జెస్ట్ ప్లానెట్ ఫార్మేషన్, లార్జెస్ట్ ల్యాండ్ మార్క్ క్రియేషన్, లార్జెస్ట్ ప్లేన్ ఫార్మేషన్, డ్రోన్ల ద్వారా అతి పెద్ద జాతీయ జెండా ప్రదర్శన,ఏరియల్ లోగోతో మొత్తం ఐదు ప్రపంచ రికార్డులు ఈ డ్రోన్ షో సాధించింది.గిన్నిస్ బుక్ ప్రతినిధులు డ్రోన్‌షో రికార్డు ధృవీకరణ పత్రాలను సీఎం చంద్రబాబుకు అందించారు. .సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కింజరపు రామ్మోహన నాయుడుతో పాటు కింజరపు అచ్చెన్నాయుడు,బీసి జనార్దనరెడ్డి సవిత,అనిత.నారాలోకేష్, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు,యలమంచిలి సుజనా చౌదరి. గద్దె రామ్మోహనరావు తదితర రాష్ట్రమంత్రులు,శాసనసభ్యులు,పలు రంగాలకు చెందిన ప్రముఖులు హాజ రయ్యారు.ఎంతో ఆసక్తి డ్రోన్ షోను తిలకించారు.



మంగళవారం న్యూఢిల్లీలో అర్బన్‌లాండ్ రికార్డులపై అంతర్జాతీయ వర్క్‌షాప్‌కు హాజరైన కేంద్రమంత్రి పెమ్మసాని

# పలు డిస్టలరీల్లో సిఐడి తనిఖీలు

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలు చోట్ల డిస్టలరీల్లో సీఐడీ అధికారు మూకు మ్మడి తనిఖీలు చేపట్టారు. తిరుపతి జిల్లా రేణిగుంట మబడలం కరకంబాడీ సమీపంలో ఉన్న ఎస్వీఆర్ డిస్టిలరీస్‌పై దాడులు నిర్వహించారు.అనకాపల్లి జిల్లా కాశింకోట మండలంలోని విశాఖ,జీఎస్పీ డిస్టి లరీస్‌లో తనిఖీలు చేపట్టారు. ప్రకాశంజిల్లా సింగారయకొండమండలం పాత సింగరాయకొండ పరిధి లోని పెరల్ డిస్టిలరీని అధికారులు తనిఖీలు చేసారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి సెంటనీ బయోటెక్ కర్మాగారంలోని మద్యం బాటిలింగ్ యూనిట్‌లో సీఐడీ అధిరారులు సోదాలు నిర్వహించారు.నంద్యాల ఎస్పీవై అగ్రో ఇండస్ట్రీస్‌ను సీఐడీ అధికారులు పరిశీలించారు. సంస్థపై పలు ఆరోపణలు రావడంతో సీఐడీ అదనపు ఎస్పీ హుసేన్ పిరా ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సుమారు 30 మంది అధికారులు పాల్గొన్నారు.కడప శివారులోని ఈగల్ డిస్టిలరీ కేంద్రంలో సీఐడీ సోదాలు కొనసాగిస్తుంది.తిరుపతి నుంచి వచ్చిన సీఐడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు.ఏడాది నుంచి ఈ కేంద్రంలో ఎంత మొత్తంలో మద్యం తయారు చేసారనేదానిపై రికార్డులు పరిశీలిస్తున్నారు.చిత్తూరు జిల్లా కుప్పంలోని డిస్టిలరీ పరిశ్రమలో కుడా సీఐడీ సోదాలు కొనసాగుతున్నాయి.

## నలుగురు ఐఎఎస్‌లకు హైకోర్టు వారెంట్లు, కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వండి

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ నలుగురు ఐఏఎస్ అధికారులకు బెయిలబుల్ వారెంట్లును ఏపీ హైకోర్టు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను అమలు చేయకపోతే కోర్టుకు వచ్చి వివరణ ఇవ్వాలన్న ఆదేశాలు పాటించకపోవడంతో బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్టు పేర్కొంది. ఐఏఎస్ అధికారులు శశి భూషణ్, రావత్, కృతి శుక్లా, హిమాన్ష్ ఈ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఏపీ హైకోర్టు ఈ వారెంట్లు అమలుకు వీలుగా విచారణ నవంబరు 27వ తేదీకి వాయిదా వేసింది. ఒక ఆ నలుగురు ఐఏఎస్ అధికారులకు బెయిలబుల్ వారెంట్లు జారీ చేశారు. హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ వెంకటేశ్వర్లు నేరుగా హాజరై వివరణ ఇవ్వాలని ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది హైకోర్టు. జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస్.రావత్, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పై బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది.

# సర్టిఫికెట్ల కష్టాలకు చెక్, వాట్సప్ ద్వారానే పౌర సేవలు: మంత్రి లోకేశ్

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ అంశాన్ని ఎక్స్ వేదికగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పోస్టులో వివరించారు. ఢిల్లీలో వర్చువల్ స్సన్న నారా లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొ న్నారు. తాను యువగళం పాదయాత్రల్లో చేసిన హామీలు నెరవేర్చడంలో మెటాతో ఎం వోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణిం చారు. విద్యార్థులు, నిరుద్యోగులువివిధ సర్టి ఫికేట్లు కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశాను మొబైల్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా పారదర్శకంగా అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం అని మంత్రి లోకేశ్ తెలిపారు. ఇక మెటాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందిం చేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకో వడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలు మరిన్ని ఉత్తమ సేవలు అందించాలనే ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఢిల్లీలోని 1 జనపథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్ నటరాజ్, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్, ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు.

# అమరావతి దాకా మెట్రో అనుసంధానం

>> దర్భంగా విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలకంగా చర్చించారు. విశాఖ, విజయవాడ మెట్రోపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్ర మంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్టు టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభు త్వం మారడంతో మెట్రో పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరిం చింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్‌పీ రామకృష్ణారెడ్డిని కారి డార్ ఏలూరు రోడ్డులో మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘపై వంతెన ఎన్‌హెచ్ఏఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకో వాలని ప్రతిపాదించారు.



మంగళవారం మెటా- ఏపీప్రభుత్వం మధ్య ఒప్పందం కార్యక్రమంలో నారా లోకేష్

# శాంతిబాటలోనే ఉద్రిక్తతలకు పరిష్కారం

>> హంతో ఉన్నాయని ఈసందర్భంగా పరస్పర భేటీలో మోడీ అన్నారు.రష్యా ఉక్రెయిన్ సమస్య పరంగా పరస్పరం సంప్రదింపులు జరుపుకుంటూనే ఉన్నామని, భారత్ ఇప్పటికీ ఎప్పటికీ చర్చల ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అంతేకాకుండా సదస్సు అనంతరం కజన్ డిక్లరేషన్ కూడా ఉంటుందని బ్రిక్స్‌సభ్యులు లాంఛనంగా బ్రిక్స్ కూటమి భేటీలో తీసుకున్న నిర్ణ యాలపై డిక్లరేషన్ కూడా ఉంటుందన్నారు. ఈ ఏడాదిలోనే రష్యాలో ప్రధానిమోడీ రెండుప ర్యాయాలు పర్యటించారు. జులైలోనే 22వ భారత్ రష్యా వార్షిక సదస్సులో పాల్గొనేందుకు వెళ్లారు. అసమయంలోనే రష్యా అత్యున్నతపురస్కారం ఆర్డర్ ఆఫ్ సెయింట్ ఆండ్రూ అపోస్టిల్ పురస్కారం అందుకున్నారు. భారత్ రష్యాలమధ్య ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంటుందని అన్నారు. రష్యానుంచి చమురుకొనుగోలులో భారత్‌మొదటిస్థానంలో ఉంది. అమెరికా, ఇతర పాశ్చాత్య మిత్రులు ఉక్రెయిన్‌కు మద్దతిస్తున్న సంగతి తెలిసిందే. రష్యాను వాణిజ్యపరంగా కూడా ఏకాకినిచేసే లక్ష్యంతో ఉన్న కాలంలో భారత్ మంచిడీల్‌కుదిరిన ప్రతిచోటా చమురు కొంటుందని చెపుతూ రష్యానుంచే ఎక్కువ కొనుగోలుచేస్తోంది. బ్రిక్స్ సదస్సులో కూడా ఇదే అంశం ప్రస్తావనకు తీసుకువస్తారని అంచనా. ప్రపంచ అభివృద్ధి భద్రతకోసం బహుళపక్ష వాదాన్ని బలోపేతంచేయడం ఈ ఏడాది సదస్సు ప్రధాన నినాదంగా ఉంది. బ్రాత్రూమ్‌లో గాయపడి జారిపబడిన బ్రెజిల్ అధ్యఓఉడు లులా డి సిల్వా సదస్సుకు విడియో కాన్ఫరెన్స్‌ద్వారా హాజరవుతారు. బ్రిక్స్ కూటమిలో ఐదు దేశాల తర్వాత ఈజిప్టు, ఇథి యోపియా, ఇరాన్, సౌదీ అరేబియా,యుఎఇలకు సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరించిన తర్వాత రష్యాలోని కజన్ సదస్సు మొదటి సదస్సు అని చెప్పాలి. ప్రధాని మోడీ ఈసందర్భంగా పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు.

# రాష్ట్రంలో 72 రైల్వే స్టేషన్లకు కొత్తరూపు

>> గత ప్రభుత్వ విధానాల కారణంగా రైల్వే ప్రాజెక్టులు పూర్తిగా పడకేశాయన్నారు. తమ ప్రభుత్వం అన్ని ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా భూసేకరణ సమస్యలు తొలిగించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రాజెక్టుల సత్వర పూర్తికి భూసేకరణ సమస్యల పరిస్కారానికి రైల్వే, రెవెన్యూ,ఆర్అండ్‌బి అధికారులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. కోటిపల్లి - నర్సాపురం రైల్‌లైనుకు నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. నడికుడి- శ్రీకాళహస్తి మార్గం లో 11 ఎకరాలు భూసేకరణకు రూ.20కోట్లు ఇచ్చేందుకు సీఎం చంద్రబాబు అంగీకారం తెలిపారు. సత్తుపల్లి- కొవ్వూరు లైన్‌కు భూసేకరణ పూర్తి చేసి ప్రాజెక్ట్ సనులు చేపట్టాలన్నారు.కడస- బెంగుళూరు లైన్ అలైన్మెంట్లో మార్పులు జరిగాయన్నారు.రేణిగుంట- గూడూరు 83కిమీ,.3వ లైన్ పనులు రూ.884 కోట్లతో చేపట్టాలని సీఎంకు అధికారులు తెలిపారు.ఈ ప్రాజెక్టు నాలుగు నెలల్లో భూసేకరణ పూర్తి చేసి,మూడు ఏళ్ళలో ప్రాజెక్టు పూర్తి చేయాలన్నారు.గుంటూరు-గుంతకల్ డబ్లింగ్ పనుల కింద చేసట్టిన పనులు నాలుగేళ్ళలో పూర్తి చేయాలన్నారు.అమృత్ ప్రాజెక్ట్ కింద కుప్పం రైల్వే స్టేషన్‌కు రూ.6.98 కోట్లుతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.రూ.433 కోట్లుతో విశాఖపట్టణం స్టేషన్,రూ.24కోట్లుతో విజయవాడ గుణదల స్టేషన్ పనులు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. గుణదల స్టేషన్ పనులను మార్చి నాటికి పూర్తి చేయాలన్నారు. రూ.40కోట్లుతో జరుగుతున్న గుం టూరు స్టేషన్ అభివృద్ధి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. మొత్తం 72 స్టేషన్లల్లో రూ.3,170 కోట్లుతో జరుగుతున్న అబివృద్ధి సనులు రెండున్నరేళ్ళలో పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర మంత్రి బిసి జనార్దన్‌రెడ్డి,రైల్వే అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 23-09-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
సప్తమి రా.1.19
పునర్వసు పూర్తి
వర్జ్యం : సా.5.56-7.35
దు.11.36-12.23
శుభసమయం: ఉ.6.30-7.15
(2)సా.7.40-8.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** నూతన ప్రయత్నాలు సఫల మవుతాయి. పాతబాకీలు వసూలవుతాయి. వృత్తి, వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

**వృషభం :** కాంట్రాక్టులు లాభిస్తాయి. రాజకీయ, కళారంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మిథునం:** అకారణంగా వివాదాలు ఏర్పడినా జీవితభాగస్వామి సలహాతో పరిష్కరించుకొంటారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైనా అధిగమిస్తారు. కీలక నిర్ణయా లలో సొంతఆలోచనలు శ్రేయస్కరం.

**సింహం:** సోదరుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. కోపతాపాలకు దూరంగా ఉండండి. ప్రయాణాలుచేస్తారు.

**కన్య :** సంతానానికి నూతన విద్యా, ఉద్యోగ యత్నాలు లభిస్తాయి. బంధువుల నుండి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.

**తుల :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయట పడతారు. కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**వృశ్చికం:** ఇంతకాలం పడిన కష్టానికి ఫలితం దక్కుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

**ధనుస్సు:** తండ్రి నుండి ఆస్తి లాభాలు పొందుతారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. శుభవార్తలువింటారు.

**మకరం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. నూతన విద్యా, ఉద్యోగావకాశాలు పొందుతారు.

**కుంభం:** చిరకాల కోరిక నెరవేరే సమయం. ఉద్యోగాలలో విశేష ఆదరణ పొందుతారు. వస్తు, వస్త్రా కొనుగోలు.

**మీనం:** నూతన మిత్రులు పరిచయమై కొత్త వ్యాపారాలు ప్రారంభిస్తారు. సంఘంలో గౌరవమర్యాదలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 214547
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
10003 10312 12514 23149 29379
37488 41956 43380 53110 75956
4th Prize Rs.200/-
0781 1429 2188 3009 4297
5926 6736 7585 7720 9921
5th Prize Rs.100/-
1438 2448 2768 2888 4094
4735 7446 8474 8524 8664
6th Prize Rs.50/-
0031 2162 3815 5504 7271 9003
0072 2261 3918 5604 7278 9219
0316 2266 3936 5709 7321 9394
0559 2446 3973 5720 7543 9493
0571 2583 4055 5798 7661 9689
0629 2797 4138 5806 7704 9714
0716 2803 4187 5860 7753 9765
0880 2885 4306 5929 8232 9770
0975 2907 4465 5958 8236 9855
1341 3182 4814 6015 8254 9874
1526 3289 4878 6232 8318 9935
1549 3358 4900 6282 8433 9937
1570 3519 5098 6501 8444 9982
1882 3521 5161 6553 8849 9987
2041 3706 5187 6763 8883 9999
2053 3802 5297 6913 8951
2095 3813 5431 7043 8962

SINGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 648442
2nd Prize Rs.7000/- 35976
3rd Prize Rs.3500/-
18898 25803 41569 73205 83122
84168 85832 89170 94404 97712
4th Prize Rs.200/-
0635 0736 0939 3737 4437
4692 4855 6540 6626 9701
5th Prize Rs.100/-
0584 2172 5826 6758 6884
7894 9089 9378 9567 9941
6th Prize Rs.50/-
0096 1152 3099 4789 6355 7879
0192 1395 3310 4842 6444 8293
0208 1614 3312 5026 6479 8372
0227 1704 3350 5118 6489 8382
0253 1783 3591 5174 6620 8389
0334 1785 3690 5178 6691 8747
0354 2033 3791 5249 6743 8839
0379 2071 3828 5265 6752 9149
0512 2230 3908 5321 6898 9178
0739 2272 3911 5376 7061 9220
0772 2278 3971 5398 7319 9295
0791 2311 4098 5425 7504 9666
0815 2586 4367 5450 7602 9723
0980 2739 4428 5582 7615 9847
1053 2757 4435 5627 7645 9918
1056 2854 4639 5793 7675
1057 2950 4752 5804 7687

KUIL SERIES Dr No:17
1st Prize Rs.100000/- 369751
2nd Prize Rs.7000/- 80587
3rd Prize Rs.3500/-
34392 36350 37304 43632 46993
51515 59922 60289 73327 97346
4th Prize Rs.200/-
1924 2069 2417 2492 2678
3523 3838 5799 8536 9957
5th Prize Rs.100/-
1912 1936 2063 2186 4978
5480 5803 6781 9717 9998
6th Prize Rs.50/-
0074 1485 3288 5098 6953 8618
0077 1965 3304 5306 7000 8767
0148 1968 3329 5312 7156 8930
0228 2111 3346 5366 7255 8974
0315 2179 3378 5422 7300 9107
0356 2191 3483 5451 7354 9192
0408 2233 3515 5642 7692 9328
0428 2713 3529 5959 7770 9345
0506 2716 3723 5961 7846 9398
0759 2723 3901 6042 7865 9439
0838 2791 3946 6431 7917 9497
0914 2798 4079 6444 8007 9596
1203 2803 4155 6458 8041 9638
1220 2915 4222 6613 8114 9792
1293 3181 4465 6642 8214 9811
1421 3191 4534 6887 8419
1443 3212 5039 6931 8462

ROSA SERIES Dr No:17
1st Prize Rs.100000/- 796874
2nd Prize Rs.7000/- 60047
3rd Prize Rs.3500/-
05693 17231 18064 26678 29719
32567 36266 75942 82098 85207
4th Prize Rs.200/-
1457 2145 3736 4097 5519
6675 6980 8189 8375 9653
5th Prize Rs.100/-
0830 1326 2626 2755 2975
4383 7477 8179 8315 8966
6th Prize Rs.50/-
0138 2348 3835 5413 7036 8647
0246 2704 3908 5426 7143 8748
0479 2802 3949 5430 7153 8755
0523 2814 4040 5645 7196 8770
0525 2859 4239 5736 7404 8774
0569 3220 4316 5778 7416 8842
0602 3266 4318 6309 7558 8977
0730 3282 4322 6402 7592 9066
0924 3414 4422 6406 7594 9277
0949 3514 4432 6573 7657 9355
1076 3545 4439 6606 7690 9379
1092 3564 4575 6643 7979 9535
1100 3622 4775 6740 8053 9604
1761 3633 4828 6762 8150 9887
1905 3740 5045 6777 8192 9923
2086 3806 5095 6840 8345
2183 3813 5333 6958 8492

DEAR SERIES Dr No:17
1st Prize Rs.100000/- 997632
2nd Prize Rs.7000/- 35271
3rd Prize Rs.3500/-
16251 17088 34472 45493 60332
62310 66261 70697 85985 99567
4th Prize Rs.200/-
0520 0770 1371 1835 2021
2763 2883 3572 4443 8120
5th Prize Rs.100/-
1163 2792 3441 4034 4043
5344 6655 6953 7243 7351
6th Prize Rs.50/-
0003 1718 3450 5239 6876 8622
0225 1919 3517 5275 6943 8739
0334 1997 3544 5338 7031 8850
0366 2105 3661 5421 7039 8909
0397 2106 3846 5549 7044 8926
0434 2167 3948 5644 7049 9064
0479 2256 4094 5738 7136 9210
0548 2266 4232 5764 7220 9470
0566 2557 4347 5774 7224 9551
0602 2663 4600 5977 7678 9572
0636 2712 4665 5979 7918 9669
0808 2821 4786 6029 7947 9734
1285 2980 4806 6191 8054 9889
1351 3101 4971 6371 8187 9917
1498 3263 4997 6527 8367 9945
1507 3269 5127 6551 8589
1550 3342 5170 6780 8597

THANGAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 889711
2nd Prize Rs.7000/- 24178
3rd Prize Rs.3500/-
02007 23419 26076 35399 38326
39070 42802 71152 79863 89877
4th Prize Rs.200/-
0838 1748 2713 2931 3087
4939 5531 5539 5621 9007
5th Prize Rs.100/-
1345 1632 2229 2369 3414
5129 5487 6803 7843 7886
6th Prize Rs.50/-
0300 1588 2941 5306 7241 8677
0374 1631 3277 5316 7264 8730
0487 1651 3301 5450 7288 9080
0516 1723 3381 5578 7401 9155
0704 1745 3398 5700 7477 9175
0714 1779 3560 5804 7484 9250
0737 1802 3564 6031 7573 9438
0805 1946 3616 6052 7724 9453
0841 1976 3708 6063 8140 9464
0899 2248 3736 6085 8174 9489
0931 2258 3773 6125 8309 9502
1123 2297 3843 6157 8411 9508
1262 2330 3970 6547 8425 9702
1332 2338 4382 6656 8498 9732
1352 2507 4975 6948 8524 9914
1424 2691 4999 7001 8568
1573 2697 5197 7208 8594

THE GOVERNMENT OF BODOLAND
Results of 22/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:17
1st Prize Rs.100000/- 834346
2nd Prize Rs.7000/- 49582
3rd Prize Rs.3500/-
01387 23241 27181 31306 44271
49881 77958 89501 93053 94083
4th Prize Rs.200/-
0207 1449 2791 3346 5518
5904 6965 7174 8797 9136
5th Prize Rs.100/-
0102 0351 0688 1120 2976
3661 4835 5437 7788 8697
6th Prize Rs.50/-
0281 2256 3746 5344 7052 8331
0342 2338 3812 5496 7076 8377
0672 2366 3818 5500 7138 8632
0822 2415 4088 5816 7146 8648
0876 2481 4196 5969 7153 8667
0927 2586 4203 6041 7286 8684
1119 2683 4211 6061 7362 9146
1203 2685 4225 6318 7368 9332
1264 2709 4425 6361 7465 9372
1354 2762 4741 6418 7824 9533
1356 2824 4850 6688 7936 9535
1413 3154 4944 6706 7977 9663
1483 3423 4946 6732 8054 9715
1529 3424 5079 6759 8073 9811
1530 3473 5162 6777 8144 9814
1845 3581 5209 6790 8281
1936 3656 5331 6963 8317

NALLANERAM SERIES Dr No:17
1st Prize Rs.100000/- 226184
2nd Prize Rs.7000/- 47144
3rd Prize Rs.3500/-
05630 12696 16698 20957 44293
56351 56436 62049 91152 95061
4th Prize Rs.200/-
1995 2042 2521 2904 3015
4285 8217 8479 8824 9592
5th Prize Rs.100/-
2731 3873 4041 4319 4531
5118 6811 6940 7381 8712
6th Prize Rs.50/-
0228 2309 3903 5262 6617 8657
0342 2321 3921 5346 6654 8697
0420 2390 4025 5397 6657 8698
0499 2435 4049 5423 6923 8742
0520 2458 4073 5460 7050 8850
0551 2494 4181 5486 7210 9053
0628 2896 4353 5521 7261 9163
0756 2997 4419 5529 7452 9248
0881 3027 4635 5606 7869 9278
0972 3270 4639 5743 7943 9375
1080 3325 4656 5809 8049 9581
1149 3448 4706 5847 8193 9754
1230 3491 4708 5985 8303 9830
1345 3492 4745 6318 8436 9926
1729 3505 4859 6467 8487 9991
1905 3706 4908 6541 8551
2198 3886 5192 6562 8643

KUMARAN SERIES Dr No:17
1st Prize Rs.100000/- 462747
2nd Prize Rs.7000/- 24865
3rd Prize Rs.3500/-
00519 07031 08358 21159 25871
28947 37037 80900 91834 97098
4th Prize Rs.200/-
0021 1026 1385 3977 4415
5664 8171 8546 8694 9669
5th Prize Rs.100/-
0816 1474 1889 2963 4050
4231 4830 5153 7089 8094
6th Prize Rs.50/-
0016 1328 3562 5271 6705 8441
0105 1418 3749 5372 6737 8627
0268 1508 3827 5394 6756 8711
0272 1555 3880 5444 6788 8740
0387 1610 3925 5485 6831 8893
0431 1922 3990 5643 6852 8894
0615 1972 4105 5667 6885 8994
0778 2013 4189 5786 6920 9001
0853 2147 4286 5806 7002 9033
0907 2423 4328 5861 7117 9065
0966 2495 4362 5877 7148 9117
0996 2728 4465 5989 7184 9242
1020 2839 4466 6072 7457 9741
1021 2924 4757 6326 7611 9810
1132 3191 4987 6378 7664 9980
1172 3379 5171 6587 8115
1193 3503 5231 6684 8363

VISHNU SERIES Dr No:17
1st Prize Rs.100000/- 745691
2nd Prize Rs.7000/- 35168
3rd Prize Rs.3500/-
00903 08956 32734 33660 37338
39704 47801 80671 86162 94832
4th Prize Rs.200/-
0256 1992 3217 4260 4894
5561 6679 8032 8687 9168
5th Prize Rs.100/-
0521 0596 1179 1562 3371
6300 7094 7478 9213 9912
6th Prize Rs.50/-
0225 1404 3070 5117 6275 8373
0247 1608 3174 5151 6303 8446
0250 1623 3202 5260 6639 8587
0314 1783 3218 5337 6884 8851
0350 2124 3332 5524 7005 8931
0411 2285 3483 5525 7022 8942
0563 2338 3545 5604 7058 9097
0662 2345 3619 5621 7154 9140
0896 2456 3951 5629 7374 9167
1033 2465 4144 5711 7394 9258
1043 2539 4207 5743 7398 9284
1092 2675 4363 5872 7507 9389
1142 2765 4423 5980 7646 9479
1154 2830 4543 6064 7792 9521
1218 2881 4582 6093 7884 9814
1228 3020 4741 6121 7996
1285 3064 5004 6258 8187

SWARNALAXMI SERIES Dr No:17
1st Prize Rs.100000/- 948899
2nd Prize Rs.7000/- 72718
3rd Prize Rs.3500/-
15646 26438 37418 48546 59586
59814 61437 72196 83655 94910
4th Prize Rs.200/-
0654 3033 3180 4299 5564
5606 5772 7556 8259 8423
5th Prize Rs.100/-
0023 0395 0850 1482 2952
5283 6207 8695 9855 9870
6th Prize Rs.50/-
0144 1589 3591 4681 6573 8839
0146 1634 3750 4882 6598 8966
0251 1775 3777 4902 6927 9029
0285 1883 3839 4917 6985 9075
0530 2159 3936 5011 7235 9124
0553 2182 4081 5098 7296 9189
0633 2241 4221 5201 7323 9372
0638 2423 4230 5224 7358 9468
0664 2436 4258 5309 7460 9502
0698 2593 4328 5311 7500 9508
0869 2830 4395 5383 7763 9643
0918 2868 4426 5859 8292 9685
1107 2896 4444 5952 8311 9776
1142 3087 4486 6328 8390 9891
1336 3194 4562 6350 8575 9941
1466 3369 4574 6405 8694
1519 3419 4635 6559 8792

LION SERIES Dr No:17
1st Prize Rs.100000/- 469772
2nd Prize Rs.7000/- 93405
3rd Prize Rs.3500/-
14101 14673 25142 25931 36639
47608 58987 69318 71494 82638
4th Prize Rs.200/-
0721 1148 4181 5383 5599
6278 7453 7662 8433 8774
5th Prize Rs.100/-
0806 1110 1705 1722 2672
4477 4686 6001 8980 9371
6th Prize Rs.50/-
0074 1830 4060 5226 7287 8222
0116 1841 4071 5294 7293 8237
0290 1907 4161 5486 7449 8238
0353 1957 4230 5633 7528 8489
0506 1973 4233 5946 7572 8707
0714 2007 4239 5978 7592 9370
0990 2151 4367 6218 7594 9557
1026 2435 4490 6298 7604 9608
1101 2533 4663 6299 7744 9624
1316 2580 4698 6380 7746 9687
1400 2635 4790 6550 7783 9821
1529 2689 4861 6604 7872 9834
1613 2909 4899 6683 8014 9862
1759 2911 5021 6856 8087 9921
1779 3236 5067 6914 8113 9969
1800 3796 5179 7003 8140
1827 3972 5197 7025 8168

23-10Pg3fBGOL.qxd:23-10Pg3fBGOL.qxd 01/01/01 9:47 AM Page 1





పోలీసుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా నివాళులర్పిస్తున్న ఆర్‌పిఎఫ్ డిఎస్‌సి మురళీకృష్ణ

# పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివి

## రైల్వేలో ఘనంగా పోలీసు సంస్మరణ దినోత్సవం

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** విధినిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ సెక్యూరిటీ కమీషనర్ మురళీ కృష్ణ అన్నారు. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ సమీపంలోని ఆర్‌పిఎఫ్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో డిఎస్‌సి మురళీకృష్ణ,డీజిల్ షెడ్ సీనియర్ డిఎంఇ మంగాచార్యులుతో ఆర్‌పిఎఫ్ దళం స్మృతి పెరేడ్ నిర్వహించి పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా పోలీసు అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌సి మురళీకృష్ణ మాట్లాడుతూ భారత్-చైనా సరిహద్దులో 1959అక్టోబరు 21న అక్సాయిచిన్ ప్రాంతంలో పదహారు వేల అడుగుల ఎత్తులో రక్తం గడ్డ కట్టే మంచు పర్వతాల మధ్య ఉండే లడక్ జిల్లాలోని లేహ్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న భారత జవాన్‌లపై చైనా సైనికులు దాడి చేయడంతో మన దేశానికి చెందిన 11మంది జవాన్లు మృతి చెందారన్నారు. నాటి నుంచి వారి పోలీసుల ప్రాణ త్యాగాలకు గుర్తుగా ప్రతి ఏటా అక్టోబరు 21న పోలీసుల సంస్మరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. రైల్వే ప్రయాణికుల ఆస్తుల సంరక్షణే ధ్యేయంగా పనిచేస్తూ సమాజాభివృద్ధికి, శాంతిభద్రతల పరిరక్షణకు ఆర్‌పిఎఫ్ దళం కీలకపాత్ర పోషిస్తుందన్నారు. గత ఏడాది సెప్టెంబరు 1 నుంచి ఈ ఏడాది ఆగస్టు 31 మధ్య 14మంది ఆర్‌పిఎఫ్ దళం సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణత్యాగం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు, రేణిగుంట సహాయ కమీషనర్లు,ఆర్‌పిఎఫ్ దళం,డీజిల్ షెడ్ కార్మికులు,కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

# వంగవీటి రాధాను పరామర్శించిన మంత్రి నారా లోకేష్



**మంగళగిరి,అక్టోబర్ 22,ప్రభాతవార్త :** ఇటీవల అస్వస్థతకు గురై కోలుకుంటున్న మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణను విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు.ఢిల్లీ పర్యటన ముగించుకొని విజయవాడ చేరుకున్న మంత్రి ...అనంతరం తాడేపల్లి ప్రాతూరులోని వంగ వీటి రాధా ఇంటికి స్వయంగా వెళ్ళి ఆయన్ను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిని అడిగా తెలుసుకున్నారు.వంగవీటి రాధాకృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



# లగేజీ కార్మికులను కార్పొరేషన్‌లో కలపండి

### - టిటిడి ఇఒ శ్యామలరావుకు నవీన్ వినతి

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కాలినడకన తిరుమలకు అలిపిరి, శ్రీవారి మెట్టు మార్గంలో వచ్చే యాత్రికుల లగేజీబ్యాగులను సురక్షితంగా తరలించడంలో, తిరుమలలో బ్యాగులను తిరిగి అప్పగించడంలో ప్రధానంగా సేవలందిస్తున్న లగేజీ కార్మికులను కార్పొరేషన్‌లో చేర్చాలని బిజెపి నేత నవీన్ కుమార్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన టిటిడి ఇఒ శ్యామలరావును కలిసి వినతిపత్రం సమర్పించారు. కాలినడకన నడిచొచ్చే భక్తుల లగేజీలను భద్రంగా చేర్చడంలో 350మంది కార్మికులు గత 15సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. 10వేల రూపాయలు జీతంతో కాలం వెల్లబుస్తున్నారని, వీరిని లక్ష్మీశ్రీనివాసమేన్‌పవర్‌కార్పొరేషన్‌లో విలీనం చేయాలని కోరారు.

# మూడేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తికి కృషి



మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

### అర్హత కలిగిన ప్రతి కౌలు రైతుకీ సాగు రుణాలు అందించాలి
### నేర రహిత జిల్లాగా ఏలూరును రూపొందించండి
### అధికారులకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్

**ఏలూరు, అక్టోబర్ 22,ప్రభాతవార్త:** జిల్లాలో అర్హులైన ప్రతి కౌలు రైతుకి రుణ అర్హత కార్డులు అందించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపు హాలులో మంగళవారం జిల్లాలో అమలు జరుగుతున్న పలు అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలు తీరును రాష్ట్ర గృహ నిర్మాణశాఖ సమాచార పౌర కుటుంబాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎస్పీకె.ప్రతాప్ శివ కిషోర్ , జెసి.దాత్రి రెడ్డి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో 18,300 మంది కౌలు రైతులకు ఋణ అర్హత కార్డులు అందించామని తెలియజేయగా ఈ విషయంపై మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందిస్తూ రాష్ట్రంలో 90శాతానికి పైగా కౌలు రైతులే సాగుచేస్తున్నారని ఆరుగాళం శ్రమించి ఆహార ధాన్యాలు పండిస్తున్నారన్నారు. సాగు చేసేందుకు బ్యాంకుల నుండి ఋణాలు రాక ప్రైవేటు వడ్డీ వ్యాపారలను ఆశ్రయిస్తున్నారని ప్రకృతి వైపరిత్యాల సమయంలో పంటను పూర్తిగా కోల్పోయి భీమా సొమ్ము అందక ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు.రాష్ట్రంలో ఇటువంటి పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతు చట్టంలో మార్పు తీసుకుని వస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేశానికే ధాన్యగారమని రాష్ట్రంలో రైతులకు ఎటువంటి కష్టం రాకుండగా చూడవల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.రానున్న ఖరీఫ్ నుండి భూ యాజమాన్య హక్కులకు భంగం కలగకుండా కౌలురైతుల సంక్షేమానికి కొత్త చట్టాన్ని తీసుకువస్తున్నా మన్నారు. కొంతమది కౌలు రైతులకే ఋణ అర్హత కార్డులు అందించాలని లక్ష్యాన్ని నిర్ధేశించుకోకుండా అర్హులైన ఎంతమంది కౌలు రైతులు ఉంటే అందరికీ ఋణ అర్హత కార్డులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో నిజంగా సాగుచేసే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి బ్యాంకుల నుండి ఋణాలు అందించడం పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం ప్రకృతి వైపరిత్యాల సమయంలో పంట నష్టాలకు భీమ పరిహారం అందిస్తామన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలలో యాంత్రీకరణ విధానాన్ని ప్రోత్సహించడం ద్వారా సాగులో ఖర్చు తగ్గించడంతోపాటు సమయం ఆధా అధిక దిగుబడి సాధించవచ్చని రైతులను ఈ దిశగా ప్రోత్సహించాలన్నారు. జిల్లాలో ఫామాయిల్, కోకో పంటలకు అనువైన వాతావరణం పరిస్థితులు ఉన్నాయని వీటి సాగుకు రైతులకు మరింత ప్రోత్సహించాలన్నారు. తెలుగు ప్రజల చిరకాల కోరిక, కలఐన పోలవరం ప్రాజెక్టను రాష్ట్ర ముఖ్యమంత్రి చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి అందించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.జిల్లాలో ఎన్నో అపార వనరులు ఉన్నాయని వాటిని ఉపయోగించి జిల్లాని పారిశ్రామికంగా కూడా అగ్రస్థానంలో నిలపాడంతోపటు జిల్లాను అన్ని రంగాలలో అభివృద్దిలో ముందుస్థాయిలో నిలిపేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషిచేయాలన్నారు.నూతన పారిశ్రామిక విధానం ద్వారా ఈ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు మెరుగైన పెట్టుబడులు తీసుకురావడంతో యువతను ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఏలూరు నగరానికి సంబంధించి ప్రభుత్వం ప్రధాన ఆసుపత్రి పారిశుధ్యం , త్రాగునీరు అవసరాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని మంత్రి అధికారులకు సూచించారు.

జిల్లా అభివృద్ది దిశగా ప్రతి నియోజకవర్గంలో రానున్న ఐదేళ్లలో ఏటా చేపట్టవల్సిన అభివృద్ది కార్యాక్రమాలపై ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రజాపంపిణి వ్యవస్థను మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ఉచిత ఇసుక ప్రభుత్వ విధానమని సొంత అవసరాలకు ఉచితంగా నూరు శాతం సరఫరా కావాలని ఉచిత ఇసుకను వ్యాపారం చేసేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# తిరుమల సమాచారం

## సేవాభావంతో భక్తులకు మెరుగైన సేవలు

### - టిటిడి ఇఒను అభినందించిన కంచి పీఠాధిపతి



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** కంచికామకోటిమఠం పీఠాధిపతి విజయేంద్రసరస్వతిస్వామిని మంగళవారం సాయంత్రం టిటిడి ఇఒ జె.శ్యామలరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతి లోని వినాయకనగర్‌క్వార్టర్స్ లో ఉన్న కంచిమఠంలో స్వామి వేంచేయడంతో ఇఒ కలిసి పండ్లు, పుష్పాలు సమర్పించుకున్నారు. టిటిడిలో లడ్డూల నాణ్యత, నాణ్యతతో నెయ్యిని సరఫరా చేసుకోవడం, భక్తులకు సౌకర్యాలు కల్పించడం వంటివాటిని విజయేంద్రసరస్వతి స్వామి తెలుసుకుని ఇఒను అభినందించారు.

## తిరుమలలో ఓ మోస్తరు వర్షం



**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్త ప్రతినిధి:** బంగాళా ఖాతంలో అల్ప పీడనం ప్రభావంతో మంగళవారం సాయంత్రం తిరుమలలోమోస్తరగా వర్షం కురిసింది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటి గాలులు వీయడంతో సోమవారం తెల్లవారుజాము వర్షంకురిసింది. మంగళవారం సాయంత్రం చిరు జల్లులతో మొదలైన వర్షం ఓమోస్తరుగా కురిసింది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షం నీటికి ఆలయం పరిసరాలు,ఘాట్‌రోడ్లు జలమయంగా మారాయి. వర్షం కురుస్తుండటంతో బలమైన చలిగాలులు వీస్తున్నాయి. కొండను పూర్తిగా పొగమంచు కప్పేసింది. మంచుతో తిరుమలను, ఘాట్‌రోడ్లను కప్పేయడంతో వాహనాలు,భక్తులు దగ్గరగా వస్తేగానీ కనిపించేపరిస్థితి లేదు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అవార్డు అందుకుంటున్న తిరుపతి ఐఐటి ప్రతినిధి బృందం

# డ్రోన్ టెక్నాలజీ నాలెడ్జ్ పార్టనర్‌గా తిరుపతి ఐఐటి

### - రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండల కేంద్రంలో నిర్వహిస్తున్న తిరుపతి ఐఐటి సేవలను అందించుటకు ఆ సంస్థ ప్రతినిధులుసుముఖత చూపగా సద్వినియోగం చేసుకోనుటకు ప్రభుత్వం ముందుకు వచ్చి స్వాగతించింది. ఆమోదించింది ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డ్రోన్ టెక్నాలజీ నాలెడ్జ్ కార్యక్రమాల్లో పార్టనర్‌గా తిరుపతి ఐఐటిని తీసుకొనుటకు ఒప్పందం కుదిరినట్లు డైరెక్టర్ ప్రొఫెసర్ సత్యనారాయణ వివరించారు. ఇది శుభ సూచకమని తిరుపతి ఐఐటి సేవా రంగంలో గుర్తింపుకు నిదర్శనం అని వివరించారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తిరుపతి దాని టెక్నాలజీ ఇన్నోవేషన్ హాబ్ మరియు ఎపి డ్రోన్ కార్పొరేషన్ ప్రభుత్వంతో వ్యూహాత్మక భాగస్వామ్యంలోకి ప్రవేశించిందని సత్యనారాయణ వివరించారు.

# ఉద్యోగుల నగదు రహిత వైద్యానికి సీలింగ్ పెంపు ఏదీ?

### - ప్రముఖ ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లో చేర్చేదెప్పుడు..

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** దాదాపు 7వేల మంది వరకు శాశ్వత ఉద్యోగులు వివిధ విభాగాల్లో, వివిధ హోదాల్లో సేవలందిస్తున్నారు. రోజువారీగా 1.30లక్షల మంది వరకు వస్తున్న భక్తులకు సకల సౌకర్యాలు కల్పించి, సంతృప్తికర సేవలందిస్తున్న ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లో ఉద్యోగులు ఏదేని అనారోగ్యంబారిన పడితే నగదు రహిత వైద్యసేవలందడం గగనంగా మారిందని ఉద్యోగ సంఘాలనేతలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే వయసుమీరిన ఉద్యోగులు ,పలురకాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్ళు చిన్నచిన్న జబ్బులు బారిన పడితే వారికి తిరుపతిలోని కేంద్రీయ ఆస్పత్రి, స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో వైద్యం అందుతుంది. ఆపై ఏదేని తీవ్రమైన వ్యాధుల బారినపడితే ఈ ఆస్పత్రుల్లో మెరుగైన నాణ్యమైన వైద్యం అందకపోగా తెలుగు రాష్ట్రాల్లోని కార్పొరేటర్ ఆస్పత్రులు, తమిళ నాడు, కర్నాటక రాష్ట్రాల్లోని కార్పొరేట్ ప్రముఖ ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకోవాలంటే ఉద్యోగులు సొంత డబ్బులు వెచ్చించుకోవాల్సిన పరిస్థితి వస్తోందని చెబుతున్నారు. పైగా ప్రస్తుతం టిటిడిలో నగదు రహిత వైద్యసేవలకోసం 3లక్షల రూపాయలు మాత్రమే పరిమితం ఉన్న సీలింగ్‌ను 5లక్షల రూపాయల వరకు పెంచాలని ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ విజ్ఞప్తి చేస్తోంది. ఇహెచ్‌ఎఫ్‌లో ఉన్న ఆస్పత్రుల సంఖ్యను పెంచాలని, నగదు రహిత వైద్యసేవలకు తిరుపతిలోని అమర ఆస్పత్రి, అంకుర, డిబిఆర్, మదర్ ఆస్పత్రి, సంకల్ప, రష్, కెఆర్ ,రమాదేవి తదితక ఆస్పత్రులను ఇహెచ్‌ఎఫ్‌లోకి అందుబాటులోకి తీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. అంతేగాక స్విమ్స్,బర్డ్ ఆస్పత్రుల్లో నగదు రహిత వైద్యసేవలనుండి మినహాయించి గతంలోలాగా ఉచిత వైద్యసేవలందించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. టిటిడి ఇఒ శ్యామలరావు ,అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ చౌదరి ఉద్యోగుల సంక్షేమంపై దృష్టిపెట్టాలని ఇటీవల ఉద్యోగుల సంఘాలనాయకులు కలిసి విజ్ఞప్తిచేశారు. శాశ్వత ఉద్యోగులతోబాటు మరో 12వేలమంది వరకు ఔట్‌సోర్సింగ్,సొసైటీ క్రింద సేవలందిస్తున్న ఉద్యోగులకు వైద్యసేవలను స్విమ్స్,బర్డ్‌లో నగదు రహితంగా అందించాలని కూడా తెరపైకి తీసుకువస్తున్నారు. రోజురోజుకూ పెరుగుతున్న లక్షలమంది భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనివ్వడం లేదని ఆవేదన వెలిబుస్తున్నారు. ఇదే విషయంగా గతంలో ఉన్న టిటిడి పాలకమండలిని ,అధికారులను కలిసి పలు దఫాలుగా విన్నవించినా ఇప్పటికీ సరైన సమాధానం లేదనేది ఉద్యోగ వర్గాల ఆవేదన.

శాశ్వత ఉద్యోగులు ఎవరైనా అనారోగ్యంబారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా గుర్తించారన్నారు. ఇలా గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరుతున్నారు.

# రాజకీయ కక్షలతో యువకుడి హత్య

### టిడిపి కార్యకర్తను అంతమొందించిన వైఎస్సార్సీ శ్రేణులు, రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత, హత్య జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన ఎస్పీ

**చిల్లకూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త:**తిరుపతి జిల్లా, చిల్లకూరు మండలంలోని ముత్యాలపాడు పంచాయితీలో ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన స్వల్ప వివాదం ఘర్షణకు దారితీసింది. ఈ నేపథ్యంలో యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. దీంతో రెండు గ్రామాల మధ్య ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు వివరాల మేరకు ముత్యాలపాడు గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని ఓ మహిళను సోమవారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు నారపరెడ్డి వెంకటకృష్ణారెడ్డి దూషించాడు. అదే సమయంలో అక్కడ ఉన్న టిడిపి నాయకుడు నారపరెడ్డి శ్రీధర్ రెడ్డి వెంకటకృష్ణారెడ్డిని మందలించడంతో ఇద్దరి మధ్య కొంత ఘర్షణ వాతావరణం నెలకొంది. అదే సమయంలో స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన గెద్దెల చిరంజీవి, నాగసాల సురేంద్ర ఇద్దరి మధ్య జరిగిన గొడవను తీసే ప్రయత్నం చేశారు. వెంకటకృష్ణారెడ్డి వైసిపి నేతలకు గొడవ విషయంపై ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. ఈ క్రమంలో కట్టరామిరెడ్డి, దిలీప్ కుమార్ రెడ్డి మరికొందరు వ్యక్తులు రాడ్లు, కర్రలతో అక్కడకు చేరుకుని శ్రీధర్ రెడ్డిని, చిరంజీవి, సురేంద్రలపై దాడి చేసి గాయపరిచారు. శ్రీధర్ రెడ్డి మద్దతుదారులైన టిడిపి కార్యకర్తలు మల్లవరపు హరిప్రసాద్, చెలగల కాటయ్య మరికొందరు ఘటనా స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం గూడూరులోని ప్రాంతీయ వైద్య శాలకు తరలించారు.

సురేంద్రను అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం నెల్లూరు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆసుపత్రి వద్దకు వెళ్ళిన కాటయ్య, హరిప్రసాద్ తిరిగి గ్రామానికి చేరుకున్నారు. ఇంటి వద్ద నిద్రిస్తుండగా వైసిపికి చెందిన వారు వచ్చి ఇంటి కిటికీలు పగలకొట్టి నిద్రపోతున్న కాటయ్య, హరిప్రసాదులపై పెట్రోల్ పోసి నిప్పంటించారు. మంటలు చెలరేగడంతో నిద్రలోంచి తేరుకొని బయటకి వచ్చేందుకు ప్రయత్నించగా వారి ఇద్దరిపై వైసిపి మూకలు దాడికి పాల్పడ్డారు. వారిలో కాటయ్య తప్పించుకోగా, మల్లవరపు హరిప్రసాద్ కింద పడిపోవడంతో వారు తీసుకొచ్చిన రాడ్లు, కర్రలతో విచక్షణ రహితంగా కొట్టి చంపేసారు.

స్థానికులు ఆత్రుతగా హరిప్రసాద్‌ను వైద్యం కోసం గూడూరు ప్రాంతీయ వైద్యశాల తరలించారు.

అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

విషయం తెలుసుకున్న గూడూరు డిఎస్పి వి. రమణకుమార్, సిఐ కిషోర్ బాబు, ఎస్ఐ సురేష్ బాబులు సిబ్బం దితో కలిసి సంఘలన స్థలానికి చేరుకున్నారు.

# ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి బిసి సంక్షేమ మంత్రి సవిత రూ.5 లక్షల ఆర్థిక సాయం

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కడప జిల్లాలో పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘటనలో బలైన ఇంటర్ విద్యార్థిని కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించినట్లు రాష్ట్ర బీసీ ఈడబ్ల్యూఎస్ సంక్షేమ చేనేత మరియు జౌళిశాఖ మంత్రి కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్ అదిత్ సింగ్‌ను ఆదేశించాలని మంత్రి వెల్లడించారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు.ఈ నెల 19న కడప జిల్లా గోపవరం మండలంలోని సెంచురీ ప్యానెల్ ప్యాక్టరీ ఎదురుగా ఉన్న అటవీ ప్రాంతంలో ఇంటరన విద్యార్థినిపై విఘ్నేశ్ అనే యువకుడు పెట్రోల్ పోసినిప్పంటించిన ఘటనల విద్యార్థినీ మృతి చెందిన విషయం తెలిసిందే. ఘటన జరిగిన కొద్ది గంటల వ్యవధిలోనే నిందుతుడిని అరెస్టు చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా నిందుతుడిపై విచారణ కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా మృగాళ్లు భయపడేలా కఠిన శిక్ష విధిస్తామని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో బాధిత విద్యారినతని కుటుంబానికి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంఅండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. రూ.5లక్షల మేర ఎక్స్ గ్రోషియా ప్రకటించిందన్నారు. తక్షణమే బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ జేసీ అదితి సింగ్‌ను ఆదేశించామని మంత్రి సవిత ఆ ప్రకటనలో తెలిపారు.

# రైల్వేకు దానా ఎఫెక్ట్

### నేటి నుంచి తూర్పు వెళ్లే అనేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** దాన తుఫాన్ ప్రభావంతో నేటి నుంచి తెలుగు రాష్ట్రాల నుండి తూర్పు వెళ్ళే అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 23న బుధవారం 18రైలు సర్వీసలను, 24న గురువారం 37రైలు సర్వీసులను,25న శుక్రవారం 14రైలు సర్వీసులను, 26న శనివారం మరో రైలు సర్వీసును, 27న ఆదివారంతో కలిపి మొత్తం ఐదురోజుల్లో 71రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

## కలెక్టర్ వారి కార్యాలయం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఆర్.సి.జి 1/2712/2022 | **ఫారం నెం.6(ఎ)** | తే. 21.10.2024ది.

2013వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ పునరావాసం పునస్థానములో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19 సబ్ రూల్ (1) ననుసరించి

**ప్రాధమిక ప్రకటన**

ఈ దిగువ సుదహరించిన షెడ్యూల్ దాఖలా భూములను విస్తీర్ణం ఎ.0.32 సెంట్లు ప్రజా ప్రయోజనము కొరకు శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, రాపూరు మండలం, గిలకపాడు గ్రామమునకు సంబంధించి Water Pipe Line Work from intake Well Structure at Sankranthipalli to Industrial Cluster, for the purpose of drawing water to Industrial Cluster in Southern Region ఏర్పాటు కొరకు భూమిని కావలయునని శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 2013 వ సంవత్సరము 30వ చట్టం వలన భూసేకరణ పునరావాసం పూనరావాసం పునస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారము పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్11(1) నిభందనలను అనుసరించి ఇందుకు సంబంధించిన యావన్మందికి ఇందుమూలముగా నోటీసు జారి చేయడమైనది.

ఈ భూసేకరణ వలన నిర్వాసితులైన కుటుంబములు ఏమియూ లేవు

పైన పేర్కొనిన చట్టంలో సెక్షన్-12 ద్వారా ఇవ్వబడిన అధికారములను వినియోగించి శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారు / భూసేకరణ అధికారి మరియు శ్రీయుత రెవెన్యూ డివిజినల్ అధికారి, నెల్లూరు వారికి వారి సిబ్బందికి మరియు పనివారలకు ఆ భూముల భూసేకరణ పై సెక్షన్ క్రింద ఇవ్వబడిన అధికారములను వినియోగించుటకు అధికారము ఇవ్వబడినది.

పై చట్టంలోని సెక్షన్ 11(4)ననుసరించి ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేది నుండి ఏవిధమైన అమ్మకము/ కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏవిధమైన లావాదేవీలు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారి అనుమతి లేనిదే జరపరాదని తెలియజేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి ఈ భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు / ఆక్షేపణలు ఉన్న యెడల సంబంధించిన వ్యక్తి / వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువది) దినములలోకా శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు వారు / భూసేరణ అధికారి మరియు శ్రీయుత రెవెన్యూ డివిజినల్ అధికారి, నెల్లూరు వారి ఎదుట దాఖలు చేసుకొనవచ్చును.

**షెడ్యూలు**

మండలము: రాపూరు | గ్రామము: గిలకపాడు

| క్రమ సంఖ్య | సర్వే నెం. సబ్ డివిజన్ నెం. | మొత్తం విస్తీర్ణం ఎ.సెంటు | భూసేకరణ క్రింది విస్తీర్ణం ఎ.సెంట్లు | డైగ్లాటు ప్రకారము | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | సరిహద్దులు ఉత్తరం (సర్వే నెం) | దక్షిణం (సర్వే నెం) | తూర్పు (సర్వే నెం) | పడమర (సర్వే నెం) | చెట్లు మరియు కట్టడముల వివరములు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1. | 861-2 | 3.15 | 0.02 | పట్టా మెట్ట | కేతు సునీల్ కుమార్ తండ్రి చిన్న వెంకు రెడ్డి | 761-3 | 761-1 | 749 | 746 | 2 (Lemon Trees) |
| 2. | 886-2 | 3.81 | 0.03 | పట్టా మెట్ట | మన్నెం పద్మమ్మ భర్త పెంచెల నరసా రెడ్డి | 886-1 | 744 | 744 | 744 | 4 (Lemon Trees) |
| 3. | 750-2 | 1.19 | 0.03 | గ్రామ కంఠం | కేతా చిన్న వెంకు రెడ్డి | 750-1 | 750-3 | 860 | 749 | 10 (Lemon Trees) |
| 4. | 923-1B | 1.14 | 0.05 | పట్టా మెట్ట | కేతు సంకరమ్మ భర్త చిన్న వెంకు రెడ్డి | 923-1A | 923-1C | 921 | 927 | 18 (Lemon Trees) |
| 5. | 927-2 | 0.57 | 0.04 | పట్టా మెట్ట | రాపూరు రమేష్ రెడ్డి తండ్రి నరసారెడ్డి | 927-2 | 927-3 | 923 | 929 | బీడు |
| 6. | 929-1B | 0.58 | 0.01 | పట్టా మెట్ట | రాపూరు రమేష్ రెడ్డి తండ్రి నరసారెడ్డి | 929-1A | 928-1C | 927 | 929-2B | బీడు |
| 7. | 929-2B | 0.24 | 0.01 | పట్టా మెట్ట | రాపూరు రమేష్ రెడ్డి తండ్రి నరసారెడ్డి | 929-2A | 929-2C | 929-1B | 929-3B | బీడు |
| 8. | 929-3B | 0.26 | 0.01 | పట్టా మెట్ట | రాపూరు రమేష్ రెడ్డి తండ్రి నరసారెడ్డి | 929-3A | 929-3C | 929-2B | 929-4B | బీడు |
| 9. | 929-4B | 0.82 | 0.01 | పట్టా మెట్ట | రాపూరు రమేష్ రెడ్డి తండ్రి నరసారెడ్డి | 929-4A | 929-10B | 929-3B | 929-4A | బీడు |
| 10. | 929-10B | 0.08 | 0.01 | పట్టా మెట్ట | రాపూరు రమేష్ రెడ్డి తండ్రి నరసారెడ్డి | 929-4B | 928 | 929-10C | 929-10A | బీడు |
| 11. | 930-2B | 0.20 | 0.04 | పట్టా మెట్ట | అడసనపల్లి బుజ్జమ్మ భర్త పెంచలయ్య | 930-2A | 930-1 | 930-10B | 930-6B | బీడు |
| 12. | 930-6B | 2.97 | 0.05 | పట్టా మెట్ట | కేతు లక్ష్మి నరసారెడ్డి తండ్రి రామ కృష్ణా రెడ్డి | 930-6A | 930-6C | 930-2B | 630C | బీడు |
| 13. | 930-10B | 0.04 | 0.01 | పట్టా మెట్ట | అడసనపల్లి బుజ్జమ్మ భర్త పెంచలయ్య | 930-10A | 930-9 | 928 | 930-2B | బీడు |
| | | మొత్తం : | 0.32 | | | | | | | |

సం/- ఒ.ఆనంద్, IAS, జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

వార్త

విస్తృత అధ్యయనం కంటే ప్రయోజనకరమైన పఠనమే మనిషికి అపార ప్రతిభావంతుడిగా రూపొందిస్తుంది.

-గౌతమ బుద్ధుడు

# అవినీతిని నిర్మూలించలేమా?

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలంటారు. అవినీతిని అరికట్టేందుకు ఎన్నో చట్టాలు చేశారు, చేస్తున్నారు. మరెన్నో చర్యలు తీసుకుంటున్నారు. కానీఏదో ఒకరూపంలో అవినీతి అంతకంతకు పెరుగుతున్నదే తప్పత తగ్గడం లేదు. పాలకులు ఎంతగా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టేకొద్దీ అవినీతి అంతగా పెరిగిపోతున్నది. అవినీతి, అభివృద్ధి కలిసి పయనించలేవు. అభివృద్ధి ముందుకు అడుగులు వేస్తుంటే అవినీతి వెనక్కి గుంజుతుంటుంది. దేశవ్యాప్తంగా కానీ తెలుగు రాష్ట్రాల్లో కానీ అవినీతిని అదుపు చేసేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు పదేపదే పాలకులు ప్రకటిస్తున్నారు. అవినీతిని కూకటివేళ్లతో పెకిలించి వేసేందుకు నడుంబిగించినట్లు చెప్పుకుంటూనే ఉన్నారు. కానీ అంతకు రెట్టింపుస్థాయిలో అవినీతి పెరిగిపోతున్నది. కిందిస్థాయిలో చిరు ఉద్యోగుల్లో ఉన్న అవినీతిని అదుపు చేసేందుకు దాడులు చేసి వలపన్ని పట్టుకొని కొన్ని చర్యలు తీసుకుంటున్నా ఉన్నతస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. ప్రధానంగా అవినీతి రెండు, మూడు రకాలుగా ఉంటుంది. అందులో ఒకరకం మూడో మనిషికి వినపడదు, కనపడదు. ఇచ్చిపుచ్చుకునే చేతులు రెండూ అదృశ్యంగానే ఉంటాయి. ఆ అదృశ్యహస్తాలు మూడో నేత్రానికి దృశ్యమానమయ్యే అవకాశం ఉండదు. సమయం, సందర్భాన్ని బట్టి వదంతులు, ఆరోపణలు, నిజానిజాలు, వ్యక్తిగత గుణాలు, గత, ప్రస్తుత పరిస్థితులను బట్టి, వనరుల తాహతును పరిగణనలోకి తీసుకొని ఎవరికివారు ఊహాజనితమైన నిర్ణయానికి రావల్సిందే. అంతేకానీ ఫొటోలతోనో, ప్రత్యక్ష సాక్ష్యులతోనో రుజువుచేయడం సామాన్యులకు సాధ్యమయ్యేపనికాదు. ముడుపులు ఇచ్చినవారు తాము ఇచ్చినట్లు చెప్పరు. తీసుకున్నవారు తాము తీసుకుంటున్నట్లు ఏ పరిస్థితుల్లోనూ వెల్లడించరు. ఎవరైనా ఆరోపించినా ఇద్దరు కలిసి ఖండిస్తారు. ఈ అవినీతిని అరికట్టడానికి పాలకులు కొంత కష్టపడాల్సివస్తుంది. ఇది ఉన్నతస్థాయిలో పేరుకుపోయిఉంది. కోట్లాది రూపాయలు చేతులు మారినా ఏవో ఆరోపణలే తప్ప నిర్దిష్టమైన రుజువులతో వెలుగు చూసే అవకాశం లేకుండాపోతున్నది. ఇక మరొక రకం అవినీతి బాహాటంగా ప్రజలముందు వికృతరూపం ధరించినాట్యం చేస్తున్నా పాలకులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం. ఈ అవినీతే ఆనోట, ఈనోట పడి విస్తృతంగా ప్రచారమై ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేసింది. గతంలో పాలించిన నేతల్లో కొందరు ఎంతటి అప్రతిష్టపాలైనారోబహిరంగ రహస్యమే. ఇక శాఖాపరంగా జరుగుతున్న అవినీతిగూర్చి పాలకులకు తెలియంది కాదు. ప్రజలను పీడించి బాహాటంగా తీసుకుంటున్న అవినీతే అసలు సమస్య. కొందరు అధికారులు బరితెగించిపోతున్నారు. ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలున్న శాఖల్లో ఈ అవినీతి పెరగడం ప్రభుత్వానికి అప్రతిష్ట తెచ్చిపెడుతున్నది. కష్టపడకుండా వీలైనంత తొందరగా లక్ష్మీపతులు కావాలనే దురాశ ఉన్నతస్థాయిలో పెరగడం కొందరి అధికారుల్లో ఆశలు మితిమీరడంతో ఈ దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి. బాధ్యతగలిగిన ఉన్నత పదవుల్లో ఉన్న కొందరు అధికారులు సైతం డబ్బు ఆశలోపడి మరే విషయాలు పట్టించుకోవడం లేదు. రాజకీయ అండదండలుంటే తమను ఏమీ చేయలేరనే ధైర్యం కొందరిలో పెరిగిపోతున్నది. ఈ విషయంలో పాలకులు చెప్తున్న మాటలు, చేతల్లో ఆచరించకపోవడంతో అవినీతికి అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. దిగజారిపోతున్న మానవతా విలువల పట్ల నిజాయితీపరులైన అధికారుల వేదన మౌనరోదనగానే మిగిలిపోతున్నది. రెవెన్యూశాఖతోపాటు ప్రభుత్వ ఆస్పత్రుల పరిస్థితి కూడా భిన్నంగాలేదు. ధర్మాస్పత్రుల్లో ఉచిత చికిత్స కరవైపోతున్నది. ఇక ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో అవినీతి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. కరవులు వచ్చినా, వరదలు వచ్చినా, చివరకు సంక్షేమ కార్యక్రమాలు కూడా ఈ అవినీతిపరులకుల కల్పతరువుగా మారిపోతున్నాయి. ఈఅవినీతిని నిరోధించేందుకు అధికారులున్నా ఊదురుగొట్టంవాడు ఉదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లుగా ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా చట్టాల్లో ఉన్న లొసుగులు, దర్యాప్తులో జరుగుతున్న జాప్యం అవినీతిపరులకు కల్పతరువుగా మారుతున్నాయి. అవినీతి నిరోధక శాఖ అధికారులు కూడా చిన్నచిన్న ఉద్యోగస్తులనే వలవేసి పట్టుకుంటున్నారే తప్ప పెద్దపెద్ద చేపల జోలికి వెళ్లే సాహసం చేయడం లేదు. అందుకు చట్టపరంగా వారికి ఉన్న ఇబ్బందులు వారికిఉన్నాయి. ఈ అవినీతి కొంతవరకైనా నియంత్రించాలన్న చిత్తశుద్ధి పాలకులకు ఉంటే పైస్థాయి నుంచే ఈ శుద్ధి ప్రారంభించాలి. పెద్ద పెద్ద పదవుల్లో కీలకస్థానాల్లో ఉన్న అవినీతిపరులపై చర్యలు తీసుకోగలిగితే కిందిస్థాయిలో కొంత భయభక్తులు ఏర్పడతాయి. గతంలో ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజకీయ అవినీతి అరికట్టేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఆప్రభావం కొంత కాలం కన్పించింది. ముఖ్యమంత్రికి తెలుస్తుందేమోనన్న భయం ఆనాటి నాయకుల్లో ఏర్పడింది. తెలుగు రాష్ట్రాల్లో నేకాదు దేశవ్యాప్తంగా పరిస్థితులకు భిన్నంగాలేదు. అయితే తెలుగు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. అప్పుల మీద అప్పులు తెచ్చుకుంటున్నారు. యేటా వేలాదిరూపాయలు వడ్డీరూపంలోనే చెల్లిస్తున్నారు. ఇందులో ప్రతిపైసా ప్రజలే చెల్లిస్తున్నారనే వాస్తవాన్నిపాలకులు విస్మరించరాదు. ఇలా అప్పులుతెచ్చుకుంటున్న నిధులు అవినీతిపరుల పాలుకాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అవినీతిని అదుపు చేయకుంటే ఎన్నివేల కోట్లఅప్పులు తెచ్చుకున్నా పన్నులరూపేణా ప్రజలముక్కుపిండి కోట్ల రూపాయలు వసూలు చేసి సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా ఆశించిన ఫలితాలు చేకూరవు.

జీవితం అంతకంతకు తన్మయత్వం నొందించే సాహస కార్యంలా కనిపిస్తుంటుంది. అందులో మనం నేర్చుకోవలసింది, చేయవలసింది ఎంతో ఉంది.



నెహ్రూ

ఏదైతే శారీరకంగా గానీ, మానసికంగా కానీ, ఆధ్యాత్మికంగా కానీ నిన్ను బలహీనుణ్ణి చేస్తుందో దానిని వెంటనే విషంలాగా పరిత్యజించు.



స్వామి వివేకానంద

# ప్రజావాక్కు



### ఎన్నికల సంఘం చొరవ చూపాలి

మన ఎన్నికల ప్రక్రియలో ఓటరు నమోదు నుంచి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు అనేక అక్రమాలు చోటు చేసుకుంటున్నాయి. ఈఅక్రమాల్లో అధికారపార్టీ ప్రమేయం అధికంగా ఉండటం, కేసులు నమోదు చేసినా, ఆ కేసులుపరిష్కారం కావడంలేదు. ఎవరూ పట్టించుకునే పరిస్థితి లేదు. 2017సంవత్సరంలో నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల సందర్భంలో అప్పటి ప్రతిపక్ష నేత వై.ఎస్.జగన్ ముఖ్యమంత్రిపై చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలకు ఎన్నికల సంఘం కేసు నమోదు చేయించినప్పటికీ ఆ కేసు పరిష్కారం కాలేదు. అలాగే 2021లో తిరుపతి లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో ఓటరు నమోదు నుంచి పోలింగ్ వరకు అనేక అక్రమాలు చోటు చేసుకున్నాయి. ఎన్నికల సంఘం దర్యాప్తులో అక్రమాలు జరిగినట్లు బయటపడింది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పాడిరైతుకు భరోసా ఇవ్వాలి

ప్రపంచ పాల ఉత్పత్తిలో భారత ప్రథమ స్థానంలో ఉంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో కూడా లక్షల మంది పాడిని కుటీర పరిశ్రమగా చేపట్టి జీవనోపాధి పొందుతున్నారు. ఇందులో అధిక శాతం మహిళలు ఉన్నారు. అసంఘటిత రంగం కావడంతో బ్యాంకులు కూడా వీరికి రుణాలు అంత సులువుగా మంజూరుచేయడం లేదు. తీరాఇన్ని ఇబ్బందులను ఎదుర్కొని పాలను ఉత్పత్తి చేసినా వారికి గిట్టుబాటు ధర లభించడంలేదు. పాడి రైతులకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్దిపేటజిల్లా

### కొత్త టీచర్లతో ప్రభుత్వ బడులకు ఊరట

పదకొండువేల అరవై రెండు టీచర్ పోస్టులకు పరీక్షలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా కేవలం 70రోజుల్లోనే నియామక ప్రక్రియ పూర్తి చేసిఅటు నిరుద్యోగుల కుటుంబాల్లో ఇటు ప్రభుత్వ బడుల్లో అభ్యసించే విద్యార్థుల భవిష్యత్‌కి కొత్త వెలుగులు తీసుకువచ్చారు. కొత్త టీచర్లతో కలిపి రాష్ట్రంలో 1.20 లక్షలమంది ఉపాధ్యాయులున్నారు. ఇటీవల టీచర్ల ప్రమోషన్స్ ద్వారా ఏర్పడిన ఖాళీలు, పదవివిరమణ ద్వారా ఏర్పడిన ఖాళీలు కలిపి మరొక 15వేల ఖాళీలు ఉన్నాయి. .

-రావుల రామ్మోహన్ రెడ్డి, హైదరాబాద్

### ఆలోచించండి!

మొబైల్ ఫోన్ అనేది నేడు మన జీవితంలో ఒక భాగం అయిపోయింది. ఇంట్లోనే కూర్చుని మొబైల్ ద్వారా మనకి కావలసినవి పొందుతున్నాం. మొబైల్ వల్ల ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అంతేనష్టాలు కూడాఉన్నాయి. మన అవసరమైనంతవరకు సరైన విధంగా ఈమొబైల్‌ని వాడాలి. లేకపోతే చిక్కుల్లోపడతాం. ఆర్థికంగా, మానసికంగా ఆరోగ్యపరంగా అనేక రకాలుగా ఇబ్బందులు పడతాం. కాబట్టి టెక్నాలజీని స్మార్ట్‌గా ఉపయోగించాలి. ఏ విధమైన ప్రలోభాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా తప్పటడుగులు వేయకుండా మన అవసరాలకు, జ్ఞాన సముపార్జనకు, అనుబంధాలకు ఉపయోగిస్తే ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా జీవనం సాగిపోతుంది.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### కారుణ్య నియామకాలు చేపట్టాలి

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్స్ రెగ్యులర్ సిబ్బందికి కారుణ్య నియామకాలను ఇచ్చే విధంగా ఈ విధానాన్ని విద్యాశాఖ అడాప్ట్ చేసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. సుమారు 21 మంది మోడల్ స్కూల్స్ రెగ్యులర్ ఉపాధ్యాయులు అనారోగ్య కారణాలతోనూ, రహదారి ప్రమాదాల్లోనూ, కొవిడ్ సమయంలో రెగ్యులర్‌సర్వీసులో ఉండగా చనిపోయారు. వాళ్ల కుటుంబాలకు విద్యాశాఖలో, విద్యాశాఖ అనుబంధ కార్యాలయాల్లో లేదా జిల్లా యూనిట్‌గా కలెక్టరేట్ పరిధిలో లేదా గ్రామ, వార్డు సచివాలయంలో అర్హత గల కుటుంబాల్లో ఒక వ్యక్తికిఉద్యోగ నియామకాలు అందించాలని కుటుంబాలు అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసుకొని ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నాయి. ఒకఉద్యోగి చనిపోయినప్పుడు ఆ కుటుంబంలో ఒకరికి అర్హత గల కారుణ్య నియామకం ఇవ్వాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### న్యాయదేవతకు కొత్త రూపం

సుప్రీంకోర్టు వారు న్యాయదేవతకు కొత్తరూపం ఇచ్చారు. కళ్లకు గంతలుగా కట్టిన నల్లరిబ్బన్ తీసివేశారు. చేతిలో ఉన్న ఖడ్గాన్ని తొలగించి భారత రాజ్యాంగ ప్రతిని పెట్టారు. ఇది ఒట్టి అలంకరణేనా లేకఇందులో అంతర్థాం ఏమైనా ఉన్నదా? ఇంతవరకు మన న్యాయదేవత సాక్ష్యాలను వినడమే గాని కళ్లతో వాస్తవ పరిస్థితుల్ని చూసి చలించిన పాపాన పోలేదు . ఇప్పుడు చెవులకు తోడు కళ్లు కూడా కలిశాయి. కాబట్టి అందులోనూ పవిత్రమైన రాజ్యాంగం చేత నుండగా ఇంకా మనకేల దిగులు.

-ఎన్.రామలక్ష్మి, సికిందరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# ఆకలి లేని ప్రపంచ నిర్మాణ లక్ష్యం సాధ్యమేనా?

**'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో(ఎస్‌డిజి)' భాగ మైన 2030నాటికి ఆకలిలేని ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యం ఆచరణసాధ్యం కాదని నివేదిక అభిప్రాయపడింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారత దేశంలో నెలకొని ఉన్న ఆకలి తీవ్రతను, పోషకాహారలేమిని, పొంచి ఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహారలోపాన్ని సరిచేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈనివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిపోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవటం, పోషక విలువలున్న ఆహార వస్తువుల ధరలు అందుబాటులో లేకపోవటం ఆరోగ్య పరిరక్షణకొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీ విధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలిసూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చటానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీన ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి దేశ ప్రజల భవిష్యత్‌కు భద్రత కల్పించాల్సిన సమయమిది.**

జి.కిషోర్ కుమార్

అంతర్జాతీయంగా, జాతీయంగా, ప్రాంతీయంగా నిర్దిష్ట సంవత్సర కాలంలో పేదరికస్థాయిని నిర్ధారించటానికి, ఆకలి తీరుతెన్నులు కొలవటానికి ప్రపంచ ఆకలి సూచీ (జిహెచ్‌ఐ) అనేది ఒక ముఖ్యమైన సూచికగా పరిగణిస్తున్నారు. విలువ, నాణ్యత, వాస్తవికత, అంతర్జాతీయ సంస్థల గణాంకాల ప్రామాణికత వంటి శాస్త్రీయ ప్రమాణాలతో నిర్ధారించబడిన "గోబల్ హంగర్ ఇండెక్స్"నివేదిక ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందింది. ప్రపంచ వ్యాప్తంగా ఆకలిని తగ్గించేందుకు చర్యలు చేపట్టాలనే లక్ష్యంతో ఈ నివేదిక రూపొందించబడుతుంది. ఐర్లాండ్‌కు చెందిన 'కన్‌సర్న్ వరల్డ్‌వైడ్,' జర్మనీకు చెందిన వెల్ట్ హంగర్ లైఫ్' సంయుక్తంగా వివిధ గణాంకాల సూక్ష్మ పరిశీలన అనంతరం, నిపుణుల సమూహంతో తయారుచేసి, 2006 నుంచి ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తున్నాయి. ఈ రెండు నాన్-గవర్నమెంట్ యూరోపియన్ ఆర్గనైజేషన్స్ "గ్లోబల్ హంగర్ ఇండెక్స్-2024"ను 19వ ఎడిషన్‌గా విడుదల చేశాయి. గణాంకాలకు సంబంధించిన వివరాలను ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ఆరోగ్యసంస్థ, యునిసెఫ్, ఎఫ్ఏఓ, డిహెచ్ఎస్, యుఎన్ఐజిహెచ్ఇ వంటి అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన సంస్థలు ప్రచురించిన నివేదికల ఆధారంగా పరిగణనలో తీసుకోబడినాయని నివేదికలో పేర్కొన్నారు. ఆకలి సూచీ తీవ్రతను 100పాయింట్ల స్కేలు ప్రాతిపదికను నిర్ధారిస్తారు. స్కేలులో స్కోరు '0' వుంటే ఆకలి లేని పరిస్థితులు, '100' వుంటే ఘోరమైన పరిస్థితులు నెలకొని వున్నట్లుగా భావిస్తారు. ఈస్కోరు 9.9 లేదా అంతకంటే తక్కువ వుంటే 'తక్కువగా' ఉందని, 10-19.9 మధ్య ఉంటే 'మోస్తరుగా' వుందని, 20-34.9 మధ్యవుంటే 'తీవ్రంగా' ఉందని, 35-49.9 ఉంటే 'ఆందోళనకరమని' 50లేదా అంతకంటే ఎక్కువ స్కోర్, నమోదైతే 'అత్యంత ఆందోళనకరమని' నిర్ధారిస్తారు. ఆహారం సరిపడినంతగా దొరకకపోవటం, మొత్తం జనాభాలో పోషకాహార లేమితో ఉన్న జనాభా ప్రాతిపదికన నిర్ధారించే పోషకాహార లోపం (అండర్ నరిష్‌మెంట్), 5సంవత్సరాలలోపు పిల్లలలో ఎత్తుకుతగ్గ బరువు లేకపోవటం (చైల్డ్ స్టంటింగ్), 5సంవత్సరాలలోపు పిల్లలలో తీవ్రమైన పోషకాహారలేమి వల్ల వయసుకు తగిన ఎత్తు లేకపోవటం (చైల్డ్ వాస్టింగ్), 5సంవత్సరాలలోపు సరిపడ పోషకాహారలేమి వలన, అనారోగ్యకరమైన వాతావరణం వలన జరుగుతున్న శిశుమరణాలు (చైల్డ్ మోర్టాలిటి)వంటి నాలుగు కీలక సూచికలను కొలమానంగా పరిగణనలోకి తీసుకుని 'ప్రపంచ ఆకలి సూచీ' (జిహెచ్‌ఐ)ను లెక్కిస్తారు. వెయిటేజ్ పరంగా విశ్లేషించినప్పుడు, హంగర్ ఇండెక్స్‌లో పోషకాహార లోపానికి 1/3, చైల్డ్ స్టంటింగ్‌కు 1/6, చైల్డ్‌వాస్టింగ్‌కు 1/6, శిశు మరణాలకు 1/3 వంతుగా ఇమిడి ఉంటుంది. 127 దేశాలను పరిగణనలోకి తీసుకుంటే 27.3 హంగర్ స్కోరుతో భారతదేశం 105వ స్థానంలో నిలిచింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక ప్రకారం ఆకలి ప్రమాదకర స్థాయిలో ఉన్న 41దేశాల జాబితాలో భారతదేశం చేరటంశోచనీయం. మొత్తం 127 దేశాల జాబితాలో 5 సంవత్సరాలలోపు పిల్లలలో పోషకాహార లేమితో ఎత్తుకు తగ్గ బరువు లేకపోవటమనే సూచిక (చైల్డ్ స్టంటింగ్)లో 35.5 శాతంగా నమోదై అత్యధిక స్థాయిలో నిలవటం ఆందోళనకరం. పిల్లల పోషకాహార లేమికి సంబంధించిన అన్ని సూచికలలో చైల్డ్‌వాస్టింగ్ అనేది తీవ్రమైనదిగా పరిగణించబడుతుంది. ఏదైనా దేశంలో ఇది 15 శాతం కంటే ఎక్కువ వుంటే అత్యంత ఆందోళనకరమైన అంశంగా భావించబడుతుంది. చైల్డ్‌వాస్టింగ్ సూచికలో 18.7 శాతంగా నమోదై, పోషకాహారలోప తీవ్రతను ప్రతిబింబించింది. 5సంవత్సరాలలోపు శిశుమరణాల రేటు 2.9 శాతంగా నమోదైంది. ప్రపంచ ఆకలి సూచీలో భారతదేశం తర్వా



త ఉగాండా, మొజాంబిక్, జింబాబ్వే, పాకిస్తాన్, నైజీరియా, సూడాన్, జాంబియా వంటి 22 దేశాలు మాత్రమే ఉండటం గమనార్హం. భారతదేశానికి పొరుగుదేశాలైన చైనా (4), శ్రీలంక (56), నేపాల్ (68), బంగ్లాదేశ్ (84) ర్యాంకులతో మనకంటే ముందు నిలిచాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక వెల్లడించిన వివరాల ప్రకారం 36 దేశాలు అత్యంత ప్రమాదకరస్థాయిలోను, 6దేశాలు ఆకలి తీవ్రతతోనూ ఉన్నాయి. అంతర్జాతీయ ఆకలి సూచీ స్కోరు ప్రపంచ వ్యాప్తంగా పరిగణించినప్పుడు 18.3శాతంగా ఉంది. పౌష్టికాహారలోపం ఉన్న ప్రజలసంఖ్య క్రమేపి పెరిగి సుమారు 733మిలియన్ల స్థాయికి చేరిందని, 2.8బిలియన్ మేర ప్రజానీకం ఆరోగ్యకరమైన ఆహారాన్ని పొందలేకపోతున్నారని నివేదిక ఉటంకించింది. అంతర్జాతీయ సంఘర్షణలు, వాతావరణ మార్పులు, గాజా, సూడాన్‌లో నెలకొని ఉన్న యుద్ధపరిస్థితులు, కాంగో, హయతి, మాలి, సిరియా వంటి దేశాలలో నెలకొని ఉన్న అంతర్గత ఘర్షణవంటి సవాళ్లు ఈ స్తబ్దతకు కారణాలన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చింది. గతంలో గ్లోబల్‌హంగర్ ఇండెక్స్ నివేదికను భారత ప్రభుత్వం తిరస్కరించింది. ఇది ఆకలి లెక్కలలో లోపభూయిష్టమైన పద్ధతులను అవలంబించిందని అభివర్ణించింది. కేవలం కొద్దిమంది నమూనాగా నిర్వహించిన సర్వేతో పౌష్టికాహార లోపాన్ని నిర్ధారించటం అర్థరహితమని ఆరోపించింది. నివేదికపై ప్రభుత్వ విమర్శలను నిశితంగా విశ్లేషిస్తే వాటి వాదనలలో పసలేదనేది ప్రస్ఫుటమవుతోంది. ప్రభుత్వం తానిచ్చిన నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే 2019-2021కి సంబంధించి ఇచ్చిన గణాంకాలలో చైల్డ్ వాస్టింగ్ 19.3శాతంగా, చైల్డ్ స్టంటింగ్ 35.5 శాతంగా ఉంది. ఎస్ఓఎఫ్ఐ-2023 నివేదిక ప్రకారం కూడా భారతదేశంలో 24 కోట్లమంది ప్రజలు పోషకాహారలేమితో ఉన్నారని తెల్పింది. ఫుడ్ సెక్యూరిటీ అండ్ న్యూట్రిషన్ ప్రపంచ నివేదిక-2023లో కూడా ఇది 16.6 శాతంగా ఉన్నది. ప్రజలకు ఆహారాన్ని హక్కుగా అందించే కృషిలో భాగంగా 'ఈట్ రైట్', రక్తహీనత, పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు 'పోషణ్', ప్రసూతి సమయంలో ప్రయోజనాలనుఅందించేందుకు 'ప్రధానమంత్రి మాతృవందనయోజన', ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా ఆహార ధాన్యాలను లబ్దిదారులకు అందించేందుకునిర్దేశించిన 'జాతీయఆహారభద్రతాచట్టం', బడిపిల్లలకు 'మధ్యాహ్న భోజన పథకం', ఆహార ధాన్యాల సరఫరాకు సంబంధించి 'ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ అన్న యోజన' వంటి వివిధ పథకాలు, కార్యక్రమాలు, చర్యల ద్వారా ఆకలిని తగ్గించి, పోషకాహారాన్ని పెంచేప్రయత్నాలు చేస్తున్నామని ప్రభుత్వం చేస్తున్న ప్రచారార్భాటంలోని డొల్లతనాన్ని ప్రపంచ ఆకలిసూచీలో భారతదేశ స్థానంబహిర్గతం చేసింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ లెక్కించటానికి ప్రాతిపదికగా ఉన్న 4సూచికలు ఐక్యరాజ్య సమితి లక్ష్యాలుగా పెట్టుకున్న సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజి)లో భాగమనేది విస్మరించలేం. ఈ నేపథ్యంలోనే అభివృద్ధి సాధించకుండా, 'ఐక్యరాజ్య సమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో(ఎస్‌డిజి)' భాగమైన 2030నాటికి ఆకలిలేని ప్రపంచాన్ని నిర్మించాలనే లక్ష్యం ఆచరణసాధ్యం కాదని నివేదిక అభిప్రాయపడింది. గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వివిధ కీలక సూచికలు భారత దేశంలో నెలకొని ఉన్న ఆకలి తీవ్రతను, పోషకాహారలేమిని, పొంచి ఉన్న సవాళ్లను పాలకుల ముందుంచాయి. దేశ ప్రజల భవిష్యత్ ప్రయోజనాల దృష్ట్యా పోషకాహారలోపాన్ని సరిచేసుకోవాల్సిన ఆవశ్యకతను ఈ నివేదిక నిక్కచ్చిగా వెలిబుచ్చింది. సామాజిక-ఆర్థిక తారతమ్యాలు, ప్రబలిపోయిన పేదరికం, తగినంత ఆహారాన్ని తీసుకోలేకపోవటం, పోషక విలువలున్న ఆహార వస్తువుల ధరలు అందుబాటులో లేకపోవటం ఆరోగ్య పరిరక్షణకొరత, లోపభూయిష్టమైన వ్యవసాయ పద్ధతులు, ఆహార పంపిణీవిధానాలు, లింగ అసమానతలు వంటివి ప్రపంచ ఆకలిసూచిలో భారతదేశ స్థానాన్ని దిగజార్చటానికి తీవ్ర ప్రభావాన్ని చూపిన అంశాలని పాలకులు గమనించి, సార్వజనీన ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేయటంతో పాటు ఆర్థిక అసమానతలను తగ్గించే ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించి దేశ ప్రజల భవిష్యత్‌కు భద్రత కల్పించాల్సిన సమయమిది. ●

# రహస్య కెమెరాల అభద్రతలో మహిళలు

డా. చిట్యాల రవీందర్

సమాజంలో మహిళల భద్రతా సమస్యలు విస్తారంగా ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి. ట్రైల్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాల అమరిక. ఆ విధంగా వీడియోలు రికార్డు చేసి, ప్రతిఫలం లేకుంటే బట్టబయలు చేస్తామని మహిళలను బెదిరించి డబ్బులు డిమాండ్ చేసే సంఘటనలు వేగంగా పెరుగుతున్నాయి. రహస్యకెమెరాల గురించి భద్రతాచర్యల గురించి తెలుసుకోవాల్సిన అసవరం ఎంతైనా ఉంది. ట్రైల్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాలను అమర్చటం దురదృష్టకరం. ఈ కెమెరాలు మహిళల ఏకాంతాన్ని భంగపరుస్తాయి. వారికి నిత్యజీవితంలో భయాన్ని పెంచుతాయి. రహస్యంగా వీడియోలుతీసి, వాటిని బట్టబయలు చేస్తామని బెదిరించి డబ్బులు డిమాండ్ చేసే దుర్మార్గపు చర్యలవల్ల, దురాచారం వలన మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా సతమతమవుతున్నారు. 2023లో దేశవ్యాప్తంగా 200కి పైగా రహస్య కెమెరాల వ్యవహారాలు పోలీసులు నమోదు చేశారు. వీటిలో 50శాతం సంఘటనలు హోటల్స్‌లో, 30 శాతం ట్రైల్ రూమ్స్‌లో, 20 శాతం ఇతర ప్రైవేట్ ప్రదేశాల్లో జరిగాయి. 2023లో మొదటి అర్థభాగంలో 80 హోటల్ సంఘటనలు, 60 ట్రైల్‌రూమ్స్ సంఘట నలు వెలుగులోకి వచ్చాయి. 2023లో ముంబైలో 25 రహస్య కెమెరాల కేసులు నమోదుకాగా, ఢిల్లీలో 30, బెంగళూరులో 20, హైదరాబాద్‌లో 15 కేసులు నమోదయ్యాయి. 2022తో పోల్చుకుంటే 2023లో 35శాతం కంటే ఎక్కువ రహస్య కెమెరాల సంఘటనలు పెరిగాయి. ఈ సమస్యను ఎదుర్కొనేందుకు అనేక భద్రతాచర్యలు తీసుకోవడం అవసరం. ప్రతిహోటల్, షాపింగ్‌మాల్స్‌లో మెరుగైన సిసిటివి వ్యవస్థలు అమలు చేయడం ముఖ్యం. దీనివల్ల ఎవరు, ఎక్కడ, ఎప్పుడు ఏంచేశారో తెలుస్తుంది. ఈవిధంగా ట్రైల్ రూమ్స్, హోటల్‌రూమ్స్‌ను క్షుణ్ణంగా పర్యవేక్షించడం సులభం అవుతుంది. ట్రైల్స్ రూమ్స్, హోటల్ రూమ్స్‌లో రహస్య కెమెరాలను గుర్తించేందుకు ప్రత్యేక డివైజ్‌లు అమర్చాలి. ఇవి కెమెరాల సిగ్నల్స్‌ను గుర్తించి అలారం చేస్తాయి. మహిళలకు రహస్య కెమెరాలను గుర్తించగల శిక్షణ అందించాలి. ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, వారిభద్రతపై అవగాహన పెంచాలి. ప్రత్యేక మహిళా పోలీసు బృందాలను ఏర్పాటు చేసి ఈ సమస్యను సమర్థవంతంగా పరిష్కరించాలి. రహస్య కెమెరాల కేసులో శీఘ్రవిచారణ చేయాలి. ప్రభుత్వం రహస్య కెమెరాల అమరికను కఠిన నిబంధనల ద్వారా నియంత్రించాలి. దీనిద్వారా నేరస్తులకు గట్టిహెచ్చరిక ఇవ్వవొచ్చు. 2023లో పూణేలో ఒక మహిళను ఆమె హోటల్‌రూమ్‌లో రహస్య కెమెరాతో రికార్డు చేసి, ఆ వీడియోతో డబ్బులు డిమాండ్ చేయడం జరిగింది. ఆమె పోలీసులకు సమాచారం అందించగా నిందితులను పట్టుకున్నారు. ఇటువంటి సమస్యలను ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్కరూ భద్రతాచర్యలను పాటించాలి. ప్రస్తుత గణాం కాలు కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. కాబట్టి వీటిని తగ్గించడానికి సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం అనివార్యం. రహస్య కెమెరాల విషయంలో ప్రభుత్వం, పోలీసు వ్యవస్థ, హోటల్స్, షాపింగ్ మాల్స్ కలిసి పనిచేస్తేనే ఈ సమస్యను సమర్థవంతంగా ఎదుర్కోగలం. మహిళలకు సురక్షితమైన పరిసరాలు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ●

# సమీకృత గురుకులాలకు సమస్యలు, ప్రతిబంధకాలెన్నో!



కొల్లు మధుసూదనరావు

తెలంగాణ ప్రభుత్వం పేదవిద్యార్థులందరికీ అంతర్జాతీయస్థాయి నాణ్యతతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో 28అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకుల నిర్మాణానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతూ, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేయడం అత్యంత హర్షణీయం. నూతనంగా ఏర్పాటు చేయబోతున్న సమీకృత గురుకులాలకు 20 ఎకరాల భూమి సమకూర్చడం, ఒక్కో పాఠశాలకు 125 కోట్ల రూపాయలు వెచ్చించడం ఒక్కొక్క పాఠశాలలో 2500మంది విద్యార్థులు అభ్యసించే అవకాశం కలదు. టీచింగ్, నాన్‌టీచింగ్ స్టాఫ్‌కు సిబ్బందికి నివాస సౌకర్యాలు సమకూర్చడం తరగతిగదుల్లో డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, క్రీడా మైదానాలు, యాంపి థియేటర్ వంటి అధునాతన సౌకర్యాలు ఓపెన్ ఎయిర్ థియేటర్ ఏర్పాటు మొదలగు సమస్త సౌకర్యాలు కల్పించడం దేశానికే ఆదర్శవంతంగా సమీకృత గురుకులాలు ఏర్పాటు చేయడం ముదవాహం. అయితే ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలో పాఠశాల విద్యావ్యవస్థ అనేక సమస్యల్ని, సవాళ్లని ఎదుర్కొంటుంది. అంతేకాదు సమీకృత గురుకులాలకు కూడా ఎన్నో ప్రతిబంధకాలు ఎదురయ్యే అవకాశముంది. వాటిన్నింటిని పరిష్కరించగలిగినప్పుడు మాత్రమే నూతన గురుకులాల వ్యవస్థ విజయవంతమయ్యే అవకాశముంటుంది. పేద విద్యార్థుల పాలిట పెన్నిధిగా భావించే ప్రభుత్వ పాఠశాలలు పలు సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. బాలల భవితవ్యానికి పట్టంకట్టే విద్యాహక్కు చట్టం అమలు కారణంగా మౌలిక సదుపాయాలు సమకూరతాయని ఆశించినప్పటికీ ఆశాభంగమే ఎదురైంది. ప్రభుత్వ పాఠశాలలు ఎన్నో కనీస వసతి సౌకర్యాలు సమకూరక, సంక్లిష్ట, సంకులిత పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ప్రభుత్వ పాఠశాలలన్నింటికీ కనీస మౌలిక సదుపాయాల కల్పనకు నిర్దిష్ట ప్రణాళిక రూపొందించి, నిర్మాణాత్మక కార్యక్రమం చేపట్టడానికి అవసరమైన నిధులు సమకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అమలు, అసర్ నివేదికననుసరించి తెలంగాణలో 97 శాతం మాత్రమే పాఠశాలలో నమోదు అవుతున్నారు. వారిలో ఆరు నుంచి 14 సంవత్సరాల వయసు గల పిల్లలు 30నుండి 40శాతం పాఠశాలలకు హాజరు కావడం లేదు. 14నుండి 18 సంవత్సరాల వయస్సుగల పిల్లలు జాతీయంగా 13.2శాతం కాగా తెలంగాణలో 22.1 శాతం పాఠశాలలకు హాజరుకావడం లేదు. ఈ పరిస్థితిని అధిగమించాల్సిన అవసరం ఎంతైనాఉంది. మన రాష్ట్రంలో ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన గ్రామీణ ప్రాంత ప్రతికూల కారణంగా చదువు కొనసాగించలేని పేద విద్యార్థులకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు గురుకుల వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. రాష్ట్రంలో ఎస్టీ, ఎస్సీ, బిసి మైనారిటీ గురుకులాలు 981 ఉండగా కేంద్రప్రభుత్వ ఆధ్వర్యాన కస్తూరిబా విద్యాలయాలు 35, నవోదయ పాఠశాలలు 9 నిర్వహించబడుతున్నాయి. గురుకుల పాఠశాల వ్యవస్థ వేలాది మంది



విద్యార్థుల్ని తీర్చిదిద్దుతూ, అధునాతన సౌకర్యాలు సమకూర్చకపోయినా నాణ్యమైన విద్య అందిస్తూ మంచి పేరు, ప్రఖ్యాతి సాధించాయి. అయితే ఈ గురుకుల పాఠశాలలో కేవలం 349కి మాత్రమే సొంత భవనాల్లో కొనసాగుతున్నాయి. 628 గురుకులాలు అద్దె చెల్లించలేకపోవడం ఇంటి యజమానులు తాళాలు వేసిన వైనాన్ని కూడా చూడాల్సిన విపత్కర పరిస్థితి ఏర్పడింది. ఇవికూడా ప్రభుత్వ గురుకులాలే. వీటిని సంరక్షించాల్సిన అవసరంఉంది. అంతేకాదువీటిని కూడా సమీకృత గురుకులాలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని గుర్తించాలి. గతప్రభుత్వం రాష్ట్రంలో ఐదువేల పాఠశాలలు మూసివేశారని వెల్లడించింది. వీటిని పునఃప్రారంభించి గ్రామీణ పేదవిద్యార్థులందరికీ విద్యను అందించాలి. అంతేకాదు పాఠశాల విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలెన్నో అపరిష్కృతంగాఉన్నాయి. అయిదు డి.ఎ.ల బకాయిలు ఇవ్వాలి. పి.ఆర్.సి ప్రకటించాలి. ప్రైవేట్ కళాశాలలకు ఫీజురీయింబర్స్‌మెంట్ సంవత్సరాలుగా చెల్లించలేని కారణంగా వారుఆందోళన ఆరంభించారు. ఇలా ఎన్నోసమస్యలు పరిష్కరించాలి. అందుకు అవసరమైన నిధులు సమకూర్చాలి. ప్రభుత్వపాఠశాలలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుండా సమీకృత గురుకులాల్ని నెలకొల్పితే ప్రభుత్వపాఠశాలలో అభ్యసిస్తున్న పేద విద్యార్థులెందరినో పస్తులపాల్జేసి కొందరికిమాత్రం పంచభక్షపరమాన్నం వడ్డించినట్టుగా ఉంటుంది. సమీకృత గురుకులాలకు ఎదురయ్యే ప్రతిబంధకాలలో అతి ముఖ్యమైనది ఆర్థికవనరుల ఏర్పాటు, ప్రస్తుతం ప్రారంభించిన 28 పాఠశాలలకు రూ. 3,500 కోట్లు అవసరం ఉంటుంది. అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున విస్తరిస్తే 119 పాఠశాలలకు రూ.14,875కోట్ల వ్యయం చేయాల్సి ఉంటుంది. ఇంకా భూమి ధరకల్పితే రాష్ట్ర విద్యా బడ్జెట్ రూ.21,292కోట్ల కన్నా అధికంగా వ్యయంచేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వానికి అధికభారమే అవుతుంది. సమీకృత గురుకులాల్లో ఒక్కోదానిలో 2500మంది విద్యార్థులకు ప్రవేశం కల్పించనున్నట్టు, నిర్మాణాలు, వసతి సౌకర్యాలు సమకూర్చనున్నారు. ఒక్కోనవోదయ పాఠశాలలో విద్యార్థులసంఖ్య కేవలం 550 మాత్రమే దానికి300 ఎకరాల భూమికేటాయించారు. 500 మంది విద్యార్థులతో గురుకులాల్ని నిర్వహించలేక భోజనం బాగాలేదని, వసతిసౌకర్యాలు సక్రమంగా లేవని విద్యార్థులు తరచుగాఆందోళన చేయడాన్ని మనం చూస్తూనే ఉన్నాం. ఆవాస విద్యాలయాలు 2500 మందితో నిర్వహించడం దుర్లభం పలుసమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముంటుంది. దీనిపై రాష్ట్రప్రభుత్వం పునరాలోచన చేయాల్సిన అవసరం ఎంతైనాఉన్నది. ఈ గురుకులాలు రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడానికి తోడ్పడుతుందని భావిస్తే ఆశాభంగమే అవుతుంది. 28పాఠశాలలు ప్రారంభిస్తే అది కేవలం70వేలమంది విద్యార్థులకు, అసెంబ్లీ నియోజక వర్గానికి ఒక పాఠశాల చొప్పున విస్తరిస్తే ప్రభుత్వ పాఠశాలల్లోగల 143 మిలియన్ల విద్యార్థుల్లో కేవలం2,97,500 మంది ఎంపిక చేయబడిన పేద విద్యార్థులకు తోడ్పడుతుంది. అవసరమైన ఆర్థికవనరులు ఏర్పాటు చేసుకొని సమీకృత గురుకులాల్నివిజయ వంతంగా విస్తరించి కొనసాగించగలిగితే తెలంగాణలో పాఠశాల విద్యార్థులకు కుల, మత, భాష, లింగ ఆర్థిక వ్యత్యాసాలు సామాజిక స్థాయి, భౌతిక మానసిక విభేదాలు లేకుండా అందరికీ ఒకే రకమైన విద్యావిధానాన్ని కొనసాగించే అవకాశముంటుంది. ●

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్ ఆర్గనైజ్డ్ సెక్టార్ వర్కర్స్, ఎంప్లాయిస్ కాంగ్రెస్ విభాగ చైర్మన్‌గా కృష్ణారెడ్డి

**దర్శి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గానికి చెందిన కైపు వెంకటకృష్ణారెడ్డిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అన్ ఆర్గనైజ్డ్ సేకార్ట్ వర్కర్స్, ఎంప్లాయిస్ కాంగ్రెస్ విభాగానికి చైర్మన్‌గా నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ బాధ్యతను, నమ్మకాన్ని తన మీద పెట్టిన కాంగ్రెస్ నాయకత్వానికి, ముఖ్యంగా పీసీస అధ్యక్షురాలు వైఎస్ షర్మిలారెడ్డికి కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ వర్కర్స్, ఎంప్లాయిస్ కాంగ్రెస్ విభాగం సర్వతం గుర్తించాల్సిన ఒక ముఖ్యమైన విభాగంగా ఉంది. దేశంలో పెద్ద సంఖ్యలో అసంఘటిత రంగం కార్మికులు ఉన్నారు. వారి హక్కులు, సంక్షేమం గురించి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక శ్రద్ధ చూపుతూనే ఉంది. అన్‌ఆర్గనైజ్డ్ సెక్టార్ కార్మికులు అనేక సామాజిక, ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నారు. వారిని సంఘటితంగా నిలబెట్టే వారి హక్కులు సాధించుకోవడం, వారికి అవసరమైన ప్రభుత్వ సాయం అందించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా పెట్టుకుంది.

ప్రకాశం
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త






## మానవత్వం చాటుకున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

**బల్లికురవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరోసారి మానవత్వాన్ని చాటుకున్నారు. మంగళవారం అధికారిక కార్యక్రమం నిమిత్తం క్యాంపు కార్యాలయం నుంచి ఒంగోలుకు వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలో త్రోవగుంట వంతెనపై గుర్తు తెలియని వాహనం బైకును ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న ఓ వ్యక్తిని చూసిన మంత్రి వెంటనే తన కాన్వాయ్ ను ఆపారు. హుటాహుటీన ఘటనా స్థలానికి వెళ్లి క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. గాయపడిన వ్యక్తి బల్లికురవ మండలం అంబడిపూడి గ్రామానికి చెందిన కొవ్వూరి కోటేశ్వరరావుగా గుర్తించారు. వెంటనే అంబులెన్స్ పిలిపించి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కిమ్స్ డాక్టర్లకు ఫోన్ చేసి, యాక్సిడెంట్ వివరాలు తెలిపి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు. మంత్రి గొట్టిపాటి ఔదార్యం పట్ల మండలంలోని అంబడిపూడి గ్రామ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మచిలీపట్నం వైద్యకళాశాలకు పింగళి వెంకయ్య పేరును ఖరారుచేసిన ఏపి ప్రభుత్వం

### - ధన్యవాదాలు తెలిపిన ద్రావిడ దేశం కృష్ణారావు

**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, జాతీయ పతాకాన్ని రూపొందించిన పింగళి వెంకయ్య పేరును మచిలీపట్నం వైద్యకళాశాలకు పెట్టే విధంగా సోమవారం ఉత్తర్వులు జారీచేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి జై శ్రీకృష్ణ బిసి సమితి వ్యవస్థాపకులు ద్రావిడదేశం కృష్ణారావు ఒక ప్రటనలో ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన ఒక నాలుగు నెలల కాలంలోనే ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేయడమే గాక, ఇటీవల బుడమేరు వరదల వల్ల ఏర్పడిన విపత్కర పరిస్థితులను సైతం యుద్ధ ప్రాతిపదికన అధిగమించి మళ్ళీ అతి తక్కువ కాలంలోనే ఆ ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు ఏర్పడటానికి కృషిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సేవలను కొనియాడారు. అదే విధంగా మరుగునపడ్డ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను నేటితరం యువత తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవడం ఎంతో అభినందనీయమని కృష్ణారావు తెలిపారు.

## నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ చెస్ చాంపియన్స్

**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**



జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి చెస్ కాంపిటీషన్‌లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించిన స్థానిక లాయర్‌పేటలోని నారాయణ సిఓ అండ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు చెస్ కాంపిటేషన్‌లో జయకేతనం ఎగురవేశారు. అందుకుగాను ప్రిన్సిపాల్ సయ్యద్ నాగూర్‌వలి, ఎజిఎం పెద్దిరెడ్డి చెస్‌లో గెలుపొందిన కె కౌశిక్ ఒలంపియాడ్, కె రితిక సిఓ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చదువులు, ర్యాంకులుతో పాటు క్రీడల్లో కూడా తమదైన ముద్ర కలిగి ఉంటూ, విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని తెలియజేస్తూ గెలుపొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చదువులు, ర్యాంకులుతో పాటు క్రీడల్లో కూడా తమదైనముద్ర కలిగి ఉంటూ, విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి ఎంతగానో కృషిచేస్తుందని తెలియజేస్తూ గెలుపొందిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అభినందించారు.

## చెస్, యోగ రాష్ట్ర క్రీడలకు ఎంపికైన పలువురు విద్యార్థులు

**ఒంగోలు టౌన్, ప్రభాతవార్త**




అండ్ 14, అండర్ 17 బాల,బాలికల పాఠశాలల క్రీడ సమాఖ్య చెస్, యోగ జిల్లా జట్ల ఎంపికలు డిఇఓ ఆదేశాల మేరకు ఒంగోలు మినీస్టేడియంలో మంగళవారం జరిగాయి. ఎస్‌జిఎఫ్ సెక్రటరీ హాజిరబేగం ఆధ్వర్యంలో ఈ ఎంపికలు నిర్వహించారు. ఈ సెలెక్షన్‌లో ఎంపికైన చెస్ క్రీడాకారులు బాపట్ల, సత్యసాయి జిల్లాలో, యోగాలో ఎంపికైన క్రీడాకారులు నెల్లూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారు. ఈ సెలెక్షన్ కార్యక్రమంలో పిడి పిఇటి అసోసియేషన్ కార్యకర్త వై శీనయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు, జిల్లా వ్యాప్తంగా సుమారు 400 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సెలెక్షన్‌లో ఎంపికైన వారిలో బత్తిన అభినందన్ ఒంగోలు, కొల్లి నిర్మల్ జెస్టీస్ కందూరు, ఇత్తడి అభినాష్ ఉప్పలపాడు, గురజాల ప్రసన్నకుమార్ గణపవరం, రాచగొర్ల యల్లశివరాజు గణపవరం, కుక్కల కౌషిక్‌రెడ్డి ఒంగోలు కు చెందిన విద్యార్థులు ఉన్నారు.

## వేటపాలెం సారస్వత నికేతనం గ్రంథాలయాన్ని సందర్శించిన నిమ్మగడ్డ

**చీరాల, అక్టోబర్ 2, ప్రభాతవార్త**



వేటపాలెంలో గల ప్రముఖ గ్రంథాలయం సారస్వత నికేతనంను మాజీ ఎన్నికల కమీషనర్ , అడ్మినిస్ట్రేటీవ్ సిబ్బంది కాలేజ్ ఆఫ్ఇండియా డైరక్టర్ జనరల్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ సందర్శించారు. ఈసందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ గ్రంథాలయం నందు వదిలి వెళ్లిన వారి చేతి కర్రను స్పృశించి ఎంతో సంతోషంగా ఉందన్నారు. లైబ్రరీలో పుస్తకాల భద్రత గురించి తెలుసుకున్నారు. సెక్రటరీ పల్లపోతు వెంకట్, లైబ్రేరియన్ వల్లి గ్రంథాలయ చరిత్రను, విశిష్టతను తెలియజేశారు. వారు సందర్శకుల పుస్తకంలో రాస్తూ స్వాతంత్ర్య ఉద్యమం కళ్ళకు కట్టినట్లు చూపుతున్నదిఈ గ్రంథాలయం. అదే విధంగా గాంధీ లాంటి మహానుభావులు యొక్క రాత వారు ఇచ్చినటువంటి చేతి కర్ర భద్రపరుచుటలో చూపినటువంటి శ్రద్ధ చాలా గొప్ప విశేషం. అదే విధంగా గ్రంథాలయ కమిటీని ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. తన జీవితంలో ఈ యొక్క గ్రంథాలయ సందర్శన అనేది మరువ లేని ఘట్టం అని వ్రాశారన్నారు. మొట్టమొదటి సారిగా వేటపాలెం విచ్చేసిన సందర్భంగా పట్టభద్రుల సంఘం వారు రమేష్‌ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పత్తి వెంకట సుబ్బారావు, కార్యదర్శి సుంకర ప్రసాద్,సహాయ కార్యదర్శి నాగాం జనేయులు, రామ సుబ్బారావు, నున్నా శివప్రసాద్‌రావు, కాకరపర్తి చంద్రమోహన్, రావి మస్తాన్‌రెడ్డి,రామకృష్ణ, మురళీ కృషణ, నాసిక వీరభద్రయ్య,శ్రీనివాసరావు, పోతురాజు, రామారావు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది






**- రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, కలెక్టర్, ఎమ్మెల్యేలు**

**- జడ్పీ సమావేశంలో పాల్గొన్న బూచేపల్లి వెంకాయమ్మ**

**ఒంగోలు, ప్రభాతవార్త**

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి పేర్కొన్నారు. మంగళవారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వెంకాయమ్మ అధ్యక్షతన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఒంగోలు, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు, దర్శి,, కందుకూరు ఎమెమల్యేలు దామచర్ల జనార్దన్‌రావు, కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అశోక్‌రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ తదితరులు పాల్గొన్నారు .ఈ సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ ఉద్యాన శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, గృహ నిర్మాణ శాఖ, విద్యుత్ శాఖ తదితర శాఖలకు సంబంధించిన అజెండా అంశాలపై చర్చించగా, పలువురు జడ్పీటీసీ, ఎంపీపీలు, పల సమస్యలను మంత్రులు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ సభ్యులు ప్రస్తావించిన సమస్యలన్నింటిని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అర్హత కలిగిన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలన చేసి సంక్షేమ ఫలాలు నిజమైన లబ్దిదారునికి అందులా పని చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది. మంత్రి స్వామి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా అంటు వ్యాధులు ప్రబల కుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే వ్యవసాయ శాఖకు సంబంధించి భారీ వర్షాల కారణంగా నష్టపోయిన పంట వివరాలను క్షేత్ర స్థాయిలో అంచనాలు తయారు చేయాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. ఆసుపత్రుల్లో కాన్పుల శాతం పెరిగేలా చూఆలన్నారు. 200 కోట్ల రూపాయలకు పైగా సీసీ రోడ్లు, సైడు కాలువలు, క్యాటిల్ సెడ్స్ తదితర పనులను పెద్దఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన అంగన్‌వాడీ భవనాలు, సైడు కాలువల నిర్మాణాలకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ ఇరిగేషన్ కెనాల్స్‌లో జంగిల్ క్లియరెన్స్ చేయడంతో పాటు నగర పంచాయతీల్లో విలీనమైన పంచాయతీల్లో ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో అంబులెన్స్ ఉందని, అయితే డ్రైవర్ లేరని డ్రైవర్ నియామకం చేపట్టాలన్నారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతంలో భూగర్భ జలాల మట్టం గణనీయంగా తగ్గిపోయయాని, భూగర్భ జలాల మట్టం పెరిగేలా నీటి సంరక్షణకు పెద్ద ఎత్తున చెక్ డ్యాంల నిర్మాణాలు చేపట్టాలని, చేపట్టిన చెక్ డ్యాం పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులను సకాలంలో అందించేలా వ్యవసాయాధికారులు చర్యలు చేపట్టాలన్నారు. దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగాదర్శి నియోజకవర్గంలో పంటలు దెబ్బతిన్నాయని, ఏ ఒక్క రైతు నష్టపోకుండా నష్టం అంచనాలను వేయాలన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడారు. తొలుత ఇటీవల మరణించిన గుడ్లూరు జడ్పీటీసీ సభ్యులు బాపిరెడ్డి మృతి పట్ల సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ చిరంజీవి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

### ఏ ముఖ్యమంత్రి చేయని పనులు జగన్‌మోహన్‌రెడ్డి చేశారు

**- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి ఫైర్**



గత వైసీపీ ప్రభుత్వ పాలనపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం జడ్పీసమావేశంలో పాల్గొనేందుకు వచ్చిన గొట్టిపాటి విలేకర్లతో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో శాంతి భద్రతలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయని దుర్మార్గపు పనులు గత ఐదేళ్లలో జగన్‌మోహన్‌రెడ్డి చేశారని విమర్శించారు. అందుకే ప్రజలు వైసీపీని 11 సీట్లకే పరిమితం చేశారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాత ఐదు నెలల్లోనే శాంతిభద్రతలు పటిష్టం చేస్తున్నామని ఆయన వెల్లడించారు. వైసీపీ హయాంలో ముంబై సినీ నటి జపానిని ఎలా హింసించింది. కొందరు వైసీపీ పెద్దల ప్రోద్భలంతో దానిపై విచారణ జరిపి కొందరిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో శాంతిభద్రతలు పూర్తి స్థాయిలో విఫలమైన్నట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆయన పేర్కొన్నారు. ఎనర్జీ రంగంలో కూడా పెను మార్పులు తీసుకువస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ టీమ్ సెలక్షన్స్

**వేటపాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



సెయింట్ ఆన్స్ కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల పోటీలతో పాటు యూనివర్సిటీ మ్ సెలక్షన్స్ నిర్వహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఆదేశాలతో యూని వర్సిటీ ఉత్తర్వుల మేరకు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయులు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టైక్వాండో పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ ఫిజికల్ డైరక్టర్ ఇంటర్ కాలేజీ టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జీపీ రాజు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తమ కళాశాలలో విద్యతో పాటు క్రీడల్లో విద్యార్థులకు ప్రోత్సాహం లభిస్తుందని తెలిపారు. ఇటీవల జరిగిన క్రీడల్లో తమ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో సెలెక్ట్ అవడం జరిగిందన్నారు. తమ కళాశాల ఎంబీఏ విద్యార్థి ఖాజావలి కామన్ వెల్త్ క్రీడల్ల గోల్డ్ మెడల్ సాధించడం జరి గిందన్నారు. అనంతరం రూరల్ సీఐ శేషగిరిరావు మాట్లాడుతూ స్పోర్ట్స్ లో పాల్గొనే విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని కలిగి మనోధైర్యంతో ఉంటారన్నారు. స్పోర్ట్స్ సర్టిఫికేట్స్ పొందిన వాళ్లకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. డాక్టర్ జీపీ రాజు మాట్లాడారు. గతంలో స్పోర్ట్స్ అండ్ వెల్నెస్ కింద విద్యార్థులకు 0.5 క్రెడిట్స్ ఇవ్వడం జరిగిందని, ఈ సంవత్సరం నుంఇ 1.5 క్రెడిట్స్‌గా పెంచబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్‌వి రమణమూర్తి, వివిధ విభాగాధికారులు, జేఎన్టీయూ యూనివర్సిటీ కోచ్ బి.ధనేశ్వరరావు, టైక్వాండో ఇన్‌స్పెక్టర్ ఎన్.తులసి, జిల్లా టైక్వాండో అసోసియేషన్ సయ్యద్ సలా ఉద్దిన్, షేక్ అబ్దుల్ సలాం, ముఖేష్, ఏ.అఖిల్ పరిశీలకులుగా పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం..

# వ్యాధులతో ప్రజలు సతమతం



- *ఎక్కడి చెత్త అక్కడే.. ఎక్కడ మురుగు అక్కడే*
- *వ్యాపిస్తున్న దోమలు*
- *దోమల నివారణకు చర్యలు శూన్యం*
- *అట్టపెట్టలకే పరిమితమైన ఫాగింగ్ యంత్రాలు*
- *విజృంభిస్తున్న డెంగ్యూ, మలేరియా*
- *పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్న శాఖాధికారులు*
- *అవగాహన కార్యక్రమాలు చేపట్టకుండా వైద్యశాలలకే పరిమితమైన వైద్య సిబ్బంది*
- *జిల్లా స్థాయి అధికారులైనా స్పందిస్తారా..?*

**అర్ధవీడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

అర్ధవీడు మండలంలోని పలు పంచాయతీ కార్యాలయాలకు సరఫరా చేసిన ఫాగింగ్ యంత్రాలు ఎక్కడా ఉపయోగించుకుండా అట్టపెట్టలకే పరిమితమయ్యాయి. వీటిని ఉపయోగించుకోవడానికి నిధులు లేకపోవడంతో వేల విలువ చేసే ఫాగింగ్ యంత్రాలు సచివాలయంలో అట్టపెట్టలలో దర్శనమిస్తున్నాయి. ప్రతి గ్రామంలో గంట పాటు పిచికారి చేసేందుకు ఫాగింగ్ యంత్రానికి



ఒక లీటరు పెట్రోల్ 4 లీటర్ల డీజిల్ అవసరం. ఆ చొప్పున ప్రతి పంచాయతీకి రూ.15వేలు ఖర్చు అవుతుంది. వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగిస్తే కొద్ది శాతమైన దోమల బెడద తప్పదని ప్రజలు వాపోతున్నారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్నప్పటికి సంబంధిత శాఖ అధికారులు మాత్రం స్పందించడం లేదు. మండలంలో పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అధ్వాన్నంగా ఉండటంతో దోమలు స్వైర విహారం చేస్తున్నారు. పారిశుధ్య లోపంతో దోమలు ప్రబలి ప్రజలు డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలతో సతమతమవుతున్నారు. దోమల నివారణకు చర్యలు చేపట్టిన దాఖలాలు లేవని ప్రజలు అంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి అట్టపెట్టలకే పరిమితమైన ఫాగింగ్



యంత్రాలను ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు. అర్ధవీడు మండలంలోని కొత్తూరు గ్రామంలో ప్రధాన రహదారులు చెరువులను తలపిస్తూ బురదమయంగా మారిన ప్రదేశంలో అతి సమీపంలో గృహాలు ఉన్నందున వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పారిశుధ్య పనులు చేపట్టడానికి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి రూ.10 వేలు ఇస్తున్నప్పటికి చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. కాలువలలో మురుగునీరు పేరుకుపోవడంతో దోమల వ్యాప్తి చెంది అంటు వ్యాధుల భారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో శిబిరాలు ఏర్పాటు చేయాలని సర్వత్ర కోరుతున్నారు. ఒక పక్క ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం మరోవైపు పారిశుధ్య లోపంతో ప్రజలు సతమతమవుతున్నారు. అర్ధవీడు మండలంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో నారాయణపల్లె గ్రామం వెళ్లే దారిలో మురుగు కాలువ చెత్త చిందరవందరగా పడి ఉంది. సంబంధిత శాఖ వారు ఇప్పటికైనా స్పందించి మురుగులో నుంచి చెత్తను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు. స్థానిక సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడంతో జిల్లా స్థాయి ఉన్నతాదికారులకైనా స్పందించి పారిశుధ్య చర్యలు చేపట్టేలా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**వైద్య ఆరోగ్య సిబ్బంది మాత్రం వైద్యశాలలకే పరిమితంః**

మండలంలోని ఆరోగ్య సిబ్బంది ఆయా గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు సూచించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశించినప్పటికి వారు మాత్రం వైద్యశాలలకే పరిమితమవుతున్నారు.



## టిడిపి సభ్యత్వంతో ప్రతి ఒక్కరికి భరోసా - 5లక్షల ప్రమాద భీమా

### - గూడూరి ఎరిక్షన్‌బాబు

**యర్రగొండపాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మంగళావారం ఈనెల 26 నుండి జరగబోయే సభ్యత్వ నమోదు డ్రైవ్ గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హాజరైనారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ సభ్యత్వ 100రూపాయలతో నమోదు చేసుకుంటే 5లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందని, ఎవరైనా ప్రమాదంలో చనిపోయినచో మట్టి ఖర్చుల కింద 10వేలు తెలుగుదేశంపార్టీ అందజేస్తుందని ఆయన తెలిపారు. ప్రతి ఒక్క టిడిపి కార్యకర్త వారి కుటుంబ సభ్యులకు ఈ సభ్యత్వం తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 5మండలాల టిడిపి మండలపార్టీ అధ్యక్షులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇన్‌చార్జిలు, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం రోడ్డు అడుగడుగునా గుంతలు

- పట్టించుకోని నాయకులు, అధికారులు
- వర్షానికి మరింతగా దెబ్బతిన్న రోడ్డు
- రోడ్డు పోడువునా పెద్ద పెద్ద గుంతలు

**యర్రగొండపాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



య ర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రం నుండి త్రిపురాంతకం, వినుకొండ, గుంటూరు, నరసారా వుపేట, విజయవాడ, వెల్లు రహదారి పరిస్థితి ఆధ్వానంగా ఉంది. ఈ రహదారిపై ప్రయాణమంటే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. ముఖ్యంగా రోడ్డు మధ్యలో తారు, కంకర లేచిపోయి పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వర్షం పడినప్పుడు, రాత్రి సమయాల్లో వాహనదారులు నానాఅవస్థలు పడుతున్నారు. ద్వివ్చక్ర వాహనాలు గుంతల్లో దిగడంతో అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గ నుండి ప్రతి రోజు ఆర్టిసి బస్సులు, ద్విచక్రవాహనలు, డిగ్రికాలేజి విద్యార్దులు, రాకపోకలు సాగిస్తుంటారు ఇటీవల కురిసిన వర్షలకు పెద్ద గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉన్నా అధికారులు, ప్రజాప్రతి నిధులు చూస్తు ఈ రహదారి పై వెళ్లుతున్నారే తప్ప ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

## కాశికుంట తాండలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**యర్రగొండపాలెం, అక్టోబర్22, ప్రభాతవార్త**



య ర్రగొండపాలెం మండలంలోని మురారిపల్లె, కాశికుంటతండా గ్రామాలలో మంగళవాం వ్యవసాయఅధికారుల ఆధ్వర్యంలో పొలంపిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వాహించారు. ఈ కార్యక్రమాంలో డి.ఆర్.సి. వ్యవసాయ అధికారి వివి శేషమ్మ, మండల వ్యవసాయ అధికారి వి.శేషారెడ్డి, ఉద్యానశాఖ అధికారి పి.ఆదిరెడ్డి ఆయా గ్రామ రైతులతో కలిసిపొలాలను పరిశిలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రత్తి పొలంలో తెల్లదోమ మరియు పచ్చదోమ ఆశించటం జరిగినది అని తెలియజేసి నివారణ చర్యలు రైతులకు వివరించారు. మిరప పంటలో పై ముడత ఉందిఅని రైతులకు వివరించారు. ముందస్తు చర్యల్లో భాగంగా మిరప నాశించు తెల్లదోమ, పచ్చదోమ, నివారణకు పసుపు బ్లూజిగురు అట్టలను ఎకరాకీ పది చొప్పున వాడవలెనని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాశికుంట తండ, సర ్పంచ్ యం.శాంతి బాయ్, మాజీ యంపిపి యం.మంత్రునాయక్, ఏఈఓ యల్.మాల్యాద్రిరెడ్డి, పెరికల్చర్ టి.ఎ.నిమ్మయ్య, ఎంఐఎవో రామయ్య, విఏఎలు దనేశ్వర్ నాయక్, స్వాతిభాయ్ రైతులు పాల్గొన్నారు.

## జాబ్ మేళా నిర్వహణలో 22 మందికి ఉద్యోగాలు

**మార్కాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**




స్కిల్ డవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ ఒంగోలు వారి ఆధ్వర్యంలో స్థానిక ఎన్ఏసీ శిక్షణ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా కార్యక్రమం ద్వారా 22 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు నిర్వాహక ఇన్‌ఛార్జి ఫిరోజ్ గాంధీ తెలిపారు. ఇన్నొవా సోర్స్, ఎస్బీఐ కార్డ్స్, నవభారత్ ఫర్టిలైజర్స్, కల్లం టెక్స్‌టైల్స్ కంపెనీలు హాజరు కాగా ఎస్ఎస్‌సీ, ఇంటర్, ఐటీఐ, ఫిట్టర్, ఎలక్ట్రిషియన్, డిగ్రీ అర్హత కలిగిన యువతీ యువకులు 82 మంది హాజరు కాగా అందులో 22 మందికి ఉద్యోగ అవకాశాలు లభించినట్లు తెలిపారు. ఎంపిక కాబడిన అభ్యర్థులకు 12500 నుండి రూ.20వేల వరకు పనితీరు ఆధారంగా ఆకర్షణీయమైన ప్రోత్సాహకం ఇవ్వడం జరుగుతుదని ఫిరోజ్ గాంధీ వివరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉపాధి కార్యాలయం నుండి డి.రమేష్ బాబు, వినోద్‌లు పాల్గొన్నారు.

## ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి

**మార్కాపురం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండల పరిధిలో నిర్వహిస్తున్న ఆధార్ క్యాంపులను ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి వై.భాగ్యవతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 22వ తేదీ రాయవరం-2, మాల్యవంతులు పాడు, 23వ తేదీ పెద్ద యాచవరం, కొండపల్లి, 24వ తేదీ రామచంద్రాపురం, నికరంపల్లి, 25వ తేదీ నాగులవరం, నాయుడుపల్లి గ్రామాల్లో ఆధార్ క్యాంపు సెంటర్లను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## పద్మాపురం, చోడవరం గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**వెలిగండ్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**




వెలిగండ్ల మండలంలో పద్మాపురం, చోడవరం గ్రామాల్లో వ్యవసాయశాఖ వారి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఏహెచ్ఓ ఆర్.హనుమాన్ సాహెబ్, హెచ్ఓ ఎం.అంజలిబాయి, ఏపీఎంఐపీ పి.సత్యప్రసాద్, ఎంఓఏ, వీఏఏలు పాల్గొన్నారు. ప్రస్తుతం అధిక వర్షాల వలన వివిధ పంటలలో రైతులు చేయాల్సిన జాగ్రత్తలు వివరించారు. కంది, సజ్జ పంటలలో వర్షపు నీరు నిల్వకుండా పొలం నుండి నీరు తీసివేయాలని, వర్షం తగ్గిన వెంటనే పొటాషియం నైట్రేట్ 10 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున ఎకరాకు 200 లీటర్లు పిచికారి చేసుకోవాలి. సజ్జ పంట కోసిన పైరులో గింజ మొలక రాకుండా, పాడుకాకుండా వర్షాలు తగ్గిన వెంటనే కంకులపై ఉప్పు ఒక లీటరు నీటికి 60 గ్రాములు ప్రకారం కలిపి పిచికారి చేయాలి. వరిలో అగ్గి తెగులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున నివారణకు ట్రైకోజోల్ 0.6 గ్రాములు లీటరు లేదా కాసుమైసిన్ 2 మి.లీ ప్రకారం పిచికారి చేయాలన్నారు. హార్టికల్చర్, వెటర్నరీ, ఏపీఎంఐపీ అధికారులు ప్రస్తుతం అమలులో ఉన్న పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత ఆంజనేయులుకు పలువురు ఘన నివాళులు

**సంతనూతలపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

సంతనూతలపాడులోని ఎస్టీ కాలనీలో అనారోగ్యంతో మృతి చెందిన టీడీపీ నేత పూనూరి ఆంజనేయులుకు మంగళవారం పలువురు టీడీపీ నాయకులు ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ తన్నీరు శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ రంపతోటి అంకారావు, మండల తెలుగు అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, టీడీపీ నాయకులు పి.ఇంద్రబాబు, కే.ఆంజనేయులు, కే.అంకమ్మరాజు, మద్దిరాల సుబ్బారావు, కే.నరసింహ, మద్దిరాల శ్రీనివాసరావు, మాజీ మండల టీడీపీ అధ్యక్షులు చెరుకూరి శ్రీనివాసరావు, తదితరులు ఆంజనేయులుకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



## సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

### - మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

కనిగిరి మున్సిపాలిటీలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందువల్ల వాతావరణ మార్పులతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. పట్టణంలోని ఇందిరా కాలనీలో మంగళవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా సచివాలయ సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ పర్యటించి వ్యాధుల పట్ల స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఇళ్లల్లో, పరిసర ప్రాంతాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉండటం వల్ల దోమల లార్వా వృద్ధి చెంది దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. దోమకాటు వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో మురుగునీటి నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రపరిచి శానిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని సచివాలయ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఇందిరా కాలనీలోని లోతట్టు నివాసాల్లో వర్షపు నీరు చేరుతూ ఇబ్బందులు పడుతున్న వారిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ .. వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అరుణోదర్, డాక్టర్ నాయబ్ రసూల్, శానిటరీ కార్యదర్శి రహంతుల్లా, మేస్త్రీ సుధాకర్, మోడీ తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలు

**కనిగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



పీసీపల్లి మండలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లో గ్రామసభలను ఈనెల 23నుంచి నవంబర్ 12వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ సీహెచ్ ఉష ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23న పిచ్చిగుంటపల్లి, 24న గోసిగుండాల, 26న చౌటగోగులపల్లి, 29న పెదవరిమడుగు, నవంబర్ 5 మర్రికుంటపల్లి గ్రామ సచివాలయం, 6న ముద్దపాడు, నవంబర్ 8న తలకొండపాడు, 12న మారెళ్ళ గ్రామాల్లో గ్రామసభలు జరుగుతాయని రీసర్వే జరిగిన గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ తెలియజేశారు.

## నివాస ప్రాంతాల మధ్య మద్యం షాపును తొలగించాలని ఎమ్మెల్యే ఉగ్రకు వినతి

**కనిగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



కనిగిరి ఆర్టీసీ డిపో కనకపట్నం దగ్గర నివాస ప్రాంతాలు ఉన్న చోట ఏర్పాటు చేసిన మద్యం షాపును తొలగించాలని మంగళవారం కనకపట్నంకు చెందిన మహిళలు ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డికి క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మద్యం షాపు ఉండటం వల్ల స్థానిక మహిళలు బాలికలు చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వాపోయారు. కావున మద్యం షాపును తొలగించాలని కోరారు.

## గుడిపాడు, తాళ్లూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**కనిగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



కనిగిరి మండలం గుడిపాడు, తాళ్లూరు రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి పి.జోత్స్నదేవి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో జ్యోతి మాట్లాడుతూ పొలాలను పరిశీలించారు. ఎండు తెగులు ఎక్కువ రావడానికి అవకాశం ఉందని, కాబట్టి రెండు తెగులు నివారణకు 1 గ్రాము కార్బండిజమ్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ జి.లక్ష్మి, వ్యవసాయ సహాయకులు జీవీ సుబ్బారావు, ఎంపీఈఓ యోగేశ్వరి, గ్రామ పశుసంవర్ధకశాఖ సహాయకులు ఎం.కృష్ణ కిరీటి, వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలు, సౌకర్యాలపై పరిశీలన

**కనిగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో పేద ప్రజలకు అందుతున్న వైద్య సేవలు సౌకర్యాలపై కేంద్ర ప్రభుత్వం వైద్య కమిటీ సభ్యులు అధికారి జి.వరుణ్ విజయ్ మంగళవారం ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అన్ని పరిశీలించారు. మెరుగైన సౌకర్యాలు కోసం చేయాల్సిన పనులను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటసుబ్బయ్య, ఎస్ఓ ప్రసాద్‌బాబు, డీపీఏ సుబ్బలక్ష్మి, డిప్యూటీ డీఎంహెచ్ఓ ఎస్.సృజన, అబ్దుల్ కలాం తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికుల భద్రతే ఆర్టీసీకి ముఖ్యం

### - డిపో మేనేజర్ సయనాబేగం

**కనిగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



కనిగిరి డిపోలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిపో మేనేజర్(ఎఫ్ఏసీ) మహమ్మద్ సయనాబేగం బుధవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె సంస్థలో తిరుగుతున్న బస్సు సర్వీస్‌ల గురించి అలాగే ప్రయాణికులకు అందించే సౌకర్యాల గురించి వివరించారు. ప్రయాణికులకు మంచి సౌకర్యాలు అందించడానికి విలేకర్ల నుండి సలహాలు తీసుకోవడం జరిగింది. ప్రయాణికులకు కనిగిరి నుండి ఒంగోలుకు అదనపు సర్వీస్‌లు తిప్పాలని, మంచినీటి సౌకర్యం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని సూచించారు. ఉన్నత అధికారులకు విషయాలు తెలియపరిచి డిపో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యల గురించి అడుగగా ప్రమాదాల నివారణకు, ప్రయాణికులకు ఉద్యోగుల భద్రతకు సంస్థ చేపట్టిన చర్యల గురించి ఆమె వివరించారు. అలాగే స్పెషల్ హైయర్ సర్వీసుల గురించి వివరిస్తూ కార్తీక మాసంలో భక్తుల సౌకర్యార్థం కనిగిరి డిపో నుండి పంచారామాలు అమరావతి, పాలకొల్లు, భీమవరం, ద్రాక్షారామం, సామర్లకోటకు సర్వీస్‌లు కల్పించామని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నవంబర్ నెలలో ప్రతి ఆదివారం పంచారామాలకు, అరుణాచాలం కు కనిగిరి నుండి ప్రత్యేకంగా బస్సులు నడుపుతున్నట్లు తెలియజేశారు. అలాగే శుభకార్యాలకు పెళ్లిళ్లకు తక్కువ ఖర్చుతో మెరుగైన సౌకర్యాలతో బస్సులు అద్దె ప్రాతిపదికపై ఇవ్వబడునని తెలిపారు .ఈ కార్యక్రమంలో విలేకర్లతో పాటు ఆర్టీసీ ఆఫీస్ సూపరింటెండెంట్ రాణి పాల్గొన్నారు.

## వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి

**వేటపాలెం, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



వేటపాలెం మండలంలోని వేటపాలెం-3, దేశాయిపేట-3 రైతు సేవా కేంద్రాల పరిధిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథ్ మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం దోహదంచేస్తుందన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక పంట దిగుబడినిచ్చే పద్ధతల గురించి వివరించారు. అదే పంటలను పరిశీలించి పంటల్లో వచ్చే తెగులు వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వీఏఏ మనీషా, శివ, నాగబాబు, దేశాయిపేట రైతులు పాల్గొన్నారు.

## పంట మార్పిడి వల్ల అధిక ప్రయోజనాలు :వ్యవసాయాధికారి రఫిక్

**రాచర్ల, అక్టోబరు 22 ప్రభాతవార్త :**



రైతులు పంట మార్పిడి చేయడం వల్ల అధిక ప్రయోజనం కలుగుతుందని మండల వ్యవసాయశాఖాధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని ఎడవల్లి, సోమిదేవిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయన రైతులతో కలిసి సాగులో ఉన్న వరి కంది, పొగాకు, మిరప పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ పంటలు ప్రస్తుతం ఒక దశలోకి వచ్చాయని ఈ దశలోనే పురుగు ఆశించే స్థితి తెగుళ్ళు సోకే పరిస్థితి కలుగుతుందని కాబట్టి రైతులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంటలకు సోకే తెగుళ్ళు పురుగు నివారణకు వ్యవసాయ శాఖాధికారులు సూచనలు పాటించి అవసరమైన మందులను వాడాలని తెలిపారు. కందిపంట కళ్ళేపూత దశలో ఉందని మారుక మచ్చ పురుగు, లద్దె పురుగు, ఆకు పూత పిందె కాయలలో గూడు కట్టుకుని లోపలే ఉండి విత్తనాలు తిని కాయలు డొల్లగా చేస్తాయని తెలిపారు. వాటి నివారణకు సమగ్ర సస్యరక్షణ పాటిస్తే పురుగులు సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. రైతులకు రాయితీపై విత్తనాలు, ఎరువులు, డ్రిప్పు పరికరాలు, స్ప్రింకర్లు అందివ్వడం జరుగుతుందని అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేయించుకొని వాటిని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి బి సంపత్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఐ రమేష్, కె కాశీశ్వరి, రైతులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**రాచర్ల, అక్టోబరు 22 ప్రభాతవార్త :**



ఈనెల 22వ తేదీ మంగళవారం నుండి 25వ తేదీ శుక్రవారం వరకు మండలంలోని పలు సచివాలయాల్లో ఆధార్ ఎన్రోల్మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీరో నుండి 5సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ జారీ చేయడం, ఆధార్‌లో చిరునామాలు, ఫోటోలు మార్పు, ఆధార్‌కు చరవాణి నెంబరు లింక్ చేయడం, వేలిముద్రలు అప్డేట్ చేయడం తదితర కార్రక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 22వ తేదీ జెపి చెరువు, 23వ తేదీ సోమిదేవిపల్లి, 24వ తేదీ గుడిమెట్ట గ్రామ సచివాలయాల్లో ఆధార్ ఎన్రోల్‌మెంట్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. సచివాలయ సిబ్బంది ఈ విషయాన్ని గ్రామాల్లో టామ్ టామ్ ద్వారా తెలియజేసి ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ వెసులుబాటును ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించం

### - సిబ్బంది పనితీరుపై ఎంఈఓల ఆగ్రహం

**రాచర్ల, అక్టోబరు 22 ప్రభాతవార్త :**




ఉపాధ్యాయులు విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని మండల విద్యాశాఖాధికారులు వి గిరిధర్ శర్మ, ఏ శివకోటేశ్వర రావులు అన్నారు. మంగళవారం వారు స్థానిక గురుకుల, కస్తూరిబా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమయపాలన, హాజరు విషయంలో అలసత్వం, నిర్లక్ష్యంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా పాఠశాలల్లో కొందరు సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరు కాకపోవడం, పాఠశాలలోని విద్యార్థుల హాజరు నమోదు తగిన సమయంలో చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది నిర్ణీత సమయానికి హాజరు కాకపోవడం, పాఠశాలలోని విద్యార్థుల హాజరు నమోదు తగిన సమయంలో వేయకపోవడానికి గల కారణాలను దృష్టిలో ఉంచుకొని సంబంధిత ప్రిన్సిపల్, ప్రత్యేక అధికారికి వివరణ కోరుతూ వారు నోటీసులు జారీ చేశారు. పాఠశాలల పనితీరు, ఉపాధ్యాయుల విధివిధానాలు సరిగ్గా లేకపోతే సిబ్బందిపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు, విధివిదానాలు కఠినంగా ఉన్నాయని వాటిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతగా విధులు నిర్వహించాలని నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరు వ్యవహరించినా చర్యలు తప్పవని అన్నారు. ఆయా పాఠశాలల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటి నివారణకు చర్యలు తీసుకుంటామని వారన్నారు. ప్రస్తుతం ఉపాధ్యాయులందరూ 23వ తేదీ సాయంత్రం 3గంటలకు జరిగే వీడియో కాన్ఫరెన్స్‌కు అజెండాలోగల అన్ని అంశాలతో హాజరు తెలిపారు. అనంతరం వారు విద్యార్థినీలకు అందిచే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ప్రత్యేకాధికారిని డి మాలకొండమ్మ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ టి మేరీ కుమారి, ఆయా పాఠశాలల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మినీలారీ బోల్తా - డ్రైవర్, క్లీనర్‌కు స్వల్పగాయాలు

**రాచర్ల, అక్టోబరు 22 ప్రభాతవార్త :**



మినీలారీ బోల్తాపడి డ్రైవర్‌కు, క్లీనర్‌కు స్వల్పగాయాలైన సంఘటన మండలంలోని చర్లోపల్లి సమీపంలోని ఒంగోలు - నంద్యాల జాతీయ రహదారిపై మంగళవారం జరిగింది. అందిన సమాచారం మేరకు మినీలారీ మితిమీరిన వేగంతో వెళ్తూ ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తాపడింది. దీంతో డ్రైవర్‌కు, క్లీనర్‌కు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు డ్రైవర్, క్లీనర్‌లు ఇరువురిని వైద్యచికిత్సల నిమిత్తం ప్రత్యేక వాహనంలో గిద్దలూరు తరలించారు.

## రీసర్వే సమస్యల పరిష్కారానికి నేటి నుండి గ్రామ సభలు

**హనుమంతునిపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని రీసర్వే ప్రాజెక్టులో సర్వే పూర్తయిన రెవెన్యూ గ్రామాల్లో భూ విస్తరణలో తేడాలు, భూ స్వభావం నమోదులో తేడా, పేర్లలో తప్పులు, ఆన్‌లైన్ అప్డేట్ కాకపోవడం, హద్దుల నిర్ణయంలో తేడాలు వంటి భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి 23న నీలకంఠాపురం, 24న కోటతిప్పల, 25న నల్లగండ్ల, 26న ఆనందపురం, 29న ముప్పళ్లపాడు, 30న దాసళ్ళపల్లి, 5న మాసాయిపేట, 6న హనుమంతునిపాడు గ్రామాల్లో గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు సదరు గ్రామాల్లో హాజరై రీ సర్వే సమస్యలపై రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారని రైతులు తమ డాక్యుమెంట్స్‌తో హాజరై భూ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన కోరారు.

## అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు : ఎస్సై మాధవరావు

**హనుమంతునిపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



తగాదాలు, కొట్లాటల్లో రౌడీ షీటర్లు తల దూర్చకుండా కుటుంబాలతో హాయిగా జీవించాలని ఎస్సై కే.మాధవరావు సూచించారు. హనుమంతునిపాడు పోలీసు స్టేషన్ పరిధిలోని పలు కేసుల్లో ప్రమేయం ఉన్న రౌడీ షీటర్లకు సీఐ షేక్ ఖాజావలి ఆదేశాల మేరకు ఎస్సై మాధవరావు మంగళవారం స్థానిక పోలీసు స్టేషన్‌కు పిలిపించి స్టేషన్ ఆవరణలో కౌన్సెలింగ్ నిర్వహించి వేలిముద్రలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. సమాజంలో అల్లర్లు సృష్టించినా, గొడవల్లో దూరిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు పోలీసుల నిఘాఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జడ్పీసమావేశంలో ఎంపీపీ గాయం సావిత్రి

**హనుమంతునిపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మంగళవారం ఒంగోలులో స్థానిక పాత జిల్లా పరిషత్ సమావేశపు హాల్‌లో చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో హనుమంతునిపాడు మండల ఎంపీపీ గాయం సావిత్రి పాల్గొని మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుకుంటున్న విద్యార్థినులకు కావాల్సిన మెరుగైన హాస్టల్, కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, వసతుల గురించి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఎంపీపీ తెలిపారు. వెంటనే కలెక్టర్ స్పందించి విద్యార్థినులకు కావాల్సిన వసతుల గురించి వీలైనంత త్వరలో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు ఎంపీపీ తెలిపారు.

## నేటి కాంప్లెక్స్ సమావేశానికి హెచ్‌ఎంలు అందరూ హాజరు కావాలి

**రాచర్ల, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**





విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఆదేశాల మేరకు (గూగల్ మీట్ బై అర్‌జేడి) మండల కేంద్రమైన రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేడు ఉదయం 10గంటలకు జరిగబోయే స్కూల్ కాంప్లెక్స్ సమావేశానికి మండలంలోని ప్రధానోపాధ్యాయులందరూ తప్పక హాజరు కావాలని మండల విద్యాశాఖాధికారులు వి గిరిధర శర్మ, ఏ శివకోటేశ్వరరావులు తెలిపారు. ఈ సమావేశంలో డైరెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌పై అవగాహన అప్పర్ ఐడి క్రియేషన్స్, క్లస్టర్ రీ ఆర్గనైజేషన్ ఎఫ్ఏ వన్ మార్క్స్ అప్‌లోడింగ్, మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్, నవంబర్ 14లపై చర్చించడం జరుగుతుందని వారు తెలిపారు. సమావేశపు హాలులో మధ్యాహ్నం 3గంటల నుండి 5గంటల వరకు ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఉన్నత పాఠశాలలు, కెజిబివి మోడల్ గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్, ప్రత్యేకాధికారుల సమావేశం, మధ్యాహ్నం 1గంటకు భోజన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు. దీని ముఖ్య అజెండా అప్పర్ క్రియేషన్ డ్రాప్ బాక్స్ రీజన్స్, ఎగ్జామినేషన్ రిపోర్ట్స్ ఇన్‌యు డైస్ స్టూడెంట్స్ మోడ్ అప్డేషన్, క్లస్టర్ ఇన్ఫర్మేషన్ తదితర కార్యక్రమాలపై చర్చించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎవరికీ మినాహాయింపు లేదని ప్రతిఒక్కరు తప్పకుండా హాజరు కావాలని వారు అన్నారు.

## వైద్యశాల సూపరింటెండెంట్ సూరిబాబు అవినీతి అక్రమాలపై ప్రత్యేక విచారణ

**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్‌గా పనిచేసిన డాక్టర్ సూరిబాబు అవినీతి అక్రమాలపై గుంటూరు విజిలెన్స్ డిసి హెచ్ఎస్ అధికారిని మజీద భేగం బృందం మంగళవారం స్థానిక వైద్యశాలలో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూపరింటెండెంటన అవినీతి అక్రమాలపై గతంలో ఆర్టిఐ కార్యకర్త యామ సంజయ్ వైద్య విధాన పరిషత్ కమీషన్‌కు ఫిర్యాదు చేయడంతో తాను విచారణ నిమిత్తం వచ్చినట్లు తెలిపారు. మత్తు డాక్టర్‌గా వైద్యశాలలో పనిచేస్తూ గైనకాలజిస్ట్ ఉండగా ఆయన ఆపరేషన్లు కూడా చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చినట్లు తెలిపారు. వైద్యశాలలో పనిచేస్తున్న సిబ్బందిని విచారించి ఆరోపణలు నిజమని తేలితే అయనపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

## గ్రామసభల ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవాలి - డిటీ భారతీభాయ్

**రాచర్ల, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



గ్రామాల్లో జరుగుతున్న గ్రామసభల ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోవాలని డిప్యూటీ తహశిల్దార్ భారతీభాయ్ అన్నారు. మండలంలోని గుడిమెట్ట గ్రామంలో మంగళవారం ఆమె రీసర్వే గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ భూములకు సంబంధించిన భూ సమస్యలు ఏవైనా ఉంటే పూర్తి ఆధారాలతో తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. దాదన్ గురువాయిపల్లిలో జరిగిన భూముల సర్వేకి సంబంధించి ఏవైనా లోటుపాట్లు, పొరపాట్లు ఉంటే ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే ద్వారా పరిష్కరిస్తామన్నారు. ప్రస్తుతం ఈ గ్రామసభ ద్వారా 24 భూ సబంధమైన దరఖాస్తులు వచ్చాయని వాటిపై పరిశీలన చేస్తున్నామని అన్నారు. పాస్ పుస్తకాల జారీ, ఆన్‌లైన్, జాయింట్ ఎల్పిఎం, కొంత భూమి డిస్ప్యూట్ తదితర విషయాలపై సమగ్రంగా పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందన్నారు. గతంలో జరిగిన సర్వేకి సంబంధించిన లోటుపాట్లు తప్పులు ఉంటే రీసర్వేలో సరిచేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వి శ్రీనివాసరావు, గ్రామ సర్వేయర్లు, విఆర్ఏలు, ఎస్ అల్లూరయ్య, డి రాజారావు, గ్రామ సర్పంచ్ ఆర్ కాశిరెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఈసీ గ్రూపు ప్రారంభం

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



రాష్ట్ర కార్యవర్గం ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ కృతిక శుక్ల వారి కార్యాలయంలో కలిసి హెచ్ఈసీ గ్రూపు ప్రారంభించటం ద్వారా విద్యార్థులకు మరింత మేలు జరిగి ఉద్యోగావకాశాలు మెరుగుపడతాయని తెలపడం జరిగింది. అలాగే గ్రూప్ కాంబినేషనల్‌లో కంప్యూటర్స్, టూరిజం ప్రవేశపెట్టుట ద్వారా హెచ్ఈసీ గ్రూపుకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందని వివరించడం జరిగింది. చరిత్ర సబ్జెక్టును కామన్ సబ్జెక్టుగా చేయుట వలన విద్యార్థులకు పోటీ పరీక్షలకు మరింత అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఆమె సానుకూలంగా స్పందించారు. తరువాత టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సీనియర్ నాయకులు వర్ల రామయ్య, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు, ఎమ్మెల్సీ కే.ఎస్ లక్ష్మణరావుని కలిసి అసోసియేషన్ రిప్రెసెంటేషన్ ఇవ్వడం జరిగింది. కలిసిన వారిలో హెచ్‌జేఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు గారపాటి గోపిచంద్ ప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.రామమోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పాటిబండ్ల లాబాను, సంయుక్త కార్యదర్శిక ఏ.వాసుదేవరావు, మహిళా కార్యదర్శి ప్రేమకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వాలీబాల్ మాజీ క్రీడాకారుడు మృతి

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన వాలీబాల్ మాజీ క్రీడాకారుడు గుంతోటి ఏలీష గుండెపోటుతో సోమవారం రాత్రి మృతి చెందారు. ఎలీష హైస్కూల్ స్థాయి నుండి మంచి వాలీబాల్ క్రీడాకారుడుగా మంచి గుర్తింపు పొందాడు. తోటి క్రీడాకారులతో సమన్వయంతో మెలిగి తన జూనియర్స్‌కు మంచి శిక్షణ ఇచ్చేవాడు. తన ఇద్దరు పిల్లలను చదువుతో పాటు క్రీడల పట్ల శిక్షణ ఇస్తూ తన పెద్దకుమారుడు సిటజన్‌వెయిట్ లిఫ్టిగ్‌లో జాతీయ స్థాయికి ఎంపిక అయ్యే విధంగా తీర్చిదిద్దాడు ఇంటర్ ఉప్పుగుండూరు జూనియర్ కళాశాలలో చదివించి కాలేజీ ప్రథమ స్థానంలో వచ్చే విధంగా తీర్చిదిద్దాడు. తన రెండో కుమారుడు రాంకీ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచారు. ఇంతటి క్రీడాకారుడుగా కుమారులను ఉన్నతంగా తీర్చి దిద్ది అకాల మరనం చెందడం ఆ కుటుంబాన్ని దు:ఖసాగరంలో ముంచింది. మృతి వార్త తెలుసుకున్న వాలీబాల్ తనతోటి మాజీ క్రీడాకారులు, స్నేహితులు, బందువులు, అభిమానులు బుధవార ఎలీషా మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులకు తమ సానుభూతి తెలిపారు. అనంతరం దహన సంస్కారాలు చేశారు. నివాళులర్పించిన వారిలో మాజీ వాలీబాల్ క్రీడాకారులు, పాలపర్తి యానాది, బాలిశెట్టి నాగేశ్వరరావు, పసుపులేటి వెంకటరమణ, కోయి నాగార్జున, స్నేహితులు, బందువులు, అభిమానులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలంలో ఉన్న రౌడీషీటర్లకు ఎస్సై శ్రీకాంత్ కౌన్సెలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో ఉండాలన్నారు. గొడవలు, వివాదాల జోలికి వెళ్ళరాదని సూచించారు. రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఎవరైనా చట్టాలను అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

## బాలల హక్కులపై అవగాహన

**చీరాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని వూటుకూరిసుబ్బయ్యపాలెం గ్రామంలో ప్రిపేర్ సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొడక్షన్ ఆఫీసర్ జి.కృష్ణ, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ కే.ఉష బాలల హక్కుల గురించి వివరించారు. బాల్య వివాహాలు, హక్కులు, చట్టాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ రవిచంద్ర, ఆశా, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకులు కంకణాల రమేష్ కుమారుడు వివాహ రిసెప్షన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యేలు అన్నా, ఉడుముల

**కొనకనమిట్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



పొదిలి శివాలయం మాజీ చైర్మన్, వైసీపీ నాయకులు కంకణాల రమేష్ కుమారుడు అనిరుద్ వివాహ రిసెప్షన్ వేడుకకి సోమవారం రాత్రి మాజీ ఎమ్మెల్యే మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి, మార్కాపురం మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ హాజరయ్యారు. పొదిలి వాసవి కన్యకాపరమేశ్వరి సదన్‌లో ఈ విందు కార్యక్రమం నిర్వహించారు. వధూవరులు అనిరుద్, కామాక్షి ప్రియాంకలను ఆశీర్వదించారు. వీరితో పాటుగా పొదిలి మాజీ సర్పంచ్ స్వర్ణ గీత, మాజీ ఎంపీపీ రామనారాయణరెడ్డి, వైసీపీ నాయకులు కేవీ రమణారెడ్డి, గొలమారి చెన్నారెడ్డి, బజాజ్ రమణారెడ్డి, యక్కటి శేషగిరిరావు, మాజీ ఎంపీటీసీ గోనుగుంట్ల శ్రీనివాసులు, ఎంపీటీసీ మీరావలి, ఆర్యవైశ్య నాయకులు కేవీ సుబ్బారావు (ఎంఆర్‌కే), పలు గ్రామాల వైసీపీ నాయకులు, డీలర్లు పాల్గొన్నారు. అనంతరం వధూవరులను ఆశీర్వదించారు.

## గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలి - ఎంపీడీఓ ఈశ్వరమ్మ

**కొనకనమిట్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



గ్రామాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టాలని అంటు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్తగా నివారణ చర్యలు అవసరమని ఎంపీడీఓ ఈశ్వరమ్మ అన్నారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాల్‌లో పారిశుధ్యం, గ్రామీణ నీటి సరఫరా అంటూ వ్యాధులపై జరిగిన అవగాహన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు కారణంగా అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ఓవర్ హెడ్ ట్యాంకులను, డీప్‌బోర్ల ట్యాంకులను బ్లీచింగ్ ఫౌడర్‌తో శుభ్రం చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. పాఠశాల పరిసరాలలో కూడా పంచాయతీ సర్పంచ్‌లు కూడా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఎంఈఓలు ఎస్‌కే డాంగే షరీఫ్, బరిగే నరసింహారావులు కోరారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జ్యోతి సృజన, సీహెచ్ఓ మసాతనమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ ప్రతాప్‌రెడ్డిలు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గొట్లగట్టు కేజీబీవీ ప్రత్యేకాధికారి సురేఖ, పెద్దారికట్ల బీసీ వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## రీసర్వేలో తప్పులు నమోదైతే సరిచేసుకోవచ్చు - తహాశీల్దార్ సురేష్

**కొనకనమిట్ల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో భూమల కొలతలు, విస్తీర్ణ నమోదుల్లో తప్పులు ఉన్నట్లయితే సరి చేసుకునే వీలుందని తహశీల్దార్ కే.సురేష్ అన్నారు. మంగళవారం వింజవుర్తిపాడు, నాగంపల్లి గ్రామాల్లో ఈసర్వే పూర్తి పై గ్రామ సభలు నిర్వహించారు. రైతులు వెబ్లాన్ వన్‌లో ఉన్న భూమికి వెబ్‌ల్యాండ్–2లో ఉన్న భూమికి వ్యత్యాసం ఉన్న యెడల తగిన ఆధారాలతో గ్రామ సభలో అర్జీలు ఇవ్వవచ్చన్నారు. అంతే కాక రీసర్వేలో జాయింట్ ఎల్పీఎంలుగా ఉన్న భూములను సబ్ డివిజన్ చేయుటకు రైతులు దరఖాస్తు ఇచ్చుకోవచ్చునని, దారి సమస్యలు గాని, ఎటువంటి భూ సమస్యలు ఉన్నప్పటికి సదరు గ్రామానికి సంబంధించి రెవెన్యూ సమస్యలపై అర్జీలు ఇవ్వవచ్చని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రీ సర్వే పూర్తయిన వింజవర్తిపాడు నాగంపల్లె గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహదేవరెడ్డి, వీఆర్వో వీవీ సుబ్బయ్య, జానయ్య, మండల డిప్యూటీ సర్వేయర్ రాజశేఖర్, సర్వేయర్ శివశంకర్‌రెడ్డి, సర్పంచ్ కీసరి వెంకటనారాయణరెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కొండ్రు వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు కొక్కెర వెంకటేశ్వర్లు, ఆకుల వీరాంజనేయులు, కేసరి వెలుగొండయ్య, కీసరి వెంకటస్వామి, పొదిలి రామాంజనేయులు, టీడీపీ మాజీ మండల కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు, ముందస్తు జాగ్రత్తలు గురించి ప్రత్యేక సమావేశం

**బేస్తవారిపేట, అక్టోబర్ 22,ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం మండల పరిషత్ సమావేశ హాల్‌లో సీజనల్ వ్యాధులు– ముందస్తు జాగ్రత్తలు గురించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యల గురించి చర్చించడం జరిగింది. అన్ని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ చేయించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు ఎప్పటికప్పుడు క్లీన్ చేయించాలని, క్లోరినేషన్ చేయించాలని, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించడం జరిగింది. హాస్టల్స్, అంగన్‌వాడీ సెంటర్స్, స్కూల్స్ పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రంగనాయకులు, మెడికల్ ఆఫీసర్స్ మహబూబ్ వలి, వికాస్, ఎంఈఓలు కాశయ్య,రమణారెడ్డి, సీడీపీఓ నీలోఫర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాయక్, ఈవోఆర్డీ డి.రమేష్, మండల పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ తాకిడికి నీరు చేరిన పొగాకు పైరును పరిశీలించిన వ్యవసాయాధికారి మెర్సీ

**బేస్తవారిపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని పిటికాయగుళ్ళ, మల్లాపురం గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి జక్కం మెర్సీ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పొగాకు పంటను పరిశీలించడం జరిగింది. తుఫాన్ కారణంగా పొగాకు పైరులో నీరు నిలిచి ఉన్నట్లయితే మురుగునీటిని బయటకు వెళ్లేలా చూసుకోవాలన్నారు. మండల ఉద్యానశాఖాధికారిణి శ్వేత మాట్లాడుతూ స్ప్రింక్లర్లు, డ్రిప్ సబ్సిడిపై తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై ఆకస్మిక దాడి - ఎస్సై రవీంద్రారెడ్డి

**బేస్తవారిపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



బేస్తవారిపేట మండలం చెట్టిచర్ల గ్రామ సమీపంలో పేకాట శిబిరంపై ఎస్సై రవీంద్రారెడ్డి తన సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో ఐదు మంది పేకాట ఆడుతున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.2020 నగదు స్వాధీనం చేసుకున్నారు.

## హెచ్ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన

**నాగులుప్పలపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన నాగులుప్పలపాడు మండలంలోని మహిళా సంఘాల మండల సమైక్య అధ్యక్షులకు, వీఓఎస్‌లకు మంగళవారం నాడు మీకు తెలుస్తా..? హెచ్ఐవీ, ఎయిడ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాపట్ల ప్రకాశం ఉమ్మడి జిల్లాల హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ, హెల్ప్ సంస్థ టిఐ ప్రాజెక్టు డైరెక్టర్ బీవీ సాగర్ ఆధ్వర్యంలో నాగులుప్పలపాడు హెల్ప్‌టీఐ అవుట్‌రీచ్ వర్కర్ ఎం.మల్లేశనఇరి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగేంద్ర, రామకృష్ణ, అరుణ, కవిత, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి అరవిందారెడ్డిని కలిసిన వార్డుమెంబర్లు

**పామూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



పామూరు పంచాయతీ కార్యదర్శి అరవిందారెడ్డిని పంచాయతీ కార్యదర్శులు పిడుగు శ్రీనివాసులు, గుత్తి మహేష్, షేక్ సుభాని, షేక్ ఇస్మాయిల్‌తో పాటు బూత్ ఇన్‌ఛార్జీ మండ్లా రమణయ్య, మీనిగ శ్రీనివాసులు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. పలు సమస్యలను ఆమెకు నివేదించారు. విడదల వారీగా పామూరులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆమెను కోరారు. కార్యక్రమంలో పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్ పాల్గొన్నారు.

## సీఐ భీమానాయక్, ఎస్సై కిషోర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిసిన పాములపాటి, బొల్లా, ఇర్రి

**పామూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ఇటీవల పామూరుకు సాధారణ బదిలీల్లో భాగంగా విచ్చేసిన సీఐ భీమానాయక్, ఎస్సై కిషోర్ బాబును ప్రముఖపుణ్యక్షేత్రం అయిన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పాములపాటి మాధవరావు, యువనేత, లక్ష్మీనరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు డోలా శేషు, కృష్ణమోహన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం నారాయణస్వామి వారి చిత్రపటం, శేషవస్త్రాలను అందజేశారు. కార్తీక మాసంలో నారాయణస్వామిని దర్శించుకుకోవాలని వారు కోరారు.

## పంటల సస్యరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలి - ఏఓ రాధ

**పామూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ఇటీవల కురిసిన వర్షాలకు నీటి నిల్వ ఉన్న వివిధ పొలాల్లో పైరు దెబ్బతినే అవకాశాలు ఉన్నందున నీటిని బయటకు మళ్లించి రైతులు జాగ్రత్తలు వహించాలని వ్యవసాయాధికారి కే.రాధ, ఏఈఓ యామిని కోరారు. మండలంలోని తూర్పుకట్టకిందపల్లి గ్రామంలో మంగళవారం నాడు పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా పంచాయతీ పరిధిలో సాగవుతున్న కంది, మినుము, వరి సాగు చేసే రైతులకు పలు సూచనలు అందించారు. కంది పంటలో ఆకుతెగులు ఆశించినందున బావిస్టిన్ లీటరుకు ఒకటిన్నర గ్రాము కలిపి నేలకు పిచికారి చేయాలన్నారు. కంది పంటలో ఏర్పడే పురుగుల గురించి వివరించారు. వాటి నివారణకు క్లోరిఫైడ్ 2 ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మాగాణి భూమిలో వేసిన మినుములో కలుపు ఎక్కువగా ఉన్నందున నిమజా తఫైన్ 300 ఎంఎల్ తగు మోతాదులో నీటిని కలుపుకుని ఎకరానికి చల్లుకుని పంటలను కాపాడుకుని రైతులు లబ్ధిపొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు అల్లు వెంకటేశ్వర్లు, పెద్దిశెట్టి శ్రీను, రత్తయ్య, మహిళ రైతులు పాల్గొన్నారు.

## ఎం.నిడమానూరు, పొందూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**టంగుటూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



టంగుటూరు మండలంలోని ఎం.నిడమానూరు, పొందూరు గ్రామాల్లో మంగళవారం పొలుస్తోంది కార్యక్రమం వ్యవసాయాధికారి స్వర్ణలత అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. ఏవో స్వర్ణలత మాట్లాడుతూ శనగలో విత్తన శుద్ధి ట్రైకో డెర్మా విరిడి అనే జీవ శిలీంద్ర నాశినితో 1 కిలో విత్తనానికి 8 నుంచి 10గ్రాముల విరిడితో శుద్ధి చేసుకొని విత్తనాలు నాటుకోవాలని తెలిపారు. సీసీఆర్సీ కార్డులు తీసుకోవాలన్నారు. వెటర్నరీ వైద్యులు ధనలక్ష్మీ ఆ శాఖలో అమలయ్యే పథకాల గురించి వివరించారు. ప్రకృతి వ్యవసాయాధికారి వెంకటరావు మాట్లాడుతూ శనగ, పొగాకు పంటలలో తొలి దశలో ఆశించే పురుగులు, వాటి నివారణ చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నిడమానూరు ఉప సర్పంచ్ కాకుమాని సుబ్బారావు, ఎంపీటీసీ పమిడి నాగేశ్వరరావు, వ్యవసాయ సహాయకులు కే.సుభాషిణి, ఎంపీఈఓ వేణుమని, వ్యవసాయ విస్తరణాధికారులు ఎన్.వెంకటేశ్వర్లు, పశుసంవర్ధకశాఖ నుండి పొందూరు పశువర్ధకశాఖ సహాయకులు కవిత, ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామ సభలు

**కురిచేడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం నుండి గ్రామ సభలు ప్రారంభమవుతాయని ఎమ్మార్వో రజనీ ఒక ప్రకటనలో తెలిపారు. రీ సర్వే జరిగినటువంటి గ్రామమైన నమశివాయపురంలో బుధవారం తొలి గ్రామ సభ నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఆ గ్రామంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం 10గంటల నుండి 5గంటల వరకు గ్రామ సభ జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సమస్యలకై గ్రామస్తులు గ్రామసభలో విన్నవించుకుని పరిష్కారాలు పొందవచ్చని తెలిపారు. 25వ తేదీ బయ్యవరం గ్రామంలో, 29వ తేదీ పడమరగంగవరం గ్రామంలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, సర్వేయర్లు అందరూ పాల్గొంటారని తెలిపారు.

## పంటనష్టంపై అంచనా

**కురిచేడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో పంటలకు నష్టం వాటిల్లింది. మండల వ్యవసాయాధికారి మధుబాబు, ఉద్యానవనశాఖాధికారిణి మండలంలోని గ్రామాల్లో సందర్శించి పంటనష్టాన్ని మదింపు చేస్తున్నారు. 33శాతం కంటే ఎక్కువ నష్టం వాటిల్లితే నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా అందుతుందని తెలిపారు.

## చిన్నదోర్నాల, జమ్మిదోర్నాలలో పొలం పిలుస్తోంది

**పెద్దదోర్నాల, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



చిన్నదోర్నాల, జమ్మిదోర్నాల గ్రామాల్లో వ్యవసాయశాఖ మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్ ముందుగా గ్రామంలో సాగు చేసిన కంది, పొగాకు, పత్తి, మిరప పంటలను క్షేత్ర సందర్శన చేసి రైతులకు పంటలపైన అవగాహన కల్పించారు. రబీ కాలంలో ఆరుతడి పంటలైన మినుము, శనగ, జొన్న, రాగులు పంటలు సాగు చేయాలని చెప్పారు. అలాగే ప్రస్తుతం కంది పంటలో ఆకు గూడు పురుగు ఆశించినట్లు గమణించడం జరిగింది. ఈ ఆకు చుట్టు పురుగు నివారణకు 5శాతం వేప గింజలు కషాయం 5ఎంఎల్ ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు తెలియజేశారు. వ్యవసాయశాఖ ద్వారా 25 శాతం రాయితీపై శనగ విత్తనాలు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. కావాల్సిన రైతులు సంబంధిత రైతు సేవా కేంద్రం నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా, 14:35:14, 28:28 ఎరువులు కూడా పంపిణీ చేస్తున్నట్లు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఏఓ వెంకటేశ్వర్లు, వీఏఏ రాజేంద్రప్రసాద్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

**సంతనూతలపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**




సంతనూతలపాడులో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో సామూహికంగా రైతులకు ధశపర్ణికషాయం తయారు చేయడంపై అవగాహన కల్పించారు. అన్ని రకాల పంటల్లో వచ్చే పురుగుల నివారణకు ఈ కషాయం వాడుకోవచ్చని ఏపీసీఎన్ ఎఫ్ఎక్స్ యూనిట్ పి.శేషమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వెలగలపాలయ, గన్నేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**అర్ధవీడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



వెలగలపాయ, గన్నేపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి షేక్ మహ్మద్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ మిరప పంటలో వర్షాలు అధికంగా ఉండటం వల్ల మొక్కలు భూమి నుండి పోషకాలను గ్రహించలేవని, కావున పిచికారి రూపంలో ఫార్ములా 4, మల్టీకే ఉంటే పోషకాలను వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేసినట్లయితే మొక్కలు ఆరోగ్యవంతంగా కోలుకొని తిరిగి మామూలు స్థితికి వస్తాయని తెలిపారు. అలాగే రసం పీల్చు పురుగులైన తెల్లదోమ, నల్లనల్లి, పేను బంక ఉంటే ఊరులను నివారించడానికి జిగురు కట్టలు పసుపు రంగు, బ్లూ రంగు అట్టలను ఎకరానికి 20 చొప్పున పొలంలో పెట్టుకోవాలని రైతులకు సూచించారు. అలాగే ప్రకృతి సేద్యంలోని వివిధ కషాయాలు వాటి ఉపయోగాల గురించి ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శివ, గ్రామ వ్యవసాయ సిబ్బంది అజయ్, కవిత, రైతులు పాల్గొన్నారు.

## కొప్పెరపాడు, ఎస్ఎల్‌గుడిపాడులో పొలం పిలుస్తోంది

**బల్లికురవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని కొప్పెరపాడు, ఎస్ఎల్ గుడిపాడు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కుమారి మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని పంటలలో జింకు ధాతు లోపం కనిపిస్తుందని, దీని నివారణ కోసం దుక్కిలో 20 కిలోల జింక్ వేసుకోవాలన్నారు. అలాగే కాంప్లెక్స్ ఎరువులు పై పాటుగా వాడవద్దని చెప్పారు. నత్రజని ఎరువులు మోతాదుకు మించి వాడితే చీడ పీడలు, తెగులు ఎక్కువ అవుతాయని అన్నారు. పశు సంవర్ధకశాఖ అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ గొర్రెలకు నట్టల నివారణ మందులు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ ప్రతినిధి సురేష్, వంశీ, పవన్ సాయి, బండారు గురవయ్య, నాగినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై తక్షణమే పరిష్కారం చూపాలి

- రైతుల పొలాలకు డొంక రోడ్లు నిర్మించాలి
- ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- మంత్రి గొట్టిపాటి రవికుమార్

**బల్లికురవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



జిల్లాలో ప్రతి రైతు ఎదుర్కొంటున్న సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఒంగోలులో జరిగిన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా పరిషత్ సభ్యులు, అన్ని శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో వైద్య, విద్య, విద్యుత్, ఉపాధి హామీ, ఇరిగేషన్, తాగునీరు, పారిశుధ్య సమస్యలపై చర్చించారు. ఈ సమస్యలకు తక్షణ పరిష్కారమే సరైన మార్గం అన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీలు తెలియజేసిన పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరిశుభ్రతపై గ్రామాల్లో ప్రజలకు పలు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. అదేవిధంగా దేశంలోని దివ్యాంగులకు రూ.15వేలు అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిది అని, ఈ పథకంలో అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాల్లో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, ఇళ్ల కేటాయింపు, నిర్మాణాలపై పారదర్శక విధానాలు రూపొందించాలని, ముఖ్యంగా రైతుల పొలాలకు డొంక రోడ్లు నిర్మించాలని, ఎరువులు, డీఏపీని సకాలంలో అందించాలని, డీఏపీని బ్లాక్ చేసే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సహచర మంత్రి స్వామి, జిల్లా పరిషత్ చైర్మన్, స్థానిక జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధుడు మృతి - జారిపడి మరొకరు మృతి

**బల్లికురవ, అక్టోబర్ 22, ప్రభాతవార్త**

మండలంలోని సూరేపల్లి గ్రామంలో సోమవారం రాత్రి విద్యుత్ షాక్‌కు గురై గ్రామానికి చెందిన రావులపల్లి లింగయ్య(78) మృతి చెందాడు. సోమవారం రాత్రి చిరుజల్లులు పడే సమయంలో ఇంటిలో టీవీ రావడం లేదని చూసేందుకు డాబాపైకి ఎక్కాడు. ఆ సమయంలో వైర్లు కదిలిస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై పై నుండి కింద పడి మృతి చెందాడు. అదే విధంగా మండలంలోని వేమవరం గ్రామానికి చెందిన గరికపాటి గోవిందయ్య(71) రాత్రి వేళ బహిర్భూమికి వెళ్లేందుకు వచ్చి జారి కింద పడిపోయాడు. బాధితుడుని గుంటూరు ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మరణించాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చౌదరి తెలియజేశారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న ముండ్లమూరు పోలీసు శాఖ

**ముండ్లమూరు, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీసుల ఆధ్వర్యంలో మంగళవారం దర్శిలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో ఎస్సై వై.నాగరాజు ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నాయకులు, యువకులు, ముండ్లమూరు పోలీసు సిబ్బంది పాల్గొని రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై వై.నాగరాజు మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందని, కొన్ని ప్రాణాల్ని కాపాడిన వారు అవుతారని ఇలాంటి సేవా కార్యక్రమాలను చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో పాల్గొన్న సోమేపల్లి అనిల్

**ముండ్లమూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ముండ్లమూరు గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి పోలీసు అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా దర్శిలోని పీజీఎస్ కాంప్లెక్స్‌లో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పాల్గొని సోమేపల్లి అనిల్ రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సోమేపల్లి అనిల్ ని ముండ్లమూరు ఎస్సై వై.నాగరాజు, దర్శి ఎస్సై ఎం.మురళిలు అభినందించారు. రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని, మరెన్నో ప్రాణాలను కాపాడాలని వారు అన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికేట్లను డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐ రామారావు చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై సమావేశం

**ముండ్లమూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్‌లో సీజనల్ వ్యాధుల గురించి చెప్పారు. మంగళవారం కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఈ కాన్ఫరెన్స్ మీటింగ్ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముండ్లమూరు, మారెళ్ల మెడికల్ ఆఫీసర్లు, సీహెచ్ఓ, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

**పొన్నలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని పొన్నలూరు ఎస్సై కట్టా అనోక్ అన్నారు. హెల్మెట్ ధరించి వాహనం నడిపేటప్పుడు ఏదైనా ప్రమాదం సంభవించిన కానీ చిన్న చిన్న దెబ్బలతో బయటపడవచ్చని ఆయన అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనం నడపాలని ఎస్సై కే.అనోక్ అన్నారు.

## 26న వ్యాపార విక్రయాలకు వేలంపాటలు

**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో వ్యాపార విక్రయాల నిర్వహించుకు నేందుకు ఈనెల 26వ తేదీన మధ్యా హ్నం 12గంటలకు బహిరంగ వేలం పాటలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి చిక్కుడు శ్రీనివాసులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంపాటలు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాలకు లోబడి జరుగుతాయని అన్నారు. ఈ వేలంపాటల్లో పాల్గొనదలచిన వారు పూజా సామాగ్రి విక్రయించుకొనుటకు రూ.10వేలు, కొబ్బరికాయలు విక్రయించుకొనుటకు రూ.5వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని ఆయన సూచించారు. నవంబర్ 2024 నుండి 31 అక్టోబర్ 2025 అనగా ఒక సంవత్సరంపాటు విక్రయించుకునేందుకు హక్కు ఉంటుందని తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ఆధార్ కార్డు, పాన్ కార్డు నకలు, ఫోటోలతో హాజరు కావాలని ఆయన తెలిపారు. వివరాలకు చరవాణి 8074271 380 నెంబరును సంప్రదించాలని ఆయన తెలిపారు.

## గిద్దలూరు అభివృద్ధి మనందరి బాధ్యత

- నాణ్యత లోపంతో గిద్దలూరు ప్రజా వైద్యశాల భవనాల నిర్మాణం
- వైద్యుల కొరతను తీర్చి రోగులకు మెరుగైన వైద్యమందించాలి
- జిల్లా సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి

**గిద్దలూరు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



గిద్దలూరు నియోజక అభివృద్ధి బాధ్యత మనందరిపై ఉందని శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్వహించిన జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో గిద్దలూరు నియోజకవర్గం అన్నిరంగాలలో వెనుకబడిన ప్రాంతమని అన్నారు. నూతనంగా నిర్మించిన గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాల భవనాలు ఇటీవల కురిసిన వర్షాలకు లీక్ అవుతుండడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వం హయంలో కంట్రాక్టర్ నాణ్యత లోపంతో నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. కంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని అదే కంట్రాక్టర్‌తో ఆసుపత్రి మరమ్మతుల పనులు చేపట్టాలని అన్నారు. గతంలో ప్రభుత్వ వైద్యశాలను కలెక్టర్ సైతం సందర్శించారని అయినా ఎటువంటి మార్పు రాలేదన్నారు. గిద్దలూరు ప్రభుత్వ వైద్యశాలలో అంబులెన్స్ డ్రైవర్ రెండు నెలలో రిటైర్డ్ కానున్నారని కొత్త డ్రైవర్‌ను కేటాయించాల్సి ఉందన్నారు. వైద్యశాలలో రక్తం కొరత ఉందని అధికారులు దృష్టి సారించి ఆసుపత్రిలో రక్తం నిల్వలు పెంచేలా చూడాలని తెలిపారు. వైద్యశాలకు మరో మత్తు డాక్టర్‌ను కేటయించాలని, వైద్యుల కొరత ఉందని డిప్యుటేషన్‌పై వెళ్ళిన వైద్యులను తిరిగి గిద్దలూరు వైద్యశాలలో విధులు నిర్వహించే విధంగా అధికారులు చూడాలని తెలిపారు.

## తీవ్ర నష్టం మిగిల్చిన తుఫాన్

**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**



తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన వర్షాలు ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలంలో తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పొగాకు సాగుచేసిన రైతులు పంట సాగు చేసుకుంటున్న తరుణంలో గత రెండు వారాలుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలు కురవడంతో తమకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు తెలిపారు. తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పంటనష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## అత్యధిక సభ్యత్వాల నమోదుకు కృషిచేయాలి

- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు

**గిద్దలూరు రూరల్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**




గిద్దలూరు నియోజకవర్గంలో భారతీయ జనతాపార్టీ సభ్యత్వాలను అత్యధికంగా నమోదు చేయించేందుకు నాయకులు కృషిచేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు కోరారు. మంగళవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంపై నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాతీయ అధ్యక్షులు జెపి నడ్డ అదేశాల మేరకు భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని నాయకులు చురుకుగా పనిచేసి జిల్లాలో గిద్దలూరు అసెంబ్లీ అత్యధిక సభ్యత్వాలు నమోదుకు కృషిచేయాలన్నారు. జాతీయ పార్టీ నిర్దేశించిన ప్రకారం క్రియాశీలక సభ్యత్వంం పొందడానికి 50 సభ్యత్వాలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, నాయకులు మారుతీ ప్రసాద్, యువ నాయకులు కె కృష్ణ, అసెంబ్లీ ఎస్‌సి మోర్చ బండారి జయ ప్రసాద్, రమణ, సురేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలు విధిగా చేయించుకోవాలి

**పొన్నలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



భూసార పరీక్షల ప్రాముఖ్యతతో పాటు జీవన ఎరువులు, సమగ్ర ఎరువుల యాజమాన్యం గురించి సింగరాయకొండ వ్యవసాయ సహాయ సంచాలకులు నిర్మలాదేవి రైతులకు వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాడు పొన్నలూరు రైతులతో సమావేశమై ఆమె మాట్లాడుతూ మంచి విత్తనం ఎంపిక చేసుకోవడంతో పాటు ఖచ్చితంగా ట్రైకోడెర్మాతో విత్తన శుద్ధి చేయాలని తద్వారా 20-25 రోజుల వరకు పంటకు రక్షణగా ఉంటుందని ఆమె తెలిపారు. పాడి రైతులకు ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాల గురించి పొన్నలూరు పశువైద్యశాల డాక్టర్ పి.కోటేశ్వరరావు రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి టి.పూర్ణచంద్రరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు సబిహా, రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**పొన్నలూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి రోజు తాగునీటిని క్లోరినేషన్ చేయాలని, ప్రతి 15 రోజులకు ఒక సారి నీటి నిల్వ ట్యాంకును శుభ్రం చేయాలని పొన్నలూరు మండల పరిషత్ అధికారిణి పి.సుజాత అన్నారు. మంగళవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆమె మాట్లాడుతూ మంచినీటి పైపులలో ఎటువంటి లీకేజీ లేకుండా చూసుకోవాలని, మురుగునీటి కాలువలు శుభ్రం చేయడంతో పాటు, దోమల నివారణకు ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి బుధవారం వాటర్ క్వాలిటీ పరీక్షించడంతో పాటు పాఠశాలలు, అంగన్‌వాడీ సెంటర్లను, హాస్టళ్లను ఎంపీడీఓ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఈవోఆర్డీల పర్యవేక్షణలో తరచుగా తనిఖీలు నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎంపీడీఓ సుజాత తెలిపారు .ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ కృష్ణ చైతన్య, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ ఓమిరా, ఈవోఆర్డి నాగేశ్వరరావు, ఎంఈఓలు రవిచంద్రబాబు, హరిబాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాయబ్ రసూల్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పంచాయతీ సెక్రటరీలు, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, హాస్టల్ వార్డెన్లు, పాల్గొన్నారు.

## సంతనూతలపాడులో రౌడీషీటర్లకు ఎస్సై అజయ్‌బాబు కౌన్సిలింగ్

**సంతనూతలపాడు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



సంతనూతలపాడు పోలీసు స్టేషన్‌లో మంగళవారం సాయంత్రం ఎస్సై వేజండ్ల అజయ్‌బాబు రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ సీటర్ ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తన కలిగి ఉండాలని, అసాంఘిక కార్యక్రమాల్లో కొనసాగితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు అజయ్‌బాబు హెచ్చరించారు.

## ప్రభుత్వ నిబంధనల మేరకే మద్యం షాపుల్లో విక్రయాలు

**దర్శి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



దర్శి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దర్శి నగర పంచాయతీలో 5 మద్యం షాపులు, దర్శి రూరల్ మండలంలో 4, కురిచేడు మండలంలో 3, దొనకొండ మండలంలో 3, ముండ్లమూరు మండలంలో 4, తాళ్లూరు మండలంలో 4 మద్యంషాపులు ఏర్పాటు చేయడం జరిగింది. 5 మండలాల్లోఅన్ని మద్యం షాపుల వద్ద ప్రభుత్వ నిబంధనలు మేరకు ఎంఆర్‌పీ ధరలకే మద్యం అమ్మబడునని తెలియజేశారు. ఎంఆర్‌పీ రేట్లకే మద్యం అమ్మేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఉదయం 10గంటల నుండి రాత్రి 10గంటల వరకు మద్యం షాపులు తెరిచి ఉంచబడునని, నిబంధనలు పాటించని మద్యం షాపులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాసరావు తెలియజేశారు.

## నీట మునిగిన మిరప, బొప్పాయి తోటలను సందర్శించిన ఉద్యాన అధికారి

(వార్తకథనానికి స్పందన)

**దర్శి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



దర్శి మండలంలోని చందలూరు, మారెడ్డిపల్లి గ్రామంలో అధిక వర్షాలకు దెబ్బతిన్న ఉద్యాన పంటలైన మిరప, బొప్పాయి పంటలను ఉద్యాన అధికారి ఎం.రవిబాబు మంగళవారం సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. నీరు నిలబడిన మిరప, బొప్పాఇ పంటలలో నీరు బయటకు పోయే వసతి కల్పించి తరువాత 13:0:45 5 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. అదే విధంగా కాపర్ ఆక్సీ క్లోరైడ్ లేదా సాఫ్ 3 గ్రాములు ఒక లీటరు నీటికి కలిపి నీరు నిలబడిన ప్రాంతాల్లో మొక్కల మొదల దగ్గర పోయాలన్నారు. తద్వారా వేరుకుళ్ళు తెగులు ఆశించకుండా నివారించవచ్చన్నారు. అదే విధంగా రాగల రోజుల్లో వర్ష సూచన ఉన్నందున పొలంలో నీరు నిలబడకుండా తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చందలూరు, మారెడ్డిపల్లి గ్రామ రైతులు, ఉద్యాన సమాయకులు డి.జాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్యకర్తలకి నివాళులర్పించిన ఎమ్మెల్యే, జిల్లా వైసీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

**దర్శి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



దర్శిలో మృతి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గాలి ప్రసాద్‌రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అనంతరం ముండ్లమూరు మండలంలోని శంకరాపురం గ్రామంలో మాజీ వాలంటీర్ నంబూరు డేవిడ్ తండ్రి యలమంద మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డేవిడ్ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సోము దుర్గారెడ్డి, సూదిదేవర అంజయ్య, మేడికొండ జయంతి, కుందురు నరసింహారెడ్డి, ఆవుల శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వరి పొలాలను సందర్శించిన కేవీకే శాస్త్రవేత్తలు

**ముండ్లమూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ముండ్లమూరులో జిల్లా ఆత్మ డీడీఏ ఒంగోలు సుబ్రహ్మణ్యం కేవీకే దర్శి కోఆర్డినేటర్ రమేష్, ఏఆర్ఎస్, దర్శి వరప్రసాద్, దర్శి వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో వరి పొలాలను క్షేత్ర సందర్శన చేయడం జరిగింది. ప్రస్తుతం కురిసిన వర్షాలకు, వరిలో ఉల్లికొడు ఉధృతిని గమనించడం జరిగింది. ప్రస్తుతం ఉన్న దశలో ఎటువంటి ఎరువులు వాడుకుంటే ఉల్లికోడు ఉధృతిని తగ్గించే పురుగు మందులువాడాలని సూచించారు. ముఖ్యంగా బెల్ట్ఎక్స్‌ఫర్ట్ అనే మందు ఎకరాకు 300 మి.లీ లేదా ఫిప్రోనిల్ 5 శాతం ఎస్సీ అనే మందు ఎకరాకు 400 మి.లీ లేదా పోలీస్ అనే మందును 100 గ్రాములు చొప్పున మార్చి మార్చి పిచికారి చేయాలని రమేష్ తెలియజేశారు. యూరియా వాడకాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్, వీఏఏలు శోభారాణి, బాల వెంకయ్య, ఎంపీఈఓ దయాసాగర్, రైతులు పాల్గొన్నారు.

## ఈదరలో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు: ఏడీఈ కే.పిచ్చయ్య

**ముండ్లమూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని ఈదర సబ్ స్టేషన్ నందు 1.60 కోట్లు వ్యయంతో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శి డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ కే.పిచ్చయ్య, ట్రాన్స్‌ఫార్మర్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జి.వినయ్‌కుమార్‌రెడ్డి, ముండ్లమూరు అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టి.అంకబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఈఓగా శ్రీకీర్తి బాధ్యతలు

**ముండ్లమూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలం మారెళ్ల క్లస్టర్ వ్యవసాయ శాఖ ఏఈఓగా వేమూరి శ్రీకీర్తి సోమవారం నూతన బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏఈఓ పోస్టు ఖాళీగా ఉండటంతో ఇక్కడకు వచ్చారు. ఈమె మేదరమెట్లలో పని చేస్తూ పదోన్నతిపై ముండ్లమూరుకు వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మారెళ్ళ క్లస్టర్ పరిధిలో గ్రామాల్లో వ్యవసాయ రైతులకు అందుబాటులో ఉండి వారికి సూచనలు, సలహాలు ఇస్తూ, రైతుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం వ్యవసాయాధికారి మహమ్మద్ ఫారుక్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## పోలీసు అమరవీరులవారోత్సవాల్లో భాగంగా రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా పోలీసులు


**దర్శి, అక్టోబర్ 22, ప్రభాతవార్త**



పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు దర్శి సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు దర్శిలోని పీజీఎన్ కళ్యాణ మండపంలో రక్తదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలు పోలీసు స్టేషన్ పరిదిలో పని చేసే పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా ఉత్సాహంగా ముందుకు వచ్చి169 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా నేడు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశామని, ఆరోగ్యంగా ఉండే ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని, వారు చేసే ఈ రక్తదానం ఆపదలో ఉన్న ఎంతో మంది ప్రాణాలను రక్షించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేసిన పోలీసు సిబ్బంది, విద్యార్థులు, ప్రజలకు పోలీసు అధికారులు ఫ్రూట్ జ్యూస్, బిస్కెట్లను అందజేశారు. సమాజం కొరకు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన సిబ్బంది, విద్యార్థులు, ప్రజలను జిల్లా అధికారులు అభినందించి, సర్టిఫికేట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ, దర్శి సర్కిల్ సీఐ రామారావు, ఎస్సైలు మురళి, నాగరాజు, మల్లిఖార్జున, బ్రహ్మానాయుడు, వేమన, శివ, బసవరాజు పాల్గొన్నారు.

## బోలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**బేస్తవారిపేట, అక్టోబరు 22 ప్రభాతవార్త :**



బొలేరో వాహనం ఢీకొని వ్యక్తి మృతిచెందిన సంఘటన బేస్తవారిపేట పట్టణం సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు బేస్తవారిపేట పట్టణ సమీపంలోగల రహదారిపై నిలుచొని వ్యక్తిని అటుగా వెళ్తున్న బొలేరో వాహనం ఢీకొని పొలాల్లోకి దూసుకెళ్ళింది. ఈ ఘటనలో వ్యక్తికి తీవ్రగాయాలు కాగా క్షతగాత్రుడిని వైద్యశాలకు తరలించగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతిచెందిన వ్యక్తి పేరు రామకృష్ణారెడ్డిగా గుర్తించారు.

# జాయింట్ పార్లమెంటరీ కమిటీలో ఎంపిల వాగ్వాదం
# గ్లాస్‌సీసా పగులగొట్టిన టిఎంసి ఎంపి, చేతికి తీవ్రగాయాలు

**న్యూఢిల్లీ,అక్టోబరు 22:** వక్ఫ్ చట్టాలకు తెచ్చిన సవరణల బిల్లుపై ఏర్పాటుచేసిన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో టిఎంసి ఎంపి బిజెపి ఎంపిల మధ్య జరిగిన వాగ్వాదం తీవ్రస్థాయికి చేరింది. ఒకదశలో ఆగ్రహం చెందిన టిఎంసి ఎంపి కల్యాణ్ బెనర్జీ గాజు సీసాను పగుల గొట్టడంతో ఆయనచేతికి గాయం అయింది. వెంటనే సిబ్బంది తేరుకుని ఆయనకు ప్రథమచికిత్స చేసి పంపించారు. వక్ఫ్‌బోర్డు బిల్లుకు తెచ్చిన సవరణలపై అధ్యయనం చేసేందుకు ఏర్పాటుచేసిన ఈ కమిటీలో టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ కూడా సభ్యులుగా ఉన్నారు. కల్యాణ్ బెనర్జీ గత డిసెంబరులో ఉపాధ్యక్షుడు జగదీప్‌ధంకర్‌ను మిమిక్రీ చేసి వార్తల్లో నిలిచారు. బిజెపి ఎంపి అభిజిత్ గంగోపాధ్యాయ్‌తో జరిగిన వాగ్వాదంలో ఆయన తారస్థాయికి చేరి ఆగ్రహం వ్యక్తం చేస్తూ టేబుల్‌పై ఉన్న గాజు సీసాను పగులకొట్టారు. ఆయన కుడిచేతికి గాయం కావడంతో ప్రాథమిక చికిత్స చేసారు. పార్లమెంటులో ఉన్న మెడికల్ సెంటర్‌కు ఆయన్ను రక్షణగా తీసుకెళ్లారు. కుడి బొటనవేలుపక్కన 1.5సెంటీమీటర్ల గాజు గాటుకు చికిత్సచేసారు. అలాగే చిన్నవేలుపై

### తదుపరి సమావేశానికి టిఎంసి ఎంపి కల్యాణ్‌బెనర్జీ సస్పెన్షన్

కూడా ఒక గ్లాస్ పగిలిన కోత ఉంది. ఆయన వెంటన ఆప్ ఎంపి సంజయ్‌సింగ్; మజ్లిస్ ఎంపి పార్టీ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీలు కూడా ఉన్నారు. ఈసంఘటన తర్వాత బెనర్జీ మీడియాతో మాట్లాడేందుకు తిరస్కరించారు. వచ్చే సమావేశానికి హాజరుకాకుండా ఆయన్ను సస్పెండ్ చేసినట్లు తేలింది. ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని బిజెపి ఎంపి నిషికాంత్ దూబే ప్రతిపాదించారు. రెండు ఒడిశా సంస్థలు నివేదిక ఇచ్చిన సందర్భంలో ఈ ఘర్షణ చోటు చేసుకుంది. వాటిపై విపక్ష ఎంపిలు ప్రశ్నిస్తున్న తరుణంలో బిజెపి ఎంపికి టిఎంసి ఎంపిలమధ్య తీవ్ర వాగ్వాదం చెలరేగింది. ఇద్దరు ఎంపిలమధ్య పతాకస్థాయికి చేరింది. అన్‌పార్లమెంటరీ పదజాలాన్ని కూడా ఉపయోగించారని తర్వాత కమిటీ చీఫ్ అభిప్రాయం వ్యక్తంచేసారు. దీనితో బెనర్జీ ఆగ్రహం



పట్టలేక టేబుల్‌పై ఉన్న గ్లాస్ సీసాను పగులకొట్టారు. విపక్ష ఎంపిలు ఈ కమిటీని బాయ్‌కాట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదొక పక్షపాత కమిటీ అని బిజెపిని ఎంపి జగదాంబికా పాల్‌ను ఛైర్‌పర్సనగా తొలగించాలని నిబంధనలకు అనుగుణంగా ఈ కమిటీ పనిచేయడంలేదని, నైతిక విలువలు కూడా లేవని శివసేన అరవింద్ సావంత్ పేర్కొన్నారు. ఆగస్టులోనే వక్ఫ్ సవరణ బిల్లు ప్రవేశపెట్టారు. విపక్ష ఎంపిలు నిరసనలతో జెపిసికి నివేదించారు. ఇదొక ప్రమాదకర చర్య అని సమాఖ్యవ్యవస్థపైనే దాడి అని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించడమేనని విపక్షాలు పేర్కొన్నాయి. విపక్ష నాయకులు ఒవైసీ, సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌లు కూడా వక్ఫ్ చట్టాలకు సవరణలను తీవ్రంగా వ్యతిరేకించారు. పాలకమండళ్లలో ముస్లిమేతరులను నియమించడాన్ని వారు తీవ్రంగా తప్పుపట్టారు. బిజెపికి చెందిన మూడుమిత్రపక్షాలు బీహార్‌సీఎం నితీష్ కుమార్ జెడియు, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబునాయుడు టిడిపి పార్టీల వైఖరి ఇపుడు కీలకంగా మారింది. వక్ఫ్ సవరణల బిల్లుకు వ్యతిరేకంగానే వారు మాట్లాడారు. అలాగే ప్రతి బోర్డులోను కనీసం ఇద్దరు మహిళలు డైరెక్టర్లుగా ఉండాలని కూడా కొత్తసవరణలు సూచిస్తున్నాయి. ముస్లిం మహిళల సాధికారతకోసం ఈ సవరణలుచేసామని, ఇప్పటివరకూ పాతచట్టాల్లో ముస్లిం పిల్లలు,మహిళలు ఎంతో ఇబ్బందులు పడ్డారన్నారు.

# బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్ చేస్తే రూ. 1,11,11,111ల నజరానా

### రాజస్థాన్ రాజ్‌పుత్ కర్ణిసేననేత ప్రకటన


**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** గుజరాత్‌లోని సాబర్మతి జైలులో ఉన్న మాఫియా డాన్ లారెన్స్ బిష్ణోయ్‌ను ఎన్‌కౌంటర్‌చేసిన వారికి ఒక కోటి 11 లక్షల 11 వేల 111 రూపాయలు బహుమతిగా ఇస్తామని రాజ్‌పుత్ క్షత్రియ కర్ణిసేన ప్రకటించింది. ఈ క్యాష్‌ఫర్ మర్డర్ అవార్డును క్షత్రియ కర్ణిసేన నాయకుడు రాజ్‌షెకావత్‌ప్రకటించారు. ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేది హత్యకు ప్రతీకారంగానే ఈ నగదు రివార్డును ప్రకటించినట్లు తెలిపారు. లారెన్స్‌బిష్ణోయ్ గ్యాంగ్ సభ్యులే గోగామేదిని ఆయన నివాసంలోనే కాల్పులు జరిపి హత్యచేసారు. గత ఏడాది డిసెంబరునెలలో గోగామేధితననివాసంలో టీ సేవిస్తున్న సమయంలోనేఆయనతో కూర్చుని ఉన్న ఇద్దరు దుండగులు కాల్పులుజరిపి ఆయన్ను హత్యచేసారు. ఆయన సెక్యూరిటీ గార్డును కూడా తీవ్రంగా గాయపరిచారు. షూటర్లలో ఒకటయిన నవీన్‌సింగ్ షెకావత్‌కూడా కాల్పుల్లో చనిపోయాడు. ఈ హత్యజరిగిన కొద్దిసేపటికే గోల్డీబ్రార్, లారెన్స్ బిష్ణోయ్ అనుచరుడుగా భావిస్తున్న రోహిత్ గోదారా ఈ హత్యను తామే చేసినట్లు సోషల్‌మీడియాలోప్రకటించాడు. నేను రోహిత్ గోదారా కపూర్సారి గోల్డీబ్రార్ సోదరుడినని చెప్పుకున్న గోదారా సుఖ్‌దేవ్ గోగామేది





హత్యకు తామే బాధ్యులమని ప్రకటించి మా శత్రువులను కడతేర్చడమే మాలక్ష్యమని ప్రకటించాడు. రాజస్థాన్ వ్యాప్తంగా రాజ్‌పుత్‌సేనలు భారీ ఆందోళనలు నిర్వహించాయి. రాజ్‌పుత్‌నేత హత్యకు బాద్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. కర్ణిసేన, రాజ్‌పుత్ సామాజికవర్గంపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది. రాజస్థాన్‌లో రాజకీయ మార్పిడి జరుగుతున్న తరుణంలో ఈసంఘటన తీవ్రస్థాయిలో ప్రభావం చూపించింది.

కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి గద్దె దించి పాలనపగ్గాలు చేపట్టిన సంగతి తెలిసిందే. తన విడియో సందేశంలో ఇపుడు కర్ణిసేన నేత రాజ్ షెకావత్ మాట్లాడుతూ లారెన్స్ బిష్ణోయ్ మా విలువైన వజ్రాన్ని చంపివేసాడని, అమర్ షహీద్ సుఖ్‌దేవ్‌సింగ్ గోగామేధీజీ ఆత్మశాంతిం చాలంటే బిష్ణోయ్ అంతం కావాల్సిందేనని చెప్పుకొచ్చాడు. గోగామేది హతనయతర్వాత పోలీసులు అశోక్ మేఘవాల్ అనే కీలక నింది తుడుతోపాటు మరో ఎనిమిది మందిని అరెస్టు చేసారు. విభిన్నరాష్ట్రాల్లో దర్యాప్తు చేసారు. ఎన్ఐఎ ఈ కేసుదర్యాప్తు చేసింది. మొత్తం రాజస్థాన్, హర్యానాల్లోని 31 ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. భారీ సంఖ్యలో పిస్తోళ్లు, ఆయుధ సామగ్రి, మొబైల్‌ఫోన్లు, సిమ్‌కార్డులు,డిజిటల్ విడియోరికార్డర్లు, ఆర్థిక పత్రాలను స్వాధీనంచేసుకున్నారు. గోగామేధి హత్యకు మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న రోహిత్ గోదారాను మాత్రం గుర్తించలేదు. నిఘా వేగుల సమాచారం ప్రకారం గోదారా నకిలీపాస్‌పోర్టుసాయంతో పవన్‌కుమార్ పేరిట భారత్‌నుంచి పరారయినట్లు తేలింది. ఇంటర్‌పోల్ ఆతడికోసం రెడ్‌నోటీస్ జారీచేసింది. కెనడాలో ఉన్నట్లుగా ఇంటర్‌పోల్ గుర్తించింది. గోదారాపై 32 క్రిమినల్‌కేసులు రిజిస్టరు అయి ఉన్నాయి. వాటిలో సొమ్ములకోసం దోపిడీ దౌర్జన్యం, హత్య వంటి కేసులే ఉన్నాయి. భారత్‌కు మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్స్‌లో గోదారా కూడా ఒకరు.



# కోల్‌కతా వైద్యురాలి తండ్రి అమిత్‌షాకు లేఖ

### దీక్షలు విరమించిన కోల్‌కతా వైద్యులు

**కోల్‌కతా, అక్టోబరు 22:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆర్జీకర్ హత్యాచార ఘటనలో మృతురాలి కుటుంబం న్యాయం కోసం డిమాండ్ చేస్తోంది. తమకు సాయం చేసేవారు ఎవరూ లేరని ఆవేదన వ్యక్తంచేస్తోంది. కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు మృతురాలి తండ్రి రాసిన లేఖలో ఇదే అంశాలను పొందుపరిచారు. నా కుమార్తెకు జరిగిన అమానవీయ ఘటన తర్వాత మా కుటుంబం అంతా తీవ్ర మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. మేం నిస్సహాయులమనే భావన కలుగుతోంది. ఈ కేసు త్వరితగతిన పూర్తయ్యేందుకు మా కుమార్తెకు న్యాయం జరిగేందుకు మీ మార్గదర్శకత్వం ఉపయోగపడు తుందని నమ్ముతున్నానని, ఇదే విషయమై మిమ్మల్ని కలుసుకునే అవకాశం కల్పించాలని ఆయన లేఖలో రాసారు. మంత్రికి ఆయన తన లేఖను ఈమెయిల్‌చేసారు. ఈ హత్యాచార ఘటన తర్వాత తీవ్రస్థాయిలో ఆందోళనలు జరిగాయి. సంజయ్‌రాయ్ ఏకైక నిందితుడని సిబిఐ ఛార్జిషీటు దాఖలుచేసింది. మరోపక్క తమ డిమాండ్లను నెరవేర్చాలంటూ వైద్యవిద్యార్థులు నిరవధిక నిరాహారదీక్షలుచేపట్టిన విరమించారు. దీక్షల్లో కొందరి ఆరోగ్యం క్షీణించడంతో అప్రమత్తం అయిన బెంగాల్ ప్రభుత్వం వారితో చర్చలు జరిపింది. అవి సఫలంకావడంతో వారు దీక్ష విరమించారు. రాష్ట్ర ఆందోళనను విరమించారు. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రికి బాధిత కుటుంబంలేఖలు రాయడం ఇపుడు బెంగాల్‌లో చర్చనీయాంశంగా మారింది. ఇదిలా ఉండగా బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలంటూ నిరవధిక దీక్షలు పునరుద్ధరించిన వైద్యులు పశ్చిమబెంగాల్‌ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇచ్చిన హామీలతో దీక్షలు ఉపసంహరించాలని నిర్ణయించారు.దీనితో ఇప్పటి వరకూ ఎదుర్కొన్న రోగుల ఇబ్బందులకు తెరపడింది. ఔట్‌పేషెంట్, అత్యవసర వార్డుల్లో విధుల్లోకి చేరేందుకు వైద్యులు అంగీకరించడంతో సమ్మెవిరమణతో సమస్య సుఖాతమైందని టిఎంసి నేతలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# పట్టాలు తప్పిన షాలిమార్ ఎక్స్‌ప్రెస్

**నాగ్‌పూర్, అక్టోబరు 22:** షాలిమార్ ఎక్స్‌ప్రెస్ రైలుకు తృటిలో పెనుప్రమాదం తప్పింది. 18029 నెంబరు గల ఈ ఎక్స్‌ప్రెస్ రైలులోని రెండు బోగీలు పట్టాలు తప్పాయి. అయితే లోకోపైలట్ అప్రమత్తం అయి రైలును వెంటనే నిలిపివేయడంతో పెనుముప్పు తప్పినట్లయింది. ఈ ఘటనలో ప్రయాణీకులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్ నగర సమీపంలో గల కాలమ్నా రైల్వేస్టేషన్‌కు కొద్దిదూరంలో ఈఘటన చోటుచేసుకుంది. రైలు పట్టాలు తప్పడంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించాల్సిన కొన్ని రైళ్లనునిలిపివేసారు. మరికొన్ని రైళ్లను దారిమళ్లించారు. ప్రస్తుతం పట్టాలు తప్పిన బోగీలను సరిచేసి మళ్లీట్రాక్ ఎక్కించే పనులు కొనసాగుతున్నాయి. ఈపునరుద్ధరణ పనులు పూర్తయితే రైలు బయలుదేరుతుందని అధికారులు తెలిపారు. రైలు పట్టా



లు తప్పినదృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. ఎస్‌వన్, ఎస్‌టూ కోచ్‌లతో పాటు గూడ్స్‌కోచ్ పట్టాలు తప్పినట్లు తేలింది. అయితే ఇప్పటి వరకూ ఎలాంటి గాయాలు ఎవ్వరికీ కాలేదని తేలింది. అధికారులు ఆప్రాంతంలో తక్షణ చర్యలు చేపట్టారు.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో పేలుడు

### 16 మందికి తీవ్రగాయాలు, ముగ్గురి పరిస్థితి విషమం

**జబల్‌పూర్, (మధ్యప్రదేశ్), అక్టోబరు 22:** మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో 16 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. మంగళవారం ఉదయం ఖమారియాలోని ఆర్డినెన్స్‌ఫ్యాక్టరీ సెంట్రల్ సెక్యూరిటీ ఇన్‌స్టిట్యూట్‌వద్ద ఈ పేలుడు జరిగింది. బాంబులు, ఇతర మందుగుండు సామగ్రిని ఇక్కడ తయారుచేస్తుంటారు. ముగ్గురిపరిస్థితి విషమంగాఉండటంతో వారిని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాంబు ఫిల్లింగ్ ప్రక్రియలో హైడ్రాలిక్ వ్యవస్థ దెబ్బతి నడంతో ఎఫ్-6 సెక్షన్‌లోని 200 మందికి ఈ పేలుడు




ప్రభావం తీవ్రంగా సోకిందని తేలింది. ఈపేలుడుశబ్దం సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వరకూ విని పిస్తుందని కూడా ఫ్యాక్టరీ అధికారులు తెలిపారు. ఫ్యాక్టరీ సమీపంలో నివసిస్తున్న నివాసితులు ఇదొక భూకంపం అని భయపడి ఇళ్లనుంచి పరుగులు కూడా తీసారు. ఫ్యాక్టరీ జనరల్‌మేనేజర్, ఇతర సీనియర్ అధికారులు సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిశీలన చేసారు. అయితే ఎలాంటి అధికారిక ప్రకటన మాత్రం చేయలేదు.



# ఉదయనిధి మరోమారు 'సనాతన' దుమారం

**చెన్నై, అక్టోబరు 22:** సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ గతంలో వివాదాస్పద వ్యాఖ్యలుచేసిన తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోమారు ఆ వ్యాఖ్యలపై స్పందించారు. తాను చేసిన వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని తేల్చిచెప్పారు. గత ఏడాది సెప్టెంబరులో చేసిన తన వ్యాఖ్యలను తప్పుగా అర్థంచేసుకున్నారని చెప్పారు. ద్రవిడనేతలు పెరియార్, మాజీ సీఎంలు సిఎన్ అన్నాదురై, ఎం కరుణనిధి అభిప్రాయాలే తాను చెప్పానని అన్నారు. మహిళలను చదువుకునేందుకు అనుమించడంలేదని, వారు ఇల్లు విడిచి బయటకు రాకూడదని, భర్తలు మరణిస్తే వారు కూడా చచ్చిపోవాలని, పెరియార్ దీనిని తీవ్రంగా ఖండించారని ఉదయనిధి గుర్తుచేసారు. తానిప్పుడు పెరియార్, అన్నాదురై, కళైనార్(కరుణానిధి) మాటలనే చెప్పానని ఉదయనిధి వివరించారు. సీఎం స్టాలిన్ కుమారుడయిన ఉదయనిధి గత ఏడాది సెప్టెంబరులో ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ సనాతన ధర్మంపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. సనాతన ధర్మాన్ని డెంగ్యూ మలేరియాతో పోల్చారు. దానిని నిర్మూలించాల్సిన అవసరం ఉందని చెప్పారు. సనాతన నిర్మూలన సదస్సులో మాట్లాడుతూ ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా విమర్శలకు దారితీసాయి. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయం సమానత్వానికి వ్యతిరేకమని ఉదయనిధి అన్నారు. అయితే తన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఒక్క తమిళనాడులోనే కాదు దేశవ్యాప్తంగా తనపై కేసులు నమోదయ్యాయని, క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారని, అయితే చెప్పాల్సిన అవసరం లేదని నా వ్యాఖ్యలకు నేను కట్టుబడి ఉన్నానని అన్నారు. నేను కళైజ్ఞర్ మనవడినని, క్షమాపణలు చెప్పే ప్రసక్తేలేదని ఉదయనిధి తేల్చిచెప్పారు.





# భారీ వర్షాలకు కూలిన నిర్మాణంలోని భవనం

### శిథిలాల కింద చిక్కుకున్న 12మంది వెలికితీతకు రక్షణ బృందాలు

**బెంగళూరు, అక్టోబరు 22:** నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో సుమారు 12 మంది వరకూ ఈ శిథిలాలకింద చిక్కుకున్నట్లు తేలింది. మంగళవారం బెంగళూరులో కురిసిన అకాల వర్షాలకుగాను నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయింది. తూర్పు బెంగళూరులోని బాబుసపల్యా ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. ముందు శిథిలాలను తొలగించి చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు రక్షణ బృందాలు అక్కడకు చేరాయి. ఇప్పటివరకూ ముగ్గురిని వెలికి తీసినట్లు తేలింది. అతిభారీ వర్షాల కారణంగా బెంగళూరులోని లోతట్టుప్రాంతాలు చెరువుల్లా మారిపోయాయి. యెలహంకలోని అపార్టుమెంట్ కాంప్లెక్స్, బెంగళూరు సరిహద్దులు మొత్తం పడవల్లో తిరిగేపరిస్థితి తలెత్తింది. భారీ ఎత్తునవరదలు పొంగినట్లుగా నగర శివార్లు తయారయ్యాయి. డిప్యూటిసిఎం డికెశివకుమార్ మాట్లాడుతూ ప్రకృతిని నిలువరించలేమని, అయితే ప్రజలు ఇబ్బందులు పాలుకాకుండా అన్నిచర్యలుచేపట్టామన్నారు. దుబాయి, ఢిల్లీల్లో ఏంజరుగుతుందో అందరూ చూస్తున్నారని, ఢిల్లీలో కాలుష్యం, దుబాయిలో వర్షాలు దంచి కొడుతున్నాయన్నారు. వాస్తవానికి ఇవి కరువు పీడితప్రాంతం అయినా కూడా వర్షాలు కుంభవృష్టితో కురిసాయన్నారు. అదే స్థితి దేశంలోని అనేక ప్రాంతాల్లో చోటుచేసుకుంది. వరద సహాయక బృందాల నుంచి సమాచారం తీసుకుంటున్నామని, తక్షణ సహాయక చర్యలు చేపట్టినట్లు మంత్రి వివ రించారు. నగరంలోని వీధులన్నీ చెరువులను తలపిస్తున్నాయి. ఎక్కడికక్కడ భారీగా వర్షపునీరు నిలిచిపోయింది. ఈ నీటికి చేపలు కూడా కొట్టుకురావడంతో స్థానికులు చేపలు పట్టేందుకు పోటీపడ్డారు. భారీ వర్షాలు, వరదల కారణంగా బెంగళూరు ప్రజలకు ఎన్నడూలేని ఇక్కట్లు ఎదురయ్యాయి. కొన్ని చోట్ల వరదనీరు ఏకంగా ఇళ్లలోకే ప్రవేశించింది. దాంతో కింద కాలుపెట్టలేక మంచాలపైనా, టేబుళ్లపైనే గడపాల్సిన దుస్థితి నెలకొంది. అటు ఆంధ్రప్రదేశ్ లోనూ దానా తుపాను ప్రభావంతో వర్షాలు కురుస్తున్నాయి. అనంతపురం జిల్లాలో కుంభ వృష్టికి వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి.



# ఇజ్రాయెల్ ప్రతీకారదాడులకు అమెరికా బాధ్యత వహించాల్సిందే

### ఇరాన్ దౌత్యవేత్త కీలక వ్యాఖ్యలు

**టెహ్రాన్, అక్టోబరు 22:** హెజ్‌బొల్లా అధినేత నస్రల్లా మరణం తర్వాత ఈ యేడాది అక్టోబర్ 1న ఇరాన్ ఇజ్రాయెల్‌పై క్షిపణి దాడులతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈ దాడులకు ప్రతీకారం తీర్చుకునేందుకు ఇజ్రాయెల్ సన్నద్ధమవుతుందనే వార్తలతో పశ్చిమాసియాలో పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. ఈ క్రమంలో ఇరాన్ దౌత్యవేత్త ఒకరు కీలక వ్యాఖ్యలు చేశారు. నెతన్యాహు సర్కార్ తమపై ప్రతీకార దాడులకు పాల్పడితే అందుకు అమెరికానే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయూద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితికి ఇరాన్ రాయబారి అమీర్ సయేద్ ఇరావని అన్నారు. ఈ మేరకు ఆయన ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియా గుటెరస్, భద్రతా మండలి స్విస్ ప్రెసిడెన్సీలకు లేఖ రాశారు. ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ దాడుల ప్రణాళికపై తనకు అవగాహన ఉందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఇటీవల ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు బదులిచ్చారు. దీంతో బైడెన్ వ్యాఖ్యలపై అమీర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తమపై ఇజ్రాయెల్ చేసే చట్టవిరుద్ధమైన సైనిక దురాక్రమణపై అమెరికా మౌనంగా ఉంటుందంటే ఆ దేశానికి మద్దతివ్వడమే అవుతుంది. బైడెన్ తాజా ప్రకటన తీవ్ర ఆందోళనకరమైనది, రెచ్చగొట్టే విధంగా ఉంది. అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్య సమితి ప్రాథమిక సూత్రాలను ఉల్లంఘిస్తూ ఇరాన్‌కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసే దురాక్రమణ చర్యలకు అమెరికా పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుంది అని ఇరావని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఇక, అక్టోబర్ 1న ఇరాన్ భారీ బాలిస్టిక్ క్షిపణులతో ఇజ్రాయెల్‌పై దాడులు చేసింది. వీటిల్లో కొన్ని లక్ష్యాలకు అత్యంత సమీపంలో పడ్డాయి. మిగిలిన వాటిని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు అడ్డుకొన్నాయి.ఇందుకు ప్రతీకార చర్య తప్పదని టెల్ అవీవ్ ఇప్పటికే స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే టెహ్రాన్‌పై దాడులకు ఇజ్రాయెల్ సైన్యాన్ని సిద్ధం చేసిందనే వార్తలు ఆందోళన రేకెత్తిస్తున్నాయి.



# ఎస్4 అనే కోడ్‌నేమ్‌తో న్యూక్లియర్ సబ్ మెరైన్ ఆవిష్కరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 22:** అణుశక్తికి పదును పెట్టుకోవడంలో భారత్ మరో అడుగు ముందుకు వేసింది. విశాఖ తీరంలో నౌకాదళం అణుసామర్థ్యంతో కూడిన దేశ తొలి బాలిస్టిక్ క్షిపణి వ్యవస్థ కలిగిన 4వ జలాంతర్గామిని ఆవిష్కరించినట్లు సమాచారం. విశాఖపట్టణంలోని షిప్ బిల్డింగ్ సెంటర్‌లో ఈ కార్యక్రమం జరిగినట్లు తెలుస్తోంది. దామగుండంలో విఎల్‌ఎఫ్ రాడార్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మర్నాడే ఈ కార్యక్రమం జరిగినట్లు కథనాలు వెలువడ్డాయి. ఈ యేడాది ఆగస్టులో ఎస్ఎస్‌బిఎన్ అరిఘాత్‌ను రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నౌకాదళానికి అందచేశారు. వచ్చే ఏడాదికి ఈ శ్రేణిలో నాలుగో సబ్‌మెరైన్ ఐఎన్ఎస్ అరిధమాన్‌ను సిద్ధం చేయనున్నట్లు నేవీ అధికారులు పేర్కొన్నారు. ఇండో, పసిఫిక్ రీజియన్‌లో శత్రువులను ఎదుర్కోవడంలో జలాంతర్గాములు మెరుగైన పాత్ర పోషిస్తాయని నాడు వెల్లడించారు. సాధారణంగా భద్రతా కారణాల రీత్యా వీటిని తొలుత కోడ్ నేమ్‌లతో పిలుస్తారు. ఈ క్రమంలోనే ఐఎన్ఎస్‌కు చక్రకు ఎస్1 అని పేరు ఇవ్వగా ఎస్2గా అరిహంత్, ఎస్3గా అరిఘాత్, ఎస్4గా అరిధమాన్ ఉన్నాయి. తాజాగా ఆవిష్కరించిన సబ్‌మెరైన్‌కు ఎస్4 అని కోడ్‌నేమ్ ఇచ్చారు. దీనికి త్వరలోనే అధికారిక పేరు ఇవ్వనున్నారు. ఈ న్యూక్లియర్ సబ్‌మెరైన్‌ను దాదాపు 75 శాతం స్వదేశీ టెక్నాలజీతో తయారుచేశారు.

3,500 కిలోమీటర్ల రేంజ్ ప్రయాణించగల కె4 న్యూక్లియర్ బాలిస్టిక్ క్షిపణులను అమర్చే సామర్థ్యం వీటికి ఉంది. ఈ క్షిపణులను నిట్టనిలువుగానూ ప్రయోగించే వీలు ఉంటుంది. ఎస్ఎస్‌బిఎన్ శ్రేణిలో తొలి తరం అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌లో 750 కిలోమీటర్ల రేంజ్ గల కె15 న్యూక్లియర్ క్షిపణులను అమర్చే వీలుండగా ఆ తర్వాత అప్‌గ్రేడ్ చేసిన సబ్‌మెరైన్‌లలో కె4 క్షిపణులను అమర్చే సామర్థ్యం ఉంది.

23-10Pg6exHMNWJQE.qxd:23-10Pg6exHMNWJQE.qxd 01/01/01 9:36 AM Page 1



# పనుల కోసం ప్రజల్ని కార్యాలయాల చుట్టూ తిప్పుకునే సంప్రదాయానికి స్వస్తి చెప్పండి!

## - ఇది ప్రజా ప్రభుత్వం: సమస్యల పరిష్కారమే లక్ష్యం

## - జవాబుదారీతో పని చేయని అధికారులకు చోటు లేదు!

## - ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి


సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జలవెంకట సుధీర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త** ప్రజలు తెలుగుదేశం పార్టీపై నాయకుడు చంద్రబాబు నాయుడుపై ఎంతో నమ్మకంతో ఓట్లు వేసి తిరుగులేని మెజారిటీతో గెలిపించారు. వారి ఆలోచనలు ఎన్నో ఉన్నాయి. చిన్న చిన్న పనులకు ప్రజల్ని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ 'ప్రదక్షిణ'లు చేయించుకునే సంప్రదాయానికి పాలనకు అధికారులు స్వస్తి చెప్పాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్పష్టం చేసారు. పంచాయతీరాజ్ అతిధి గృహంలో మంగళవారం నియోజకవర్గంలోని అన్ని శాఖల అధికారులకు సమావేశం జరిపారు. ఇక్కడ జరుగుతున్న పనులను సమీక్షించారు. సుధీర్‌రెడ్డి గెలిచిన తరువాత అధికారులకు మొదటి సమావేశం నిర్వహించటం ఇదే మొదటి సారి. ఈ సమావేశంలో ఆయన అలోచనలు, అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలను అధికారులకు వివరించారు. అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్రం కేంద్రం నుంచి నిధులు తీసుకురావటం తన పని అని వాటిని సద్వినియోగం చేస్తూ ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అధికారులదే అని గుర్తించుకోవాలని అధికారులకు సూచించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గానికి గుండె వంటిది మున్సిపాలిటీ. ఇక్కడ మున్సిపాలిటీతో పాటు ప్రపంచ ప్రసిద్ది చెందిన పంచభూత లింగాల్లో ఒకటి అయిన వాయులింగేశ్వరుడు వెలసి ఉన్నాడు. ఇక్కడకు నిత్యం వేలాది మంది భక్తులతో పాటు అతిధులు వస్తుంటారని వారు మెచ్చుకునే రీతిలో పట్టణాన్ని తీర్చి దిద్దాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. ఇక్కడ పని చేసే అధికారులు నిత్యం ప్రజలకుఅ ఒదుబాటులో ఉండాలన్నారు. అంతేకాక నియోజకవర్గం విస్తృతమైనది. వ్యవసాయ ప్రధాన ప్రాంతం కాబట్టి మండలంలోని మారుమూలల నుంచి వచ్చే ప్రజల సమస్యలను ఒక్కొసారి గుర్తించి పరిష్కరించాలన్నారు. దానికి పలుకుబడి ఉత్తరం కావాలని దక్షిణ కోసం మళ్ళీ మళ్ళీ తిప్పుకునే సంప్రదాయానికి స్వస్తి చెప్పాలని సుధీర్‌రెడ్డి తన అభిప్రాయాన్ని వివరించారు. ఒక్కసారి ఒక సమస్యతో వచ్చిన వారు మళ్ళీ మళ్ళీ రాకుండా పరిష్కరించాలని సూచించారు. ముఖ్యంగా రెవెన్యూ పరంగా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారి తనంతో పని చేయాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం డిసెంబర్ వరకు ఇక్కడ భారీ వర్షాలు కురుస్తాయి. కాబట్టి పట్టణంలోనూ, గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎం.ఎల్.ఏ సూచించారు. గతంలో నిధుల కొరత ఉండేదని కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. గ్రామాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నారు. కాబట్టి అధికారులు అప్రమత్తంగా పనులు చేయించాలని ఎంఎల్ఏ సూచించారు. ఇక శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో పారిశుద్ధ్యంతో పాటు అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా రెవెన్యూశాఖలో పట్టాదారుపాస్ పుస్తకాల కోసం రైతులు ఎన్ని సార్లు తిరగాలని సమావేశంలో నిలదీశారు. ఇళ్ళపై సాగుతున్న విద్యుత్ పోల్స్‌ను తొలగించాలని ఆశాఖ అధికారులకు ఆదేశించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం. నాలుగుమాడా వీధులు కీలకం. ఇక్కడ ట్రాపిక్ అస్తవ్యస్తంగా మారింది. ఆటోల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ట్రాఫిక్ నిబంధనలపై ఆటోల డ్రైవర్లకు అవగాహన కల్పించాలన్నారు. పట్టణంలో వారిని నియంత్రించాలని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సూచించారు. నేర రహిత పట్టణంగా తీర్చి దిద్దుటకు దేవస్థానంతో చర్చించి రూ.50లక్షలతో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తామన్నారు. వాటికి డ్రోన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు .ఆధ్యాత్మిక దివ్యక్షేత్రంలో మత్తు పదార్దాలకు దూరంగా ఉండేలా చూడాలన్నారు. ఇది ఫ్రెండ్లీ ప్రభుత్వం అనే భావన ప్రజల్లో కలగాలని గత పరిపాలనకు ప్రస్తుత పాలనకు మార్పు ప్రజలకు కనబడేలా అధికారులు పని చేయాలని సుధీర్‌రెడ్డి సూచించారు. పారదర్శక అభివృద్ధి పాలనకు అధికారులు సంపూర్ణమద్దతు ఇవ్వాలని కోరారు. అ సమీక్షలో దేవస్థానం అధికారులు మినహా అన్ని శాఖల అధికారులు హాజరయ్యారు.

# ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు

## - నారా భువనేశ్వరి - వర్చువల్ విధానంలో ఉచిత డిఎస్సీ శిక్షణ ప్రారంభం

**కుప్పం, అక్టోబర్ 22 ప్రభాతవార్త** ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవలు అందిస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం కుప్పంలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున నిరుద్యోగ యువతకు ఉచిత డిఎస్సీ శిక్షణ తరగతులను ఆమె వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి యువతను ఉద్దేశించి ప్రసంగించారు. సేవా కార్యక్రమాల్లో ఎన్టీఆర్ ట్రస్ట్ గతంలో ప్రభుత్వాల కంటే ముందుంటామని పేర్కొన్నారు. దాతల సహకారంతో ట్రస్ట్ తరపున పదేళ్లుగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. కుప్పం ప్రాంతంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా డిఎస్సీ శిక్షణ ఇవ్వాలని భావించి తరగతులు ప్రారంభించామన్నారు. యువత కూడా శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకుని ముందుకుసాగాలని అలాగే అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులుగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. 2009నుంచి ట్రస్ట్ తరపున డిఎస్సీ, పోలీసు ఉద్యోగాలకు సంబంధించి ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 2010లో 180మందికి శిక్షణ ఇవ్వగా 36మంది సైనికులుగా ఎంపికయ్యారన్నారు. 2012లో 200మందికి డిఎస్సీ శిక్షణ ఇవ్వగా 16మంది, 2016లో 200మందికి గాను 27మంది ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. 2018లో 350మందికి పోలీసు శిక్షణ ఇవ్వగా 12మంది ఉద్యోగాలు సాధించారన్నారు. వీటితో పాటు ఎంసెట్, ఇతర పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సిఇఒ రాజేంద్రకుమార్ మాట్లాడుతూ నిజం గెలవాలి కార్యక్రమం సందర్భంగా మహిళల ఇబ్బందులు తెలుసుకున్న నారా భువనమ్మ కుప్పంలో మహిళలకు ఉచిత కుట్టుశిక్షణ ఇప్పించి మిషన్లు, చిరువ్యాపారులకు తోపుడు బళ్లు అందించారన్నారు. త్వరలో మరిన్ని కార్యక్రమాలు ట్రస్ట్ ద్వారా చేపడతామన్నారు. కుప్పంలో నిరుద్యోగ యువతకు డిఎస్సీ శిక్షణ కల్పించాలని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారన్నారు. ఇప్పటికే 1200మంది దాకా శిక్షణకు రిజిస్టర్ చేసుకున్నారన్నారు. 25లక్షల వ్యయంతో శిక్షణ తరగతులు, స్టడీ మెటీరియల్ అందిస్తున్నట్లు చెప్పారు. కుప్పం ప్రజలకు అమ్మలా ఉండి నారా భువనమ్మ కుప్పం ప్రజలను మరింత ఆదుకోవాలని ఎమ్మెల్సీ, సమన్వయకమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున విద్య, వైద్య రంగాల్లో సేవలు అందిస్తున్నారన్నారు. కుప్పంలో ఎన్టీఆర్ సంజీవని ఆరోగ్య కేంద్రం, ఎన్టీఆర్ ఆరోగ్య రథాలు ఏర్పాటుచేయించారన్నారు. గత ప్రభుత్వం డిఎస్సీ నిర్వహించకపోగా సిఎం చంద్రబాబునాయుడు 16347పోస్టుల మెగా డిఎస్సీ నిర్వహణకు తొలిసంతకం చేశారని గుర్తు చేశారు. కుప్పం యువతకు ఈరోజు మంచి రోజు అని ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత డిఎస్సీ శిక్షణ తరగతులు ప్రారంభించడం ఆనందంగా ఉందని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. కుప్పం అన్ని రంగాల్లో ఆదర్శం కావాలని సిఎం చంద్రబాబునాయుడు తమను ఆదేశించారన్నారు. 17శాఖల పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. యువతకు కెరీర్ గైడెన్స్, డిఎస్సీ శిక్షణ తరగతులను తాను స్వయంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

కుప్పంలో కంటి వెలుగు కార్యక్రమంలో ఉచితంగా కంటి ఆపరేషన్లు, కళ్లద్దాలు ప్రజలకు అందించా మన్నారు. నారా భువనమ్మ దత్తత తీసుకున్న పైపాళ్యం, కంచిబందార్లపల్లి గ్రామాల అభివృద్ధికి రెండు కోట్ల నిధులకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఎపిఎస్ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, రాష్ట్ర నేతలు డా॥ సురేష్‌బాబు, డా॥ వెంకటేష్, గోపీనాథ్, మున్సిపల్ టిడిపి అధ్యక్షుడు రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ముగం, మహిళా నేత భాగ్యలక్ష్మి త్రిలోక్, ఉపాధ్యా యులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

# అనంతపురం జిల్లాలో భారీ వర్షం

## - రాప్తాడు, అనంతపురం అర్బన్ నియోజకవర్గాల్లో భారీ నష్టం - ఉధృతంగా ప్రవహిస్తున్న పండమేరు

## - శివారు కాలనీలు జలమయం - వరద నష్టం ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి పర్యటన


వర్షంతో చనిపోయిన మేకలు, గొర్రెలు


బాధితులకు సహాయం చేస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురంజిల్లాలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. కొన్ని చోట్ల భారీ వర్షం బీభత్సం సృష్టించడంతో ప్రజలు ఇక్కట్లకు గురవుతున్నారు. రోడ్లపై నీరు రావడంతో ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్ అయింది. ముఖ్యంగా రాప్తాడు నియోజకవర్గంలో భారీ వర్షం కురవడం, చెరువులు నిండిపోవడంతో పండ మీరు వంక ఉధృతంగా ప్రవహించి అనంతపురం నగర శివారు కాలనీలు జలమయం అయ్యాయి. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులు వర్షంతో నష్టం జరిగిన ప్రాంతాలను పరిశీలించారు. అధికారులతో కలిసి బాధజతులకు సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పాట్లు పర్య వేక్షించారు. శ్రీ సత్యసాయి జిల్లాలో సోమవారం రాత్రి భారీ వర్షాలు కురవడంతో పలు చోట్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెనుకొండ మండలం గుట్టూరు సమీపంలో జాతీయ రహదారిపై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కియా ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి జేసిబి సహయాంతో వరద నీటిలో చిక్కుకున్న వాహనాలను బయటకు తరలించారు. అక్కడ ఐదు కి.మీ.ట్రాఫిక్ అగినట్లు తెలు స్తోంది. మరోవైపు అనంత పురం నగర శివారులోని పలు కాలనీల్లోకి నీరు భారీగా చేరింది. దీంతో అప్రమత్తమైన పోలీసులు ముందస్తుగా కాలనీవాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ స్వయంగా అక్కడికి వెళ్లి పర్యవేక్షించారు. రాప్తాడు నియోజక వర్గంలో విస్తృతంగా కురుస్తున్న వర్షాల కారణంగా పండమేరు వంక గత రాత్రి నుంచి ఉధృతంగా ప్రవహించడంతో శివారుకాలనీలో జలమయమై ప్రజలు అనేక ఇక్కట్లకు గురయ్యారు. అనంతపురం రూరల్ పంచాయితీలోని రామకృష్ణ కాలనీ, నారాలోకేష్ కాలనీ, సుశీలరెడ్డి కాలనీ, తిమ్మానాయుడు కాలనీ, అభ్యుదయ కాలనీల్లోని వరద నీరు వచ్చింది. దీంతో కాలనీలో వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకున్న అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాత్రి నుంచి అధికారులను అప్రమత్తం చేశారు. అర్ధరాత్రి ఒంటిగంట నుంచి సహాయక చర్యలు చేపట్టారు. వరద బాధితుల కోసం జెఎన్టఇయూ వద్దనున్న ఎలక్ట్రిసిటీ బోర్డు గెస్ట్‌లో పునరావాస కేంద్రం ఏర్పాటు చేశారు. ఇవాళ ఉదయం వరద ప్రభావిత కాలనీలో ఎమ్మెల్యే దగ్గుపాటి పర్యటించారు. బాధజతులందరిని పరామర్శించారు. ఇళ్లలోకి నీరు చేరి భారీగా నష్టపోయామని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. అధైర్య పడవద్దని ప్రభుత్వం కచ్చితంగా ఆదుకుంటుందని దగ్గుపాటి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ.. వరద బాధితుల కోసం కేంద్రం కూడా ఏర్పాటు చేశామని, ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం కూడా అందిస్తున్నట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు అలాగే సచివాలయ సిబ్బంది బాధిత కాలనీల్లోనే ఉంటారని, వారికి ఏ అవసరం వచ్చినా వెంటనే స్పందిస్తారన్నారు.

# ఇంద్రకీలాద్రిలో నిత్యాన్నదానానికి విరాళం



**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 22, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి మంగళవారం యానాంకు చెందిన కె వెంకట వరప్రసాద్ తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,00,004లను విరాళంగా అందించారు. అలాగే హైదరాబాద్‌కు చెందిన జి జనార్ధన్ రావు తమ కుటుంబసభ్యులతో కలిసి రు.1,01,000ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- అలరించిన భక్తిరంజని:** దుర్గమ్మ ఆలయంలో మంగళవారం కళావేదికపై అనూష కేదారిశెట్టి నేతృత్వంలో అంబవందనం జగదంబ వందనం, చక్కని తల్లికి చాంగుభళా, తిరుతిరు జవరాల త్తిత్తిత్తై, అన్నపూర్ణాదేవి అర్చింతునమ్మా అంటూ అంటూ అందించిన భక్తిరంజని భక్తులను అలరించింది.

# వయనాడ్ వరద బాధితులకు విలువలబడి విద్యార్థుల విరాళం


కేరళ సీఎంకు విరాళం అందజేస్తున్న దృశ్యం

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో** సమాజ క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, ప్రజా కళాకారుడు ఎస్కే లెనిన్‌బాబు మంగళవారం ఉదయం 11 గంటలకు త్రివేంద్రంలోని కేరళ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి పినరయి విజయ్‌ని కలిసి వయనాడు వరద బాధితుల సహాయార్థం విలువలబడుల విద్యార్థులు సేకరించిన 20 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. వయనాడ్ వరద బాధితుల సహాయార్థం ఆంధ్రప్రదేశ్‌లోని సుదూర ప్రాంతమైన అనంతపురం జిల్లా కుందుర్పి నుంచి విలువలబడి విద్యార్థులు పంపిన విరాళం పట్ల విజయన్ ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తూ.. విద్యార్థులను అభినందిస్తూ ధన్యవాదాలు తెలియజేశారని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడం కోసం, పర్యవరణ పరిరక్షణ కోసం విలువలబడుల్లో నిర్వహిస్తున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రి ఎంతగానో అభినందించారని లెనిన్ బాబు అన్నారు.

# ప్రభుత్వం జవాబుదారి తనంతో పనిచేస్తున్నది

## - హోంమంత్రి వంగలపూడి అనిత



**విజయవాడ,అక్టోబరు22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు తమ ప్రభుత్వ జవాబుదారి తనంతో ఉందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితులను అదుపులో ఉన్నాయన్నారు. కామోన్మాదంతో యువతులపై హత్యాచారాలకు పాల్పడుతున్న వారిని అత్యంత కఠినంగా శిక్షిస్తామన్నారు. వైకాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో వ్యవస్థలు దారి తప్పాయని తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పోలీసు వ్యవస్థను గాడిలో పెట్టడానికి రూ.వందల కోట్లు ఖర్చు చేసామన్నారు. గంజాయి సాగుచేసి, రవాణా చేసి వైకాంగ్రెస్ పార్కీట నాయకులు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. గత అయిదేళ్ళ జగన్ ప్రభుత్వంలో జరిగిన దాడులు, అత్యాచారాలు, హత్యలపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా?. అన్నారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినాఇ నిందితులు దొరికే వారు కాదన్నారు. కొన్ని కేసుల్లో ఇప్పటికి నిందితులను పట్టుకోలేదన్నారు. ఇప్పుడైతే నేరం జరిగిన 24గంటల్లోపు నిందితులను పట్టుకుంటున్నామన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటున్నామన్నారు. గతంలో మహిళలపై అమానుషంగా హత్యాచారాలు జరిగితే మాజీ సీఎం జగన్ ఎందుకు పట్టించుకోలేదన్నారు. ఆడపడుచులకు వ్యతిరేకంగా నేరం చేసే వాళ్ళను ఎంతమాత్రం సహించమన్నారు.

# సీమలో తిరిగే తిరుపతి-కదిరిదేవర పల్లి పాసింజర్ మరో నెలరోజుల పాటు పాక్షికరద్దు..!

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను నవంబరు ఆఖరు వరకు గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-కదిరిదేవరపల్లి మధ్య రైల్వే స్టేషన్లలో జరుగుతున్న సాంకేతిక, ఆధునీకరణ పనులను యుద్ధప్రాతిపదికన జరుగుతున్నందున కదిరిదేవరపల్లి-తిరుపతి-కదిరిదేవరపల్లి మధ్య తిరిగే నెంబర్ 07589/90ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసి ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైలును గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య నవంబరు ఆఖరు వరకు నడుపుతున్నామన్నారు.

# దిశ లాంటి గొప్ప చట్టాన్ని నిర్వీర్యం చేశారు:శ్యామల కీలక వ్యాఖ్యలు



**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం పాలన మహిళలకు చీకటి కాలమని వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల తీవ్రంగా మండిపడ్డారు. దీనికి కారణం ఎవరు నేరస్థులకు ఇంత ధైర్యం ఎక్కడిదని ఆమె ప్రశ్నించారు. ప్రస్తుత ఏమి చేయటం లేదని ఆమె ఆరోపించారు. చంద్రబాబు కూటమి బలాన్ని ఎందుకు వాడుకుంటున్నారు. అధికారులపై ఒత్తిడి తేవడం కోసం వాడుకుంటూన్నరని శ్యామల అన్నారు. మహిళకు రక్షణ కోసం కూటమి బలాన్ని చంద్రబాబు వాడుకోవడం లేదని విమర్శించారు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిమూలం కేసులో బాధిత మహిళ న్యాయం కోసం పక్క రాష్ట్రానికి వెళ్ళవలసి వచ్చిందని చివరకి ఆమెతో రాజీ కుదిర్చారని ఆరోపించారు. దళిత బాలిక అయినందుకు బాధితులరాలిని పవన్ కల్యాణ్ పరామర్శించలేదని విమర్శలు గుప్పించారు. హిందూపురంలో మహిళపై అఘాయిత్యానికి పాల్పడితే స్థానిక ఎమ్మెల్యే ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. మహిళా హోంమంత్రి ఎక్కడ, మీకు ఆ బాధ్యత లేదా. మీరు మహిళే కదా అంటూ వ్యాఖ్యానించారు. జగన్ ప్రవేశపెట్టిన దిశ యాప్‌ని మళ్ళీ తీసుకురావాలన్నారు. వీటి వల్ల ఏదొక విధంగా మహిళకు సహాయం అందుతుందన్నారు. దిశ లాంటి గొప్ప చట్టాన్ని రాజకీయ కక్షతో పక్కన పెట్టారని అన్నారు. పత్రికలలో ప్రకటనలు తప్ప చేతుల్లో ఏమి లేదని పేర్కొన్నారు. 200 మంది మహిళలపై దాడులు జరిగాయన్నారు. లిక్కర్ మాఫియా, ఇసుక మాఫియా రెచ్చిపోతోందని అన్నారు. మీరు అధికారంలోకి వచ్చాక తాగేందుకు నీరు లేక డయేరియాతో జనం చచ్చిపోతున్నారని ఆమె పేర్కొన్నారు. ఇంక ఎన్నాళ్లు ఈ దారుణాలని తల్లిదండ్రులు మాట్లాడుకుంటున్నారన్నారు.

# తెలుగు రాష్ట్రాల నుంచి కాచిగూడ - తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే,అక్టోబరు 22,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా దక్షిణ మధ్య రైల్వే కాచిగూడ-తిరుపతి-కాచిగూడల మధ్య నడుపుతున్న ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. రాయలసీమలోని కర్నూలు, డోన్, గుత్తి, ఎర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంటల మీదుగా కాచిగూడ నుంచి తిరుపతి వెళ్లే రైలునంబరు 07063ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 29, అక్టోబరు 05,12 తేదీల్లో మంగళవారాల్లో కాచిగూడ నుంచి తిరుపతికి బయలుదేరే రైలును రద్దు చేశారు. అలాగే తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి కాచిగూడకు ఈ నెల 30, అక్టోబరు 06,13 తేదీల్లో బుధవారం తిరుపతి నుంచి కాచిగూడకు బయలుదేరే రైలు నంబర్ 07064ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సంపూర్ణ సహకారం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు


గిరిజన సంక్షేమంపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సంపూర్ణ సహకారాన్ని అందజేస్తామని అందుకు తగ్గట్టుగా గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, ఉద్యోగులు అంకిత భావంతో పనిచేస్తూ గిరిజనుల, గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి పూర్తి స్థాయిలో సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోరారు. గిరిజన సంక్షేమ శాఖ్ అధికారులతో ఆయన సమావేశమై గిరిజన సంక్షేమానికి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి అమలు చేస్తున్న పలు పథకాల ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమానికి వారి ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర ప్రాయోజిత పథకాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని అందుకు తగిన మ్యాచింగ్ గ్రాంట్ ను రాష్ట్ర ప్రభుత్వ పరంగా విడుదల చేసేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు. విద్య, వైద్య, ఆరోగ్యం, త్రాగునీటి సరఫరా రహదారులు, కమ్యునికేషన్ తదితర మౌలిక వసతుల కల్పనతో జీవనోపాధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆదేశించారు. గిరిజనుల విద్యకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని పిల్లలు అందరూ పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించాలని , అవసరమైతే ప్రత్యేక బ్రిడ్జి కోర్సులు నిర్వహించి పిల్లల అందరూ పాఠశాలల్లో చేరేవిధంగా ప్రోత్సహించాలని, అవసరమైతే చేరేలా చూడాలన్నారు. అక్షయ పాత్ర సంస్థ ద్వారా గిరిజన విద్యార్థులకు మంచి పోషాకాహారాన్ని అందజేసే ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలుపుతూ అందుకు అవసరమైన రూ.337 కోట్ల నిధులను మంజూరు చేసేందుకు సంసిద్ధ వ్యక్తం చేశారు. గిరిజన విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ అంశంలో ప్రత్యేక శ్రద్ద చూపాలని, రెండు రోజులకు ఒక సారి ఏ.ఎన్,ఎం,తో వారికి ఆరోగ్య పరీక్షలు చేయించాలని , ఆశ్రమ పాఠశాలల్లో రాత్రి వేళల్లో ఏ.ఎన్.ఎం. అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. తల్లీ, బిడ్డల మోర్టాలిటీ రేటును తగ్గించే విధంగా మరియు సికిల్ సెల్ వ్యాధిని పూర్తి స్థాయిలో నివారించేందుకు ప్రణాళికా బద్దంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా గిరిజన ప్రాంతాల్లోని అన్ని గ్రామాలకు రహదారులు సౌకర్యాన్ని కల్పించేందుకు రూ.1200 కోట్లతో ప్రత్యేక ప్రాజక్టును రూపొందించాలన్నారు. వచ్చే ఏడాది జనవరి కల్లా బి.ఎస్.ఎన్.ఎల్.తో పాటు ఇతర కమ్యునికేషన్ నెట్ వర్కులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గిరిజ ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ వినియోగాన్ని పెద్ద ఎత్తున పెంచే విధంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకాన్ని పెద్ద ఎత్తున సద్వినియోగం చేసుకోవాలని ప్రతి యూనిట్ ఏర్పాటుకు దాదాపు రూ.50వేల మేర ప్రభుత్వ పరంగా సహాయాన్ని అందజేస్తామన్నారు.

# గుర్లలో డయేరియా వ్యాప్తిపై సమగ్ర విచారణ

## వైద్య, నీటి సరఫరా, పంచాయితీరాజ్ అధికారుల నుంచి వివరాలు సేకరణ, గుర్లలో క్షేత్రస్థాయి పరిస్థితులపై అధ్యయనం, జిల్లాలో పర్యటించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్

**సచివాలయం. అక్టోబర్ 22. ప్రభాతవార్త:** విజయనగరం జల్లా గుర్ల మండల కేంద్రంలో డయేరియా ప్రబలి పలువురి మృతికి దారితీసిన ఘటనలపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన విచారణాధికారి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ మంగళవారం జిల్లాలో పర్యటించారు. ముందుగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్, ఇతర జిల్లా అధికారులతో సమావేశమై తాగునీరు కలుషితం కావడానికి గల కారణాలు, ఆ గ్రామంలో పారిశుద్ద్య పరిస్థితులు, డయేరియా బాధితులకు అందించిన వైద్య సేవలు, సహకారం తదితర అంశాలుపై సమగ్రంగా సమాచారాన్ని సేకరించారు. ముఖ్యంగా పంచాయితీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, వైద్య ఆరోగ్యశాఖల సిబ్బంది క్షేత్ర స్దాయిలో ఈ ఘటన జరిగిన వెంటనే చేపట్టిన చర్యలుపై ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా వివిధ స్థాయిల్లో గుర్ల మండలంలో అందుబాటులో ఉన్న వైద్యాధికారులు, సిబ్బంది వివరాలను తెలుసుకొని వారు ఏ విధులు నిర్వహిస్తున్నారనే సమాచారాన్ని జిల్లా వైద్య అధికారి డా.ఎస్.భాస్కరరావు ద్వారా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా ప్రబల డానికి ముందే ఆ మండలంలోని పరిసర గ్రామాల్లో నమోదైన డయేరియా కేసుల సమాచారం కూడా తెలుసుకున్నారు. గుర్లలో డయేరియా కేసులు బయటపడిన వెంటనే వైద్య ఆరోగ్యశాఖ స్పందించిన తీరు, ఆశాఖ ద్వారా అందించిన వైద్య సహాయం తదితర అంశాలుపై ఆరా తీశారు. గుర్లలో మొదటి కేసు ఎప్పుడు బయటపడింది ఆ తదనంతరం ఎంత వ్యవధిలో వైద్య సహాయం అందిందో తదితర వివరాలు తెలుసుకున్నారు.

తాగునీటి నాణ్యతపై జరిపిన ల్యాబ్ పరీక్షల్లో డయేరియా వ్యాప్తికి కారణమైన బాక్టీరియా ఉన్నట్లు తేలిందని డిఎంహెచ్ఓ తెలిపారు.

23-10Pg7exHMNWJQE.qxd:23-10Pg7exHMNWJQE.qxd 01/01/01 9:31 AM Page 1



# ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు స్ఫూర్తి కొమురం భీం

## మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఆత్మగౌరవ పోరాటాలకు, అస్తిత్వ ఉద్యమాలకు స్ఫూర్తి కొమురం భీం అని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఆయన ఇచ్చిన జల్, జంగల్, జమీన్ నినాదమే తెలంగాణలోని సిబ్బంద వర్గాలు తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉద్యమించేలా ప్రేరణ ఇచ్చాయని పేర్కొన్నారు. మంగళవారం కొమురం భీం జయంతి సందర్భంగా తెలంగాణ సచివాలయంలోని తన చాంబర్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొముురం భీం త్యాగాలకు గుర్తుగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఏర్పాటుకు పూర్వమే పెదవాగు నదిపై ప్రాజెక్టును చేపట్టిందని గుర్తు చేశారు. కొమురం భీం స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గొప్ప పోరాటం చేసి నియంతృత్వాన్ని తుద ముట్టించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని తెలిపారు. కొముురంభీం ఆశయ సాధనకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంకిత భావంతో పనిచేస్తున్నదనీ, మంత్రి కొండా సురేఖ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

**తెలంగాణ సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను సహించం**

తెలంగాణ గంగా జమున సంస్కృతికి విఘాతం కలిగించే చర్యలను ఏ మాత్రం సహించబోమని మంత్రి కొండా సురేఖ అన్నారు.

ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటనపై స్పందించిన మంత్రి సురేఖ మానసిక దుర్బలురు మాత్రమే ఇలాంటి చర్యలకు పాల్పడతారనీ, సమాజంలో అలజడులు సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదలబోమని స్పష్టం చేశారు. ముత్యాలమ్మ గుడి ఘటనలో కొంత మంది అల్లరి మూకలు మతసామరస్యానికి భంగం కలిగేలా చేస్తున్నారనీ, ప్రతిపక్షాలు ఈ అంశాన్ని రాజకీయం చేయడం సరికాదన్నారు. ఈ సంఘటన జరిగిన వెంటనే అక్కడికి దేవాదాయ శాఖ అధికారులను పంపించి సమగ్ర వివరాలు సేకరించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనల పట్ల సంయమనం పాటించాలనీ, హైదరాబాద్ నగర మతసామరస్యాన్ని కాపాడాలని మంత్రి సురేఖ ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు.

# ఓటరు చైతన్యంలో మీడియా అవార్డు-2024కు ఎంట్రీలు ఆహ్వానం

## ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం, అవగాహనపై అవార్డులు..

## 2025 జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున అవార్డు ప్రదానం

**విజయవాడ అక్టోబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఓటర్ల చైతన్యం మరియు అవగాహన ప్రచారంలో ఉత్తమంగా కృషి చేసిమ మీడియా సంస్థలకు 2024 పేరిట భారత ఎన్నికల సంఘం మీడియా అవార్డులను ప్రధానం చేసేందుకు వివిధ మీడియా సంస్థలనుండి ఎంట్రీలను ఆహ్వానిస్తోందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రింట్ మీడియా ఎలక్ట్రానిక్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, ఆన్లైన్ మీడియాం రంగాల్లో ఓటర్లలో చైతన్యం మరియు అవగాహన పెంపొందించేందుకు ఉత్తమ కృషి చేసిన వారికి రంగానికి ఒక అవార్డు వంతున భారత ఎన్నికల సంఘం 2012 నుండి ప్రతి యేటా అవార్డులు అందిస్తోందని తెలిపారు. 2014 ఏడాదికి సంబంధించి వచ్చే ఏడాది జనవరి 25వ తేదీ జాతీయ ఓటరు దినోత్సవం రోజున ఈ అవార్డులను ప్రధానం చేయనుందని ఆయన తెలియజేశారు. అవార్డు కింద ప్రశంసా పత్రం తో పాటు జ్ఞాపిక ప్రధానం చేయనున్నారని సిఇఒ పేర్కొన్నారు. ఉత్తమ ఎంట్రీల ఎంపికలో ఎన్నికల కమీషన్ తన లేఖలో స్పష్టం చేసిందన్నారు. ఎంట్రీలకి సంబందించి విధిగా మీడియా హౌస్ యొక్క పేరు, అడ్రస్, టెలిఫోన్ నంబరు, ఫ్యాక్స్ నంబర్లు మరియు ఇ-మెయిల్ అడ్రస్ స్పష్టంగా వ్రాసి పంపాల్సి ఉంటుందని తెలిపారు. ఎంట్రీలను వచ్చే డిశెంబరు 10వ తేదీలోగా రాజేశ్ కుమార్ సింగ్ అండర్ సెక్రటరీ ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా , నిర్వాచన్ సదన్, అశోకా రోడ్లు న్యూఢిల్లీ 110001 అడ్రస్ కు పంపాల్సి ఉంటుందని తెలియజేశారు.

# తెలంగాణలో 24 లక్షల సభ్యత్వ నమోదు పూర్తి

## బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటి వరకు 24 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయిందని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రాం చందర్‌రావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. దేశ వ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుందన్నారు. సెప్టెంబరు 2న మొదలైన కార్యక్రమంలో అక్టోబరు 15వ తేది వరకు నిర్ణయించారు. దేశంలో మహారాష్ట్ర, జార్ఖండ్‌తో పాటు ఉప ఎన్నికల దృష్ట్యా అక్టోబరు 30వ తేది వరకు పొడగించారన్నారు. ప్రతి రోజు 45వేల చొప్పున సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. మిస్‌కాల్డ్ ద్వారా సుమారు నాలుగు లక్షల మంది, ఆన్‌లైన్ ద్వారా 20లక్షల మంది మెంబర్‌షిప్ జరిగిందన్నారు. మొత్తం తెలంగాణలో 24లోల సభ్యత్వ నమోదు పూర్తయిందన్నారు. సుమారు 100 మెంబర్ షిప్‌పైగా చేసిన వారే యాక్టీవ్ మెంబర్‌షిప్‌లో చేరుతారన్నారు. అక్టోబరు 17వ తేది నుంచి 9వేల మంది యాక్టీవ్‌లో చేరారని అన్నారు. కేవలం బిజెపిలో మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉందన్నారు. బిజెపిలో ప్రజాస్వామ్య పద్దతిలో సాంస్థాగత ఎన్నికలు నిర్వహిస్తున్నారన్నారు. యువకులు, మహిళలు, రైతులు అన్ని వర్గాల ప్రజల నుంచి సభ్యత్వాలు స్వీకరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యాదర్శి కొల్లి మాధవి, గోలి మధుసూదన్‌రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కళ్యాణ్‌నాయక్, ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి రవి పాల్గొన్నారు.

# రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్య పెంచుతాం

## టిజిఎస్ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త :** రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్యను పెంచనున్నట్లు టీజీఎస్ఆర్టీసీ ఎండి విసి సజ్జన్నార్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటనలో టీజీఎస్ఆర్టీసికి చెందిన బస్సులో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డు ప్రయాణం చేస్తున్న దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా యాజమాన్యం దృష్టికి వచ్చాయనీ, రాష్ట్రంలో ఉదయం, సాయంత్రం వేళల్లో విద్యార్థుల రద్దీ ఎక్కువగా ఉంటోందనీ, ఇందుకు అనుగుణంగా బస్సులను ఎప్పటికప్పుడు ఆర్టీసీ అధికారులు అందుబాటులో ఉంచుతున్నారన్నారు. అయినా, కొన్ని రూట్లలో విద్యార్థుల రద్దీ విపరీతంగా ఉంటున్న విషయం సంస్థ దృష్టికి వచ్చిందన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో బస్సుల సంఖ్యను పెంచుతామనీ, ఆ దిశగా చర్యలు కూడా తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. విద్యార్థులు ఉంచుకుని ఫుట్ బోర్డు ప్రయాణం చేయకుండా సహకరించాలని విద్యార్థులకు ఈ సందర్భంగా సజ్జన్నర్ విజ్ఞప్తి చేశారు.

# అంబాజీపేటలో దంపతుల ఆత్మహత్య!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేట పెద్ద వీధిలో గల ప్రముఖ వ్యాపారి పాబోలు రామ సుబ్రహ్మణ్యం (రాంబాబు) (60), నాగమణి (57) దంపతులు మంగళవారం ఉదయం ఆత్మ హత్యకు పాల్పడ్డారు. ఈ సంఘ టనతో అంబాజీపేటలో విషాద ఛాయలు అలముకున్నాయి. వారు రాసిన సూసైడ్ నోట్‌లో తాము అనారోగ్యం పాలయ్యామని, అప్పుల బాధలు కూడా ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడుతున్నామని పేర్కొన్నారని స్థానిక పోలీసులు తెలిపారు. సంఘటన స్థలాన్ని అంబాజీపేట ఎస్ఐ సూర్య నారాయణ పరిశీలించి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం అమలాపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మామిడి కుదురు ఎస్సై ఎ.చైతన్య కుమార్ కూడా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇదిలా ఉండగా 2013లో పాబోలు రామ సుబ్రహ్మణ్యం కుమారుడు, కోడలు, మనవళ్లు కూడా రాజమండ్రిలోని ఓ ప్రైవేటు లాడ్జిలో ఆత్మహత్య చేసుకోవడం కూడా అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. అదే తరహాలో రాంబాబు దంపతులు ఆత్మహత్య చేసుకోవడం పలువురిని కలచి వేసింది.

# కాంగ్రెస్‌పై బురద చల్లడమే కెటిఆర్ లక్ష్యం

## మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి




**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మీద బురద చల్లడమే మాజీ మంత్రి కెటిఆర్ లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ పది సంవత్సరాలు రాజభోగాలు అనుభవించి, ఇప్పుడు అవన్ని దూరం అవ్వడంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు. దామగుండంకి భూమి కేటాయించినప్పుడు తొమ్మిది లక్షల చెట్లు ఉన్నాయని కెటిఆర్‌కి ఎందుకు గుర్తులేదు. తొమ్మిది లక్షల చెట్లు అని తెలిసి ఎందుకు జిఓ ఇచ్చారన్నారు. కెటిఆర్ జిఓలో ఏముందో తెలుస్తా నీకు, ఎన్ని చెట్లు తీస్తే అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉంది. ఇదెందుకు చెప్పడం లేదన్నారు. ఎన్ని చెట్లు తీస్తే అదే సంఖ్యలో చెట్లు పక్కన నాటాలని ఉందన్నారు. తొమ్మిది లక్షలచెట్లు పోతాయని తెలిసి ఎందుకు జిఓ ఇచ్చారన్నారు.

రాడార్ వ్యవస్థలో 1000 కిలోమీటర్ ఉన్న సిగ్నల్ అందిస్తుందన్నారు. సముద్ర మట్టానికి ఎత్తులో ఉన్న దామగుండం ఉంది కాబట్టి రాడర్‌ను పెట్టారన్నారు. ఇవన్ని కెటిఆర్‌కు తెలియదని, అంతా బుక్ నాలెడ్జ్, ప్రాక్టికల్ నాలెడ్జ్ లేదన్నారు. సిఎం రేవంత్ కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు దామగుండంలో రాడార్‌కి శంకుస్థాపన చేశారు. కేంద్ర నిర్ణయానికి సిఎం రేవంత్ మద్దతు ఇచ్చారన్నారు.

# ఏఐసిసి డేటా, టెక్నాలజీ సెల్ వైస్‌చైర్మన్‌గా ఖాలిద్ సైఫుల్లా

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనుమతితో ఏఐసిసి డాటా, టెక్నాలజీ సెల్ వైస్ చైర్మన్‌గా ఖాలిద్ సైఫుల్లా సయ్యద్‌ను నియమించారు. పార్టీ జనరల్ సెక్రటరీ కె.సి వేణుగోపాల్ ఉత్త ర్వులు జారీచేశారు. ఈ ఉత్తర్వులు తక్షణమే అమలులోకి వస్తాయని తెలిపారు.

# హిందూ ప్రజలు, సంస్థలపై ముఖ్యమంత్రికి ద్వేషం

## మత విద్వేషాలు సృష్టించే వారిని ఏనాడూ నియంత్రించలేదు

## బిజెపి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్, అక్టోబరు 21, ప్రభాతవార్త:** హిందూ ప్రజలు, సంస్థల పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ద్వేషభావంతో ఉన్నారని బిజెపి ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీది ఒకటే కల్చర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మతవిద్వేషాలు సృష్టించే వారిని ఏనాడూ నియంత్రించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మతోన్మాదులకు ఆశ్రయం ఇస్తూ వారిని పెంచి పోషిస్తున్నా, నియంత్రించే ప్రయత్నం చేయలేదన్నారు.

హిందూ ఆలయాలపై దాడులకు పాల్పడిన విషయంలో ప్రశ్నిస్తున్న వారిపై సంఘ విద్రోహశక్తులుగా, మతోన్మా దులుగా, దుర్మార్గులుగా చిత్రీకరించే ప్రయత్నం చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు అన్నారు. కాంగ్రెస్ పార్టీది నీచమైన కల్చర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నర ఖష్టాల్లో ముఖ్య మంత్రులను మార్చాలన్న సైతం మత కలహాలు సృష్టించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. 1978లో రమీజా బీ హత్య కేసులో కాంగ్రెస్ ప్రభుత్వం తీరుతో హైదరాబాద్ నగరంలో మత కలహాలు చెలరేగాయని ఇలా ఎన్నో ఉన్నా యన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చాలచోట్ల ఉన్మాదంతో జిహాదీ పేరుతో బాంబు దాడులకు పాల్పడిన ఘటనలు ఉన్నాయన్నారు. తెలం గాణలో పది సంవత్సరాల పాలనలో మతకలహాలతో జరిగిన దాడుల్లో వంద లాది మంది చని పోయారన్నారు. ఇలాంటి భయానక పరిస్థితుల తరువాత ఏ షాపుకెళ్లినా, జన సమర్ధంగా ఉన్న



ప్రాంతాలకు మెటల్ డిటెక్టర్లు లేకుండా అక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అమాయక ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్న వారిపై, సమాజాన్ని అస్థిరపరిచే టెర్రరిస్టుల మీద ఉక్కు పాదం మోపారన్నారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ ఆలయంపై దాడి ఘటన తరువాత హిందూ ప్రజానీయం ఆత్మగౌరవాన్ని సంస్కృతిని, సంప్రదాయాన్ని కించపరిచే ప్రసంగాలు చేస్తున్నది ఎవరో తేలిపోయిందన్నారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం సంఘ విద్రోహ శక్తుల కుట్రలను నిగ్గ తేల్చాలన్నారు.

రేవంత్‌రెడ్డి ప్రభుత్వం హిందూ ప్రజల ఆత్మ గౌరవాన్ని విశ్వాసాన్ని కాపాడటంతో విఫల మైందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంఐఎం మెప్పుకోసం, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నందునే బిజెపి పోరాటం చేస్తుందన్నారు. అన్ని మతాలను సమానంగా చూసే దేశం భారతదేశం అన్నారు. బిజెపి నాయకుల ఇండ్లల్లోకి వెళ్లి పోలీసులు వేధించాలని సూస్తే సహించేది లేదన్నారు. ముందస్తు అరెస్టులు, హౌజ్ అరెస్టులతో అణచివేయాలని అనుకోవడం దుర్మార్గం అన్నారు.

# ఒటిఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

## జలమండలి ఎండి అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం ద్వారా పెండింగ్ బిల్లులను చెల్లించి ఆలస్య రుసుముతో పాటు వడ్డీపై రాయితీ పొందాలని జలమండలి ఎండి అశోక్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ పథకం ఈనెల 31వ తేది వరకు అమలులో ఉంటుందని తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నల్లా బిల్లులను చెల్లించి, నగర ప్రజలకు తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ సేవలు అందిస్తున్న జలమండలికి సహకరించాలని కోరారు.

# వెనుకబడిన వర్గాల హక్కుల కోసం కొట్లాడేది కమ్యూనిస్టులే

## సామాజిక న్యాయం కోసం ఉద్యమాలు నిర్వహించాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** వెనుకబడిన వర్గాల కోసం అనునిత్యం పోరాడేది కేవలం కమ్యూనిస్టులేనని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సామాజిక న్యాయం కోసం ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. అఖిల భారత దళిత హక్కుల పోరాట సమితి(ఏఐడీఆర్ఎం) 2వ జాతీయ మహాసభల సన్నాహక సమావేశంలో కూనంనేని పాల్గొన్నారు. కే యేసురత్నం అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశంలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి, నాయకులు ఎం బాలనరసింహ, పాలమాకుల జంగయ్య, డీజే సాయిలు తదితరులు పాల్గొన్నారు. భారత రాజ్యాంగం ప్రతి మనిషికి ఓటుహక్కును కల్పించడం మహత్తరమైనదన్నారు. సమ న్యాయకల్పనలో మన ప్రభుత్వాల కృషిలో లోపం కనిపిస్తుందన్నారు. తరతరాలుగా అణచివేత, అంటరానితనం, వివక్షత, దోపిడి, పీడనల కింద నలిగిపోతున్న అట్టడుగు వర్గాలైన అశేష శ్రామిక, దళితుల అభివృద్ధి లక్ష్యంగా దేశవ్యాప్తంగా దళిత సామాజిక న్యాయం కోసం, విద్యా, వైద్య వ్యాపారాన్ని రద్దు చేయాలని, అవినీతికి వ్యతిరేకంగా, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రకృతి సంపద ప్రజలకే దక్కాలని పోరాడుతున్న సంఘం అఖిలభారత దళిత హక్కుల పోరాట సంఘం అన్నారు. సంఘం 2వ జాతీయ మహాసభలు జనవరి 5 నుంచి 7 వరకు హైదరాబాద్ నగరంలో జరుగుతున్నాయని వాటిని జయప్రదం చేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఆర్.కృష్ణయ్య, వేముల రామకృష్ణ తదితరులు

# కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్ రూ. 20 వేలకు పెంచాలి

## పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

## బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య

**హైదరాబాద్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** పెరిగిన ధరల ప్రకారం 16లక్షల మంది కాలేజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను 5500నుంచి 20వేలకు పెంచాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ఫీజుల బకాయిలను చెల్లించాలని ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో బర్కత్‌పురాలో వేలాదిమందితో మహార్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు పెరిగిన ధరల ప్రకారం స్కాలర్‌షిప్‌లు పెంచాలని -ఉద్యోగుల జీతాలు పెంచుతారు మా స్కాలర్‌షిప్‌లు పెంచరా అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ స్కాలర్‌షిప్‌లు, ఫీజుల బకాయిలు 4వేల కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని కోరారు. స్కాలర్‌షిప్‌లు విడుదల కాకపోవడంతో కాలేజీ యాజమాన్యాలు కోర్సు పూర్తియినా విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని దీంతో ఉన్నత కోర్సుల్లో సీట్లు వచ్చినా చదవలేకపోతున్నారన్నారు. అంతేకాకుండా కాలేజీ కోర్సుల చదువున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్ సంవత్సరానికి 5500 చెల్లిస్తే అవి దేనికి సరిపోవడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 20వేలు, కర్ణాటకలో 15వేలు స్కాలర్‌షిప్ ఇస్తే తెలంగాణలో కేవలం 5500మాత్రమే ఇస్తున్నారన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకుని మొదటి ప్రాధాన్యత ఇచ్చిబడ్జెట్ కేటాయించాలని కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నిరుద్యోగ జేపీసీ చైర్మన్ నీల వెంకటేష్, రాజేందర్, సతీష్, ఉదయ్‌నేత, రవికుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్‌లో కుక్క వెంటపడడంతో మూడో అంతస్తు నుంచి పడి యువకుడు మృతి

## చందానగర్ వివి ఫ్రైడ్ హోటల్‌లో ఘటన

## సిసి కెమెరాలో రికార్డైన దృశ్యాలతో పోలీసుల విచారణ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), అక్టోబరు 22, ప్రభాతవార్త:** కుక్కలంటే భయం ఓ యువకుడి ప్రాణం తీసింది. ఓ హోటల్‌లో కుక్క వెంటపడటంతో భయంతో ఒణికిపోయిన యువకుడు కుక్క నుంచి రక్షించుకునే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు హోటల్ మూడో అంతస్తునుంచి కిందకు పడి మృత్యువాతపడ్డాడు. ఈ హృదయవిదారక సంఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలలోనికి వెళితే.. రామచంద్రాపురంలోని అశోక్‌నగర్‌లో తెనాలికి చెందిన యువకుడు ఉదయ్ కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్నాడు. ఆదివారం తన స్నేహితులతో కలిసి చందానగర్‌లోని వీవీ ఫ్రైడ్ హోటల్‌కు వెళ్లాడు.

హోటల్ మూడో అంతస్తు బాల్కనిలోనికి వెళ్లగానే ఒక్కడే ఉన్న ఓ పెంపుడు కుక్క ఉదయ్ వెంట పడటంతో దాని నుంచి తప్పించుకునే క్రమంలో హోటల్ కిటికీ నుంచి కిందకు పడ్డాడు. దీంతో అక్కడే ఉన్న స్థానికులు, స్నేహితులు ఉదయ్‌ను రక్షించే ప్రయత్నం చేశారు. తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమ్తిం ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఉదయ్ మృతిచెందినట్లు వైద్యులు వెల్లడించారు.

దీంతో ఉదయ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. ఈ ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకోగా సోమవారం రాత్రి వరకు బయటకు రాకుండా పోలీసులు జాగ్రత్త పడటంతో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు హోటల్ మూడవ అంతస్తులోనికి కుక్క ఎలా వచ్చింది అనేదానిపై కూడా అనుమానాలు రేకెత్తుతున్నాయి. దీనికి సంబంధించిన దృశ్యాలు అక్కడి సీసీటీవీ కెమారాలలో రికార్డయ్యాయి. ఈ ఘటనపై చందానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 20,000 లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పుర కమిషనర్

**పెబ్బేరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** పెబ్బేరులోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు ఎసిబికి చిక్కాడు. మున్సిపల్ జనరల్ ఫండ్స్ కింద 2023లో జరిగిన పనులకు 3, 7, 10 వార్డుల్లో పెబ్బేరుకు సంబంధించిన కాంట్రాక్టర్ మూడు పనులను పూర్తి చేశాడు. ఒక్కొక్క బిల్లు 83 వేల 930 రూపాయలు మూడు బిల్లులకు గాను 2 లక్షల 50 వేల బిల్లులకు పనులు చేసి సంవత్సరం



మున్సిపల్ కమిషనర్ ఆదిశేషు

కావస్తున్న ఇంతవరకు బిల్లులు కాలేదని కమిషనర్‌తో ఎన్నోసార్లు చెప్పుకున్న బిల్లులు రిలీజ్ చేయ లేదని కాంట్రాక్టర్ వెల్లడించారు. ఇదే తరుణంలో కాంట్రాక్టర్ కమిషనర్లు సంప్ర దించగా బిల్లులు కావాలంటే రూ. 25,000 ఇయ్యాలని లేకుంటే నాకు సంబంధం లేదని ఆదేశాలు జారీ చేశాడు. ఆ క్రమంలో కాంట్రాక్టర్ రూ. 20,000 ఇస్తానని ఒప్పందం చేసుకొని కాంట్రాక్టర్ ఎసిబిని ఆశ్రయించారు. దాంతో ఎసిబి అధికారులు పథకం ప్రకారమే 12 గంటలకు మున్సిపల్ ఆఫీసుకు చేరుకున్నారు. అదే సమయంలో కాంట్రాక్టర్ పెబ్బేర్ కమిషనర్‌కు 20,000 నగదు ఇస్తుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. అనంతరం కమిషనర్‌కు సంబంధించి హైదరాబాద్ వారి ఇంట్లో కూడా సోదాలు చేస్తు న్నట్టు చెప్పారు. పుర కమిషనర్‌ను నాంపల్లి కోర్టులో హాజరుపరుస్తామని ఎసిబి, డిఎస్పీ బి కృష్ణగౌడ్ తెలిపారు.

# ప్రజావాణిని సందర్శించిన త్రివిధ దళాలు, అఖిల భారత సర్వీసు అధికారులు

## కార్యక్రమాన్ని వివరించిన చిన్నారెడ్డి, దివ్య

**హైదరాబాద్ (బేగంపేట) అక్టోబరు 23, ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమం ఎంతో బావుందని, ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికా రుల బృందం అభిప్రాయం వ్యక్తం చేసింది. మంగళవారం మహాత్మాజ్యోతి బాపూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమాన్ని అధికారుల బృందం పరిశీలించింది. ముఖ్యమంత్రి అనుముల రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజావాణీ కార్యక్రమం అద్భుతంగా ఉందని, ప్రజలు ప్రజాభవన్‌లో తమ సమస్యలు విన్నవించుకునేందుకు భారీగా తరలి వస్తుండటం విశేషం అని ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ప్రజావాణి ఇన్‌చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి, ప్రజావాణి స్టేట్ నోడల్ అధికారి దివ్యలతో బృందం సమావేశమైంది. ఈ సందర్భంగా వారికి ప్రజావాణిని నిర్వహిస్తున్న తీరును చిన్నారెడ్డి, దివ్యలు వారికి వివరించారు. బృందం అడిగిన పలు ప్రశ్నలకు వారు సమాధానం ఇచ్చారు. ప్రజావాణీ కార్యక్రమంలో ప్రజలు అర్జీలు అందజేసిన వెంటనే సమస్యలు విని ప్రజావాణీ పోర్టల్ ద్వారా సంబంధిత శాఖల అధికారులకు పంపుతామంటూ వారు వివరించారు. ముఖ్యమంత్రి ప్రజావాణీ పేరుతో దరఖాస్తుదారులకు అక్‌నాలెడ్జ్ మెంట్ ఇస్తామని, ప్రజల సమస్య పరిష్కారం అయ్యేవరకు నిరంతరం ఫాలో అప్ ఉంటుందని, చిన్నారెడ్డి, దివ్యలు వారికి వివరించారు. అర్జీలు స్వీకరించి వాటిపై ఎండార్స్‌మెంట్ చేసి సంబంధిత అధికారులకు ఫోన్ చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని వారు అధికారుల బృందానికి వివ రించారు. ప్రజావాణీ కార్యక్రమం ప్రాంతాన్ని బృందం సందర్శిం చింది. ప్రజావాణి గురించి పూర్తిగా తెల్సుకున్న అధికారుల బృందం ప్రజావాణి కార్యక్రమం అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డి అధికారి మాధవీ రావులపాటి కూడా పాల్గొన్నారు.

**ప్రజావాణికి అందిన దరఖాస్తులు 518**

ప్రజాభవన్‌లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 518 దరఖాస్తులు అందాయి. వీటిలో మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 130, విద్యుత్‌శాఖకు సంబంధించి 82, రెవెన్యూ సమస్యలకు సంబంధించి 72, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 55, సాంఘిక సంక్షేమ శాఖకు సంబంధించి 29, ప్రవాసీ ప్రజావాణీ ద్వారా 1 దరఖాస్తు ఇతర శాఖలకు సంబంధించి 150 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌ఛైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

**దుబాయిలో తప్పిపోయిన హైదరాబాద్ యువకుడు**

తమ కుమారుడు దుబాయికి వెళ్ళి తప్పిపోయాడని ఎలాగైనా వెతికి పెట్టాలని ప్రజావాణిలో తల్లిదండ్రులు పిర్యాదు చేశారు. హైదరాబాద్ గౌలిగూడకు చెందిన తల్లిదండ్రులు నూగురు కుముదిని, గౌతంల కుమారడు రాహుల్‌రాజ్ (32)అనేయువకుడు ఉద్యోగం కోసం విజిట్‌వీసాపై దుబాయికి వెళ్ళి జాడతెలియకుండా పోయాడు. ఈనెల 14న దుబాయికి చేరుకున్న తమ కుమారుడు రాహుల్ 19న దొంగలు కొట్టేశారని అందులో ఉన్న డబ్బులు కూడా పోయాయని తమకు ఫోన్‌చేసి చెప్పాడని ఆతర్వాత అతనిమొబైల్ స్విఛ్ఛాఫ్ అయినయందని తల్లిదండ్రులు మంగవారం ప్రజాభవన్‌లోని 'ప్రవాసీ ప్రజావాణి'లో వినతిపత్రం అందించారు.




ప్రజావాణిని సందర్శించిన ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల బృందం.

23-10pg10.qxd:23-10pg10.qxd 01/01/01 8:05 AM Page 1



# వరుస ఓటములు

## రంజీ ట్రోఫీలో ఆంధ్రపై గుజరాత్ విక్టరీ



**ఢిల్లీ:** రంజీ ట్రోఫీ దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్ర జట్టు వరుస ఓటములును ఎదుర్కొంటోంది. గుజరాత్‌తో జరిగిన మ్యాచ్‌లో రెండో పరాజయం ఎదురైంది. మాజీ ఛాంపియన్ గుజరాత్ జట్టుతో ముగిసిన గ్రూప్-బి రెండో లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రా జట్టు ఒక్క వికెట్ తేడాతో ఓటమి పాలైంది. ఆంధ్ర నిర్దేశించిన 144 పరుగుల విజయ లక్ష్యాన్ని గుజరాత్ జట్టు 50.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి ఛేదించింది. 131 పరుగుల వద్ద గుజరాత్ 9వ వికెట్‌ను చేజార్చుకోగా, అర్జన్ నాగ్‌వాస్‌వాలా 16 పరుగులు, 1 ఫోర్ చేసి నాటౌట్‌గా గుజరాత్ జట్టును గట్టెక్కించాడు. ఆంధ్ర జట్టు స్పిన్నర్ లలిత్ మోహన్ 76 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టి తమ విజయంపై ఆశలు రెకెత్తించాడు. శశికాంత్‌కు ఒక వికెట్ దక్కగా, మరో వికెట్ రనౌట్ రూపంలో వచ్చింది. అంతకు ముందు ఫాలోఆన్ ఆడుతూ ఓవర్ నైట్ స్కోరు 4 వికెట్ల నష్టానికి 203 పరుగుల స్కోరుతో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆంధ్ర జటుటన 90.5 ఓవర్లలో 297 పరుగులకు ఆటౌట్ అయింది. శ్రీకర్ భరత్ 47 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లు, వాసుమ విహారి 32 పరుగులు, 3 ఫోర్లు, 1 సిక్స్న, నితీశ్‌కుమార్‌రెడ్డి 34 పరుగులు, 6 ఫోర్లు, త్రిపురాణ విజయ్ 30 పరుగులు, 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో రాణించారు. గుజరాత్ బౌలర్లలో అర్జన్ నాగ్‌వాస్‌వాలా 4 వికెట్లు తీయగా, సిదార్ధర్ధ్ దేశాయ్ 3 వికెట్లు, రవి బిష్ణోయ్ 3 వికెట్లు పడగొట్టారు.

# హర్మన్ ఒక్కరే

## మహిళల వరల్డ్ కప్ బెస్ట్ టీమ్ ప్రకటించిన ఐసిసి




మహిళల టీ 20 ప్రపంచ కప్-2024 విజేతగా న్యూజిలాండ్ టైటిల్‌ను ఎగరేసుకుపోయింది. ఫైనల్లో దక్షిణాఫ్రికాను 32 పరుగల తేడాతో ఓడించి ఒలి ప్రాపంచ కప్ ట్రోఫీని న్యూజిలాండ్ ముద్దాడింది. ఈ నేపథ్యంలో ఈ మెగా ఈవెంట్‌లో మెరుగైన ప్రదర్శన కనపరచిన ప్లేయర్లతో కూడిన టీమ్ ఆఫ్ ది టోర్నమెంట్‌ను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ఇప్పుడు ప్రకటించింది. ఈ టీమ్‌కు దక్షిణాఫ్రికా సారధి లారా వోల్‌వార్టన్ కెప్టెన్‌గా ఎంపిక చేసింది. వోల్‌వార్ట్ తన అద్భుత కెప్టెన్సీ, ప్రదర్శనతో దక్షిణాఫ్రికాను ఫైనల్‌కు చేర్చింది. 12 మంది సభ్యులు కలిగిన ఈ జట్టులో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాల మహిళల క్రికెట్ టీమ్‌ల నుండి చెరో ముగ్గురుకి అవకాశం లభించింది. అయితే ఈ టీమ్ ఆఫ్ ద టోర్నమెంట్ బెస్ట్ టీమ్‌లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్ దక్కింది. భారత్ మహిళా జట్టు కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్‌కు ఒక్కరికే చోటు దక్కింది. భారత్ జట్టు సెమీ ఫైనల్స్‌కు చేరడంలో విఫలమైనా 4 ఇన్నింగ్స్‌లలో కలిపి హర్మన్2అర్థ సెంచరీలతో సహా, 133.92 స్ట్రయిక్ రేట్‌తో 150 పరుగులు సాధించింది. ఇక ఈ వరల్డ్ కప్ బెస్ట్ టీమ్‌లో లారా వోల్‌వార్ట్ (కెప్టెన్), తజీమిస్ బ్రిట్స్, నాన్‌కులు లెకొ ఎమ్‌లాబా (దక్షిణాఫ్రికా), అమేలియా కెర్, రోజ్‌మేరీ మయిర్, ఈడెన్ కార్సన్ (న్యూజిలాండ్), డియంద్రా డాటిన్, ఆఫీ ఫ్లెచర్ (వెస్టిండీస్), డానీ వ్యాట్ (ఇంగ్లండ్), మెగాన్ షూట్ (ఆస్ట్రేలియా), నిగార్‌సుల్తానా (బంగ్లాదేశ్), హర్మన్ ప్రీత్ కౌర్ (భారత్) ఉన్నారు.

### ఆసియా కప్‌లో సెమీస్‌కు

# యువ భారత్

## 10.5 ఓవర్లలో 7 వికెట్ల తేడాతో యుఎఇ చిత్తు

**ఢిల్లీ:** యువ భారత్ ఆటగాళ్ల దుమ్ము రేపుతున్నారు. అవకాశ్నా అందిపుచ్చుకుంటూ అదరగొడుతున్నారు. ఏసీసీ మెన్స్ టీ20 ఎమర్జింగ్ ఆసియా కప్‌లో భారత్ సెమీ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. తమ తొలి మ్యాచ్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ భరతం పట్టిన భారత్, మలి మ్యాచ్‌లో ఇప్పుడు యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యుఏఈ) జట్టును చిత్తు చేసింది. ఒమన్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో తిలక్ వర్మ సారథ్యంలోని టీమిండియా 7 వికెట్ల తేడాతో యుఏఈపై విజయదుందుభి మోగించింది. తద్వారా వరుసగా రెండు విజయాలతో గ్రూప్-బిలో 4 పాయింట్లతో సెమంఈస్ బెర్తు ఖరు చేసుకుంది. తొలుత







రసిక్ సలామ్ 3/15, రమణ్ తీప్ సింగ్ 2/7 ధాటికి యుఏఈ 16.5 ఓవర్ల లో 107 పరుగులకు ఆలౌట్ అయింది. రాహుల్ చోప్రా 50 పరుగులతో అర్థ సెంచరీ చేసి ఆకట్టుకోగా, మిగిలిన వారంతా సింగిల్ డిజిట్ స్కోర్లకే పరిమితమయ్యారు. భారత్ యువ బౌలర్ల ధాటికి యు ఏఈలో 8 మంది బ్యాటర్లు రెండెంకల స్కోరు అందుకోలేకపోయాఉ. పిచ్ పరిస్థితులను సద్వినియోగం చేసుకుంటూ బౌలర్లున చెలరేగడంతో యుఏఈ బ్యాటర్లు చేష్టఉడిగిపోయారు. ముఖ్యంగా రసిక్ సలామ్ స్వింగ్ బౌలింగ్‌తో ఆకట్టు కున్నాడు. బంతిని ఇరువైపులా స్వింగ్ చేస్తూ ప్రత్యర్థి బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టాడు. ఇక ఈ స్వల్ప లక్ష్యాన్ని టీమిండియా ఆడుతూ పాడుతూ ఛేదించింది. ఓపెనర్ ప్రభ్ సిమ్రన్ సింగ్ 8 పరుగులతో నిరాశపరిచినా, అభిషేక్ శర్మ 24 బంతుల్లో 58 పరుగులు, 6 ఫోర్లు, 4 సిక్స్‌లు, కెప్టెన్ తిలక్ 18 బంతుల్లో 21 పరుగులు, 2 ఫోర్లు, ఒక సిక్స్‌తో లక్ష్యం వైపు సాఫీగా సాగారు. ఈ మధ్య ఫామ్‌లేమితో ఇబ్బంది పడుతున్న అభిషేక్ సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టు కున్నాడు. తన ఇన్నింగ్స్‌లో 6 ఫోర్లు, 4 భారీ సిక్స్‌లతో చెలరేగాడు. సుకుమారన్ బౌలింగ్‌లో తిక్ ఔట్ కావడంతో రెండోవికెట్‌కు 73పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్‌పడింది. తిలక్‌ను అనుసరిస్తూఅభిషేక్ పెవిలియన్ చేరినా నేహాల్ వధేరా 6 పరుగులతో నాటౌట్‌గాను, అయూశ్ బదోని 12 పరుగులతో నాటౌట్‌గా నిలిచి 10.5 ఓవర్లలో గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు. యుఏఈ బౌలర్లు షఫీ రహమాన్, ఫారుఖ్, సుకుమారన్ ఒక్కో వికెట్ తీశారు. మూడు వికెట్లతో రాణించిన రసిక్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. కాగా తమ ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఈ నెల 23న ఒమన్‌తో తలపడనుంది.



# టీమిండియా ప్రక్షాళన

## టెస్ట్‌లో ఘోర ఓటమి ఫలితం

## సిరాజ్, రాహుల్, రిషబ్ ఔట్

## ఆత్మశోధనలో భారత్ క్రికెట్ బోర్డు

**ఢిల్లీ:** ఇటీవల జరిగిన తొలి టెస్టు సిరీస్‌లో టీమిండియా ఘోర పరాభవాన్ని మూటగట్టుకుంది. ఎంతో శ్రమించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఆత్మ శోధనలో పడింది. తప్పెక్కెడ జరిగిందో అని విశ్లేషించుకునే పనిలో నిమగ్నమైంది. ఈ నేపథ్యంలో వచ్చే మ్యాచ్‌ల్లో పాల్గొనేందుకు వీలుగా టీమిండియాను ప్రక్షాళన చేసే పనిలో పడినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా ఈ సారి హైదరాబాదీ పేసర్ మహ్మద్ సిరాజ్‌పై వేటు పడనున్నట్లు సమాచారం. విదేశీ పేస్ పిచ్‌లపై రాణించనట్లు స్వదేశీ వికెట్లపై సత్తా చాటలేకపోతున్నందున ఈ నిర్ణయాన్ని తీసుకోనుంది. సొంత గడ్డపై 13 టెస్టులు ఆడిన ఈ స్టార్ క్రికెటర్ కేవలం 19 వికెట్లును మాత్రమే తన ఖాతాలో పేసుకున్నాడు. అయిదే విదేశాల్లో మాత్రం రాణిస్తూ అతను 17 టెస్టుల్లోనూ 61 వికెట్లు తీయడం విశేషం. ?టీవల భారత్ పిచ్‌లు కొంత పేస్‌కు అనుకూలిస్తున్నప్పటికీ సిరాజ్ పెద్దగా రాణించలేకపోతున్నాడు. న్యూజిలాండ్‌తో తొలి టెస్టులో అతడు కేవలం 2 వికెట్లే తీశాడు. అయితే అనుభవం దృష్ట్యా సిరాజన్‌నే సెలక్టర్లు ఎంపిక చేసుకున్నప్పటికీ, ఫామ్ ప్రకారం చూస్తే యంగ్ ప్లేయర్ ఆకాశ్ దీప్‌కు ఈ ఛాన్స్ ఇవ్వాలనే ఆలోచన చేస్తోంది. ఆడిన మూడు టెస్టుల్లో ఆకాశ్ 23.12 సగటుతో 8 వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ మూడు మ్యాచ్‌లూ స్వదేశంలో ఆడినవే కావడం విశేషం. కాగా ఇదే సమయంలో పుణె మ్యాచ్‌లో ఇద్దరు పేసర్లేకే స్థానం ఇవ్వాలనుకుంటే అప్పుడు బుమ్రాకు తోడుగా సిరాజ్ స్థానంలో ఆకాశ్‌ను ఆడించాలనే చర్చ జరుగుతోంది. మరోవైపు బ్యాటింగ్ లైనప్‌లోనూ మార్పులు చేసయనుంది. మెడ నొప్పితో తొలి టెస్టుకు దూరమైన యంగ్ క్రికెటర్ శుభ్‌మన్ గిల్, నెమ్మదిగా కోలుకుని రెండో టెస్టుకు అందుబాటులోకి వస్తున్నాడు. మంచి ఫామ్‌లో ఉన్న అతడికి తీసుకునేందుకు తొలి టెస్టులో 150 పరుగలతో అద్భుత శతకం సాధించిన సర్ఫరాజ్ ఖాన్‌ను వదులుకునే పరిస్థితి ఎంత మాత్రం లేదనే వాదన తెరముందుకు వచ్చింది. ఇక బెంగుళూరులో పేలవ ఫామ్ కనపరచిన స్టార్ క్రికెటర్ కేఎల్ రాహుల్ గురించి కూడా చర్చలు జరుగుతున్నాయి, అయితే పుణె సిరీస్ కోసం రాహుల్‌ను సెలక్టర్లు మరో అవకాశం ఇచ్చే సూచనలు కూడా ఉన్నాయి. తొలి టెస్టులో మోకాలి గాయం వల్ల రోజున్నర పాటు ఆటకు దూరంగా ఉన్న రిషబ్ పంత్, ఆ తర్వాత కష్టపడ బ్యాటింగ్ చేశాడు. కానీ ఆ నొప్పి మాత్రం తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టింది. దీంతో రెండో టెస్టుకు అతడిని దూరం పెట్టే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో పంత్ ఆడకపోతే మాత్రం అతడి స్థానంలో శుభ్‌మన్ జట్టులోకి రావడం, రాహుల్, సర్ఫరాజ్ కొనసాగడం ఖాయమని మరో ఆలోచన చేస్తోంది. కానీ పంత్ ఆడేందుక వస్తే మాత్రం రాహుల్‌పై వేటు పడొచ్చని చెబుతున్నారు.

# తొలి టెస్టులో బంగ్లాదేశ్ ఎదురీత

## దక్షిణాఫ్రికాపై 101 పరుగుల వెనుకంజ

**ఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టులో స్వంత గడ్డ మీద బంగ్లాదేశ్ ఎదురీదుతోంది. రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో భాగంగా ఢాకా వేదికగా రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 101 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్ స్కోరుకు ఇంకా బంగ్లాదేశ్ 101 పరుగుల వెనుకంజలో ఉంది. బంగ్లా సెకండ్ ఇన్నింగ్స్‌లో షద్మాన్ ఇస్లాం 1 పరుగు, మొమినుల్ హక్ ఒక్క పరుగు కూడా చేయకుండా ఘోరంగా విఫలమయ్యారు. ఇక నజ్ముల్ హసన్ షాంటో 23 పరుగులతో ఔట్ కాగా, మహ్మదుల్ హసన్ జాయ్ 38 పరుగులు, ముష్ఫికర్ రహీం 31 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రబాడ సెకండ్ ఇన్నింగ్స్‌లోనూ బంగ్లా బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. 4 పరుగుల వద్ద రబాడ, షద్మాన్ ఇస్లాం, మొమినుల్ హక్ వికెట్లు పడగొట్టాడు. షాంటో వికెట్ కేశవ్ మహారాజ్‌కు దక్కింది. అంతకు ముందు దక్షిణాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 308 పరుగులకు ఆలౌట్ అయింది. వికెట్ కీపర్ కైల్ వెర్రిన్ సూపర్ సెంచరీతో 114 పరుగులు చేసి దక్షిణాఫ్రికాకు గౌరవప్రదమైన స్కోరును అందించాడు. వెర్రిన్‌కు వియాన్ ముల్డర్ 54 పరుగులు, డీన్ పైడిట్ 32 పరుగులతో సహకరించారు. దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్‌లో టోనీ డి జోర్జి 30 పరుగులు, ర్యాన్ రికెల్టన్ 27 పరుగులు, ట్రిస్టన్ స్టబ్స్ 23 పరుగులతో ఒక మోస్తరు స్కోర్లు చేశారు. బంగ్లా బౌలర్లలో తైజుల్ ఇస్లాం 5 వికెట్లు తీయగా, హసన్ మహమూద్ 3 వికెట్లు, మెహిది హసన్ మిరాజ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ సఫరీ బౌలర్ల ధాటికి 106 పరుగులకే ఆలౌట్ అయింది. రబాడ 3 వికెట్లు, వియాన్ ముల్డర్ 3 వికెట్లు, కేశవ్ మహారాజ్ 3 వికెట్లు తీసి బంగ్లా ఇన్నింగ్స్‌ను కుప్పకూల్చారు. బంగ్లా ఇన్నింగ్స్‌లో మహ్మదుల్ హసన్ 30 పరుగులు, తైజుల్ ఇస్లాం 16 పరుగులు, మెహిది హసన్ మిరాజ్ 13 పరుగులు, ముష్ఫికర్ రహీం 11 పరుగులు మాత్రమే రెండంకెల స్కోర్లు చేశారు.

# నిరాశపరచిన హ్యుండాయ్ ఐపిఒ

**ముంబై, అక్టోబరు 22:** దేశంలో ఐపిఒల మార్కెట్ పెద్ద బూమ్ కొనసాగుతోంది. ఈ క్రమంలో వచ్చిన ఐపిఒల్లో 95శాతం లాభాల్లోనే లిస్ట్ అయిన విషయం విదితమే. ఈ క్రమంలోనే వచ్చిన ఆటో దిగ్గజ సంస్థ ఐపిఒ మంగళవారం దలాల్ స్ట్రీట్ సూచీల్లో జాబితా చేయబడింది. మొదటి నుంచే పెద్దగా ఇన్వెస్టర్ల నుంచి ఆదరణ కొరవడిన ఐపిఒ చివరికి నిరాశాజనకమైన ప్రయాణాన్ని మొదలుపెట్టింది. దేశంలోనేకాకుండా ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఐపిఒగా వచ్చిన హ్యుండాయ్ మోటార్ ఇండియా ఐపిఒ భారతీయ స్టాక్‌మార్కెట్లలో అడుగుపెట్టింది. అయితే ఇది బెట్టింగ్ వేసిన ఇన్వెస్టర్లకు మాత్రం నిరాశనే మిగిల్చింది. లిస్టింగ్ ముందు గ్రే మార్కెట్లో ప్రీమియం చాలా తక్కువగా ఉండడం ఇన్వెస్టర్లలో అనుమానాలను కలిగించిన విషయం విదితమే. దీంతో ఎన్ఎస్ఇ, బిఎస్ఇలో కంపెనీ షేర్లు ఒక శాతానికి పైగా డిస్కౌంటెడ్ ధర వద్ద జాబితా అయ్యాయి. మ్యూటెడ్ లిస్టింగ్ చాలా మంది ట్రేడర్లను నిరాశకు గురిచేసింది. వాస్తవానికి కంపెనీ ఇష్యూ సమయంలో ఒక్కో షేరును గరిష్టంగా రూ.1,960కి విక్రయించిన విషయం విదితమే. అయితే లిస్టింగ్ సమయంలో ఎన్ఎస్ఇలో ఒక్కో స్టాక్ 1,934 ధర వద్ద జాబితా అవగా, బిఎస్ఇలో ఒక్కో షేరు రూ.1,931 ధరకు అడుగుపెట్టాయి. దీంతో ఇన్వెస్టర్లకు లాభాల మాట పక్కన పెడితే ఒకశాతానికిపైగా లిస్టింగ్ నష్టం మిగిలింది. ఐపిఒ ద్వారా హ్యుండాయ్ సంస్థ రూ.27,870.16 కోట్లు సమీకరించింది. భారత్‌లో ఇప్పటి వరకు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఏ సంస్థ కూడా ఇంత మొత్తం సమీకరించలేదని చెప్పొచ్చు. అక్టోబరు 15-17 మధ్య సబ్‌స్క్రిప్షన్ జరగ్గా ధరల శ్రేణి రూ.1865-1960గా పేర్కొంది. ఒక్కో లాట్ కింద 7 షేర్లను ఖరారు చేసింది. ముందు నుంచే సబ్‌స్క్రిప్షన్ అంతలా జరగలేదు. ఇన్వెస్టర్లు పెద్దగా ఆసక్తి చూపించలేదు. గ్రే మార్కెట్లో ప్రీమియం కూడా అంతంతమాత్రంగానే చూయించింది. 5శాతం అటుఇటుగా లిస్టవుతుందని అంచనా వేయగా అదే నిజమైంది. దీంతో అతిపెద్ద ఐపిఒలు తుస్సుమంటున్నాయని మరోసారి రుజువైంది. ఇక కంపెనీ వ్యాపారం గురించి పరిశీలిస్తే మే 1996 లో స్థాపించబడిన హ్యుండాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ హ్యుండాయ్ మోటార్ గ్రూప్‌లో ఒక భాగం. ప్రయాణీకుల వాహనవిక్రయాల ఆధారంగా ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆటో ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ తయారీదారుగా ఉంది. కంపెనీ నాలుగు చక్రాల ప్యాసింజర్ వాహనాల తయారీతో పాటు ట్రాన్స్ మిషన్‌లు, ఇంజిన్‌ల వంటి భాగాల తయారీ వ్యాపారంలో కొనసాగుతోంది. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 1,366సేల్స్ పాయింట్లు, 1,550 సర్వీస్ పాయింట్ల నెట్ వర్క్ కలిగి ఉంది.




# ఉద్యోగులను తొలగించడం అవాస్తవం: ఫోన్‌పే

**ముంబై, అక్టోబరు 22:** ఆన్‌లైన్ పేమెంట్ సేవల సంస్థ ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్‌ను తొలగించినట్లు వచ్చిన వార్తలను కొట్టిపారేసింది. దీనిపై స్పష్టతనిస్తూ ప్రకటన విడుదల చేసింది. కంపెనీలు ఎవరినీ ఉద్యోగం నుంచి తొలగించలేదని పేర్కొంది. అయితే కస్టమర్ సపోర్ట్ విభాగంలోని ఉద్యోగులు తగ్గిపోవడానికి కారణాన్ని తెలియచేసింది. ఫోన్‌పే తన కస్టమర్ సపోర్ట్ స్టాఫ్ కార్యకలాపాల్లో 90శాతం ఏఐ చాట్‌బాట్‌లను వినియోగిస్తోంది. దాంతో గత ఐదేళ్లలో 60శాతం ఉద్యోగులను తొలగించినట్లు పలు మీడియా సంస్థలు ప్రచరించాయి. గతంలో ఈ విభాగంలో ఉన్న 1,100మంది ఉద్యోగులను 400కు తగ్గించినట్లు తెలిపాయి. దీనిపైకంపెనీ తాజాగా స్పందించింది. ఏఐ, ఆటోమేషన్ వల్ల కంపెనీలో ఉద్యోగులను తొలగించినట్లు వచ్చిన వార్తల్లో వాస్తవం లేదు. గడచిన ఐదేళ్ల కాలంలో కస్టమర్ సపోర్ట్ విభాగంలో ఏఐను వాడుతున్నాం. అదేసమయంలో కొత్తగా ఆ విభాగంలో స్టాఫ్‌ను నియమించలేదు. అలాగని ఉన్నవారిని బలవంతంగా తొలగించలేదు. ఐదేళ్ల కిందట ఈ విభాగంలో ఉన్న సిబ్బంది వివిధ కారణాలతో ఉద్యోగం మానేశారు. అయితే కొత్త స్టాఫ్‌ను నియమించకపోవడం వల్ల వీరి సంఖ్య తగ్గినట్లు కనిపింది అని ఫోన్ పే ప్రకటన విడుదల చేసింది. ఏఐ వల్ల ప్రపంచవ్యాప్తంగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు కోల్పోనున్నారని కొందరు నిపుణులు భావిస్తున్నారు. కస్టమర్ సర్వీస్ విభాగంలో కొత్తగా కొలువులు సృష్టించే అవకాశం ఉండడం లేదు. ఏఐ వల్ల ఈ విభాగంలో పని చేస్తున్న వారు ఇతర రంగాలకు మారాల్సి న పరిస్థితులు ఏర్పడుతున్నాయి. అయితే ఏఐకు శిక్షణ ఇచ్చే విభాగంలో సరైన నైపుణ్యాలు కలిగిన ఉద్యోగుల కొరత ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఇప్పటికే సర్వీస్ సెక్టార్‌లో పని చేస్తున్న వారు నిరాశపడకుండా తమ రంగంలో ఏఐకు శిక్షణ ఇచ్చే నైపుణ్యాలు నేర్చుకోవాలని సూచిస్తున్నారు. దాంతో ప్రస్తుతం ఉద్యోగం కోల్పోయినా భవిష్యత్తులో మెరుగైన నైపుణ్యాలు సాధన చేస్తే మంచి ఉద్యోగం దొరికే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.



# సెబి చీఫ్‌కు కేంద్రం క్లీన్ చిట్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** వరుస వివాదాల్లో చిక్కుకున్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు ఛైర్‌పర్సన్ మాధబి పురి బుచ్‌కు ఉపశమనం లభించింది. సెబి చీఫ్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ వచ్చిన ఆరోపణల వ్యవహారంలో కేంద్రం ఆమెకు క్లీన్ చిట్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలను ఉటంకిస్తూ ఒక కథనం వెల్లడైంది. ఈ ఆరోపణల వ్యవహారంపై పార్లమెంటరీ ప్రజా పద్దుల కమిటీ ఇటీవల చేపట్టిన దర్యాప్తు ముగిసింది. అయితే మాధబి గానీ, ఆమె కుటుంబసభ్యులు గానీ తప్పు చేసినట్లుగా దర్యాప్తులో ఎలాంటి ఆధారాలు లభించలేదని సదరు వర్గాలు చెప్పినట్లు తెలిసింది. అందువల్ల వారిపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని, మాధబి రాజీనామా చేయాల్సి న అవసరం లేదని కేంద్రం పేర్కొన్నట్లు తెలుస్తోంది. అదానీ గ్రూప్‌నకు చెందిన ఆఫ్‌షోర్ కంపెనీల్లో మాధబి పెట్టుబడులు పెట్టారని గతంలో హిండెన్‌బర్గ్ చేసిన పోస్ట్ సంచలనంగా మారిన విషయం విదితమే. ఆ తర్వాత ఆమెపై మరిన్ని ఆరోపణలు వచ్చాయి. సెబి ఛైర్‌పర్సన్ హోదాలో ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారని, ఐసిఐసిఐ బ్యాంకు నుంచి వేతనం అందుకున్నారని కాంగ్రెస్ ఆరోపించింది. అంతేకాకుండా, తన కన్సల్టెన్సీ సంస్థ అగోరా అడ్వైజరీ ప్రైవేటు లిమిటెడ్‌తో సెబీకి సంబంధాలున్నాయని ఆరోపణలు చేసింది. వీటిపై ఇటీవల ఆమె మౌనంవీడారు. అవన్నీతప్పుడు ఆరోపణలు,దురుద్దేశపూర్వకంగా తమ ప్రతిష్టను దెబ్బతీయడానికి చేసినవని భర్త దావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనలో పేర్కొన్నారు. తనకు 99శాతంవాటా ఉన్న అగోరా అడ్వైజరీ, అగోరా పార్టనర్స్‌లకు సంబంధించిన ఫైల్స్ విషయంలో తాను జోక్యం చేసుకోలేదన్నారు. 2017లో సెబీలో పూర్తి కాల సభ్యురాలిగా చేరినప్పుడే, ఈ కంపెనీల సమాచారం బహిర్గతం చేసినట్లు తెలిపారు.




# పేటిఎం నికర లాభం రూ.928 కోట్లు

**ముంబై, అక్టోబరు 22:** పేటిఎం బ్రాండ్‌తో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికంలో కంపెనీ రూ.928.3కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. గతేడాది ఇదేసమయంలో రూ.290.5 కోట్ల నష్టాల్ని నమోదు చేసిన కంపెనీ తాజాగా లాభాల బాటపట్టింది. కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం 34.1శాతం తగ్గి రూ.1,659.5 కోట్లకు చేరింది. పేటిఎం సినిమాలు, ఈవెంట్ల టిక్కెట్ల బుకింగ్ విభాగాన్ని జొమాటోకు విక్రయించడంతో రూ.1,345 కోట్లు లాభం పొందినట్లు కంపెనీ స్వయంగా వెల్లడించింది. దీంతో కంపెనీ తిరిగి లాభాన్ని నమోదు చేసుకుంది. ఆర్థిక సేవల విభాగం నుంచి వచ్చే ఆదాయం 9శాతం పెరిగి రూ.376 కోట్లకు చేరిందని, పేటిఎం వ్యాపారం సేవల నుంచి వచ్చే ఆదాయం ఏకంగా 34శాతం పెరిగి రూ.981 కోట్లుగా నమోదైందని వెల్లడించింది. కంపెనీ ఖర్చులు 17శాతం తగ్గి రూ.1,080 కోట్లకు చేరాయని తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. త్రైమాసిక ఫలితాల నేపథ్యంలో పేటిఎం షేరు బిఎస్ఇలో 4.73 నష్టంతో రూ.692.15 వద్ద ముగిసింది.




# వాణిజ్యం

# ఓరియంట్‌లో వాటా కొనుగోలుకు అదానీ రెడీ!

**ముంబై, అక్టోబరు 22:** గౌతమ్ అదానీ నేతృ త్వంలోని అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారం లో తన దూకుడును కొనసాగిస్తోంది. ఇప్పటికే ఈ రంగంలో తన వ్యాపారాన్ని వేగంగా విస్తరి స్తున్న ఈ సంస్థ, తాజాగా మరో కంపెనీలో వాటా కొనుగోలుకు సిద్ధమైంది. ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్‌లో (ఒసిఎల్)లో 46.8 శాతం షేర్లు దక్కించుకోనున్నట్లు ప్రకటించింది. 2025 ఆర్థిక సంవత్సరంలో తన మార్కెట్ వాటాను పెంచుకోవాలని అదానీ గ్రూప్ చూస్తోంది. అందులో భాగంగానే సామర్థ్యాన్ని పెంచుకోవడమే లక్ష్యంగా అంబుజా ఈ కొనుగోళ్లు చేపట్టనుంది. ఓరియంట్ సిమెంట్‌లో 46.8శాతం వాటాను తీసుకొనేందుకు రూ.8,100 కోట్లు వెచ్చించనున్నట్లు ప్రకటించింది. ప్రమోటర్ల నుంచి 37.9శాతం, పబ్లిక్ నుంచి అదనంగా 8.9శాతం కొనుగోలు చేయనున్నట్లు అదానీ గ్రూప్ కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. మరో 26శాతం వాటా కోసం ఆఫర్ ఫర్ సేల్‌కు వెళ్లాలని యోచిస్తోంది. ఈ కొనుగోలుతో 2025 నాటికి యేటా ఉత్పత్తి 100 మిలియన్ టన్నులకు చేరనుందని అంబుజా సిమెంట్ డైరెక్టర్ కరణ్ అదానీ ధీమా వ్యక్తం చేశారు. అంబుజా, ఎసిసి సిమెంట్స్‌లో వాటాల కొనుగోలు ద్వారా సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీ గ్రూప్ ఇప్పుడు విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. 2028 ఆర్థిక సంవత్సరానికి దేశీయ సిమెంట్ మార్కెట్‌లో తన షేర్‌ను 20శాతానికి పెంచుకోవాలని చూస్తోంది. రుణ రహితంగా ఉండాలని నిర్ణయించుకుంది. 2028 నాటికి యేటా ఉత్పత్తిని 140 మిలియన్ టన్నులకు చేర్చాలని, వృద్ధితో దూసుకెళ్లాలని ప్రణాళికలు రచిస్తోంది. అదానీ గ్రూప్ ఎంట్రీతో సిమెంట్ వ్యాపారంలో ఇప్పటికే ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ గట్టిపోటీని ఎదుర్కొంటోంది.




# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, అక్టోబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం తీవ్ర ఊగిసలాటకు లోనయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలతో ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 930.55 పాయింట్ల నష్టంతో 80,220.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 309పాయింట్లు నష్టపోయి 24,472.10పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.08 వద్ద నిలిచింది. మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, పవర్ గ్రిడ్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటామోటార్స్, ఎల్అండ్‌టి, ఎన్‌టిపిసి, బజాజ్ ఫైనాన్స్, రిలయన్స్ సహా 27 షేర్లు నష్టపోయాయి. ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ వంటి షేర్లు మాత్రమే లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడా యిల్ బ్యారెల్ ధర 74.82 డాలర్ల వద్ద ఉండగా, బంగారం ఔన్సు 2,744.90 డాలర్ల వద్ద ట్రేడయింది. అయితే హ్యుండాయ్ మోటార్స్ ఇండియా షేర్లు మంగళవారం లిస్టింగ్‌లో తేలిపోయాయి. ఇన్వెస్టర్లు ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న ఈ ఐపిఒ ఒక శాతం డిస్కౌంట్‌తో దలాల్ స్ట్రీట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. చివరికి షేరు ధర 6.62 శాతం క్షీణించి 1830.15 రూపాయల వద్ద ముగిసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps